**చేవెళ్ల, జులై 8(నినాదం న్యూస్):** పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసి చిరస్థాయిగా నిలిచిన మహానీయుడు కీర్తిశేషులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.మంగళవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో వైఎస్ఆర్ 76వ జయంతి సందర్భంగా, షాబాద్ చౌరస్తాలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి రెండుసార్లు సీఎంగా బాధ్యతలు చేపట్టి రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, వంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో ఇప్పటికీ చెరగని ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి అని, వైఎస్ఆర్ ప్రభుత్వ హయంలో ఆయన రూపొందించిన పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్,రైతులకు ఏక కాలంలో రూ. లక్ష రుణమాఫీ,104,108 అత్యవసర వైద్య సేవలు, ఆరోగ్య శ్రీ, విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ పథకం ద్వారా పేదలకు ఉన్నత విద్యను అందించిన ఘనత వైఎస్ఆర్ కే దక్కిందన్నారు. దేశం గర్వించదగ్గ నాయకుడిగా మన్ననలు పొందాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వైస్ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సున్నపు వసంతం,. పిఎసిఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, మహేందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గుండాల రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, పామేన మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్లు గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, ముడిమ్యాల డైరెక్టర్ పడాల రాములు, చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొజ్జంకి సత్యనారాయణ, నాయకులు నరేందర్ గౌడ్, కే శేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ప్రభాకర్,చంద్ర రెడ్డి, రవి, యాదగిరి గౌడ్, సురేష్, మహేష్, శ్రీశైలం, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లిలో ఇందిర మహిళా శక్తి సంబురాలు



**భీమదేవరపల్లి జూలై 8 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో మంగళవారం రోజున భరతమాత మండల సమాఖ్య లో ఇందిరా మహిళా శక్తి సంబురాలు గణంగా జరుపుకోవడం జరిగింది. ఇట్టి సమావేశమునకు జిల్లా నుండి జీవనోపాధులు డీపీఎం రాజేంద్ర ప్రసాద్ హాజరుకావడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అన్నీ గ్రామాలలోని ఈ సి సభ్యులు పాల్గొని గత సంవత్సరం లో (2024-2025) సాదించిన ప్రగతి గురించి. అభినందించుకోవడం ఈ ఆర్థిక సంవత్సరం సాదించివలసిన ప్రగతి గురించి చర్చించుకున్నాము.మరియు రేపు అన్నీ గ్రామాలలోనీ గ్రామైఖ్య సంఘాలలో ఇందిరా మహిళా శక్తి సంబురాలు గణంగా జరుపుకుంటామనిఎపిమ్ దేవానంద్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో సి సి లు బాల సుందర్.కర్నాకర్ సదానందం సతీష్ నాగమణి మరియు మండల సమాఖ్య అద్యక్షురాలు శభానా ,కార్యదర్శి రజిత ,కోశదీకారి హైమావతి మండల సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక సాధికారతకై ప్రభుత్వం కృషి



**చేవెళ్ల జులై 8(నినాదం న్యూస్):** చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో "ఇందిరా మహిళా శక్తి సంబరాలు" సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ఎస్ సి ఆర్ పి ఐ బి అధికారి నరసింహ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ సహకారం తో మహిళా సంఘాలు ఎంతో ప్రగతి సాధించయని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాల లకు చైర్మన్ గా ఏర్పాటు. పోల్ట్రీ , డైరీ,పాడి పరిశ్రమ,ఎంటర్ ప్రైజెస్సో,లార్ యూనిట్లు, ఆర్టీసీ బస్సులు,గోదాం లు , పెట్రోలు బంక్ లు మొదలైన స్కీములు ఏర్పాటు చేసి కోటి మహిళా లను కోటీశ్వ రులను చెయ్యడమే ప్రభుత్వం లక్షం అన్నారు.లిఈసమావేశంలో నాన్ ఫామ్ డిపిఎం మేడం సమాఖ్య అధ్యక్షురాలు భారతి,మండల ఎపియం , సీసీలు సమాఖ్య అకౌంటెంట్ వివిధ గ్రామాల అధ్యక్ష,కార్యదర్శిలు వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ బిజెపి నాయకులారా!

- నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి



**కీసర, జూలై 8, (నినాదం న్యూస్):** కీసర మండలం, నాగారం మున్సిపాలిటీలోని సోమవారం 14వ వార్డులో సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులపై ఆరోపణలను ఖండిస్తూ మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కాలనీ వాసుల ఆహ్వానం మేరకే అక్కడికి వెళ్లానని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన వంద రోజుల ప్రణాళిక లో కమిషనర్ భాస్కర్ రెడ్డి అక్కడికి వచ్చారని, అనుకోకుండా అక్కడ కలుసుకున్నామని, వాస్తవం తెలుసుకోకుండా మాపై దుష్ప్రచారం సరికాదని కాదని విమర్శించారు. పదేళ్లలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి 18 నెలలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మాపై లేనిపోని నిందలు వేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే మున్సిపల్ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చామని, కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక బిజెపి నాయకులు మాపై నిందలు వేస్తున్నారన్నారు. బిజెపి నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, పంగ హరిబాబు, సుమిత్ర సురేష్, ర్యాల ప్రియాంక అనిల్ యాదవ్, మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, 16వ వార్డు ఇంచార్జి వేణుగోపాల్, నాయకులు ప్రవీణ్ యాదవ్, శ్రీరాంనగర్ జనరల్ సెక్రటరీ శ్రీకాంత్, రాంపల్లి డబుల్ బెడ్ రూమ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాద్ రెడ్డి, యాదగిరి గౌడ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి

- 108, ఆరోగ్యశ్రీ సృష్టికర్త డాక్టర్ వైఎస్ఆర్
- జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్



**జమ్మికుంట, జులై 8 (నినాదం న్యూస్):** దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా జమ్మికుంట పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి మిఠాయిలు పంచిపెట్టారు. జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకరి రమేష్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మాట ఇస్తే మడమ తిప్పని నేతగా పేదల పెన్నిధిగా 108 సృష్టికర్త డాక్టర్ వైఎస్ఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని నేటికి ఆపద వస్తే వచ్చేది 108 అంబులెన్స్ అని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి ఆరోజు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టి ఒంటి చేతితో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కే దక్కుతుందని వారు ఈ సందర్భంగా కొనియాడారు. ఆయన అడుగుజాడల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తోట స్వప్న నాయకులు పూదరి శివకుమార్ గౌడ్ ఎండి సలీం పిట్టల రమేష్ పాతకాల అనిల్ దొడ్డే నవీన్ ఆడేపు కిరణ్ పిడుగు ఎనిమిదో వార్డు మహిళా నేత పిడుగు భాగ్యలక్ష్మి యువజన కాంగ్రెస్ నాయకుడు పంజాల అజయ్ గౌడ్ రాజకుమార్ పాతకాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, పరకాల సమ్మయ్య గౌడ్

# మాలలకు క్షమాపణ చెప్పాలి

- ఇల్లంతకుంట పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు
- మాల మహానాడు జిల్లా కార్యదర్శి చిరంజీవి



**జమ్మికుంట, జులై 8 (నినాదం న్యూస్):** మాలలను అవమానించే విధంగా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, పరకాల సమ్మయ్య గౌడ్ లపై చర్యలు తీసుకోవాలని ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మాల మహానాడు జిల్లా కార్యదర్శి భోగం చిరంజీవి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాల కన్నమదాసు చిత్రపటాన్ని తలభాగం కత్తిరించి పాడి కౌశిక్ రెడ్డి ఫోటో పెట్టి మాల కన్నమదాసును అవమానపరుస్తూ మాలల కులస్తుల మనోభావాలను దెబ్బతీసి కించపరిచే విధంగా పోస్టు వివిధ వాట్సప్ గ్రూపులలో పంపించి అవమానపరిచారని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. అదేవిధంగా పరకాల సమ్మయ్య గౌడ్ కూడా మాలల మనోభావాలను దెబ్బతీస్తూ కౌశిక్ రెడ్డి చేసిన పనికి వత్తాస్ పలుకుతూ వ్యవహరించడం జరిగిందని వీరు ఇరువురు మాలల మనోభావాలను దెబ్బతీసినందువలన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదాస మొగిలి కనుమల సంపత్ కనుమల రామకృష్ణ తాడం దిలీప్ గుట్ట రాజశేఖర్ గూడెపు ఓదెల్ భోగం సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి



**హైదరాబాద్, జులై 8(నినాదం న్యూస్):** దివంగత మహానేత డా. వైఎస్ రాజశేఖర రెడ్డి 76వ జయంతి సందర్భంగా, గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి పంజాగుట్ట చౌరస్తాలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, "వైఎస్సార్ ప్రజల మనసుల్లో చెరిగిపోని ముద్ర వేశారు. ఆయన పాలనలో సామాన్యులకు అందించిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చాయని తెలిపారు.

# స్థానిక ఎన్నికలకు ప్రభుత్వ యంత్రాంగం కసరత్తు



- ముల్కనూర్‌లో బూత్ లెవెల్ ఆఫీసర్లకు ట్రైనింగ్



**భీమదేవరపల్లి, జూలై 8 (నినాదం న్యూస్):** స్థానిక సంస్థలకు సెప్టెంబర్ 30లోగా ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి గడువు విధించిన గడువు విధించిన నేపథ్యంలో, స్థానిక ఎన్నికల నిర్వహణకు అనుగుణంగా మంగళవారం రోజు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ రైతు వేదికలో భీమదేవరపల్లి తహసిల్దార్ రాజేష్ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని 46 పోలింగ్ బూత్ లకు గాను 46 మంది బూత్ లెవెల్ ఆఫీసర్లకు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో కొత్తగా 14 మంది బిఎల్ఓ లను నియమించినారు.బి ఎల్ ఓ అందరికీ కి ఓటర్ లిస్ట్ లో నూతన ఓటర్ల చేర్చుట, మరణించిన ఓటర్లను తొలగించుట, అడ్రస్ పేర్లు సవరణ తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముగ్గురు మాస్టర్ ట్రేనర్స్ డిప్యూటీ తహసిల్దార్ సూర్య నాయక్, రెవెన్యూ పరిశీలకులు రాజు, శ్రీధర్, అనిల్, తిరుపతి, పద్మ, సతీష్, బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం సాంప్రదాయాలకు నెలవు

- బోనాల జాతరలో పాల్గొన్న గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత





**హైదరాబాద్, జులై 8(నినాదం న్యూస్):** టీజేఏసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల జాతరలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంతో కలిసి పాల్గొన్నారు. లోవర్ ట్యాంక్‌బండ్‌లోని కనకాలకట్ట మైసమ్మ అమ్మవారికి టీజేఏసీ యూనియన్ తరఫున డిప్యూటీ మేయర్ గారు భక్తిపూర్వకంగా బోనం సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్రం సాంప్రదాయాలకు, జానపద కళలకు నెలవుగా నిలుస్తోంది. బోనాల పండుగ మన సంస్కృతిని ప్రతిబింబించే పండుగ. యువత తరాలు ఈ పండుగలో భాగస్వామ్యం కావడం అభినందనీయమని పేర్కొన్నారు.


HINDUJA HOUSING FINANCE
హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ముందు పేజీకి కొనసాగింపుగా

| క్ర. సం. | రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 54 | 1) శ్రీ షేక్ మొహమ్మద్ అజ్మల్ బాబా తండ్రి ఎస్.అల్లాబకాష్ (రుణగ్రహీత), 2). శ్రీమతి షేక్ మహబూబ్ జాన్ భర్త ఎస్.అల్లాబకాష్. (సహ-రుణగ్రహీత). 3) శ్రీ షేక్ మొహమ్మద్ అఫ్జల్ బాబా భర్త ఎస్.అల్లాబకాష్ (సహ-రుణగ్రహీత). అందరి నివాసం: డి.నెం. 26-4-1218, శాంతి నగర్, హిందూపూర్, అనంతపూర్ జిల్లా- 523305. LAN NO.: AP/HND/HNPR/A000000031. రూ.8,00,000/-. | 19/06/2025 17/06/2025 నాటికి రూ.8,02,153/- | 03-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: అనంతపురం జిల్లా, హిందూపూర్ ఎస్ఆర్ఓ & ఎస్‌డిఓ, హిందూపూర్ మున్సిపల్ ఏరియా, హిందూపూర్ మండలం, కొంటూర్ గ్రామం, సర్వే నెం. 411-2ఎ, 142.22 చ.గ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 26-4-1091 యావదాస్తి. ఉత్తరం: బంద బాషా ఇల్లు, దక్షిణం: మున్సిపల్ సిమెంట్ రోడ్డు, తూర్పు: ముజీబ్ ఇల్లు, పశ్చిమం: నాసిర్ ఇల్లు. | | |
| 55 | 1) శ్రీ సిగమల ప్రభు కుమార్ తండ్రి ఎస్.వెంకట సుబ్బన్న (రుణగ్రహీత), 2). శ్రీమతి సిగమల పుష్పలీల భర్త ఎస్. వెంకట సుబ్బన్న (సహ-రుణగ్రహీత). 3) శ్రీ సిగమల వెంకట సుబ్బన్న తండ్రి ఎస్. వెంకట సుబ్బయ్య (సహ-రుణగ్రహీత). అందరి నివాసం: ఇం.నెం. 1-2067, ప్రకాష్ నగర్, కడప జిల్లా- 516001. LAN NO.: AP/CDP/CUDP/A000000109&CO/CPC/CPOF/A000005876, రూ.29,50,000/-. | 23/06/2025 19/06/2025 నాటికి రూ. 29,99,166/- | 03-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: కడప జిల్లా, కడప సబ్ జిల్లా, పూర్వపు కడప టౌన్, ఇప్పుడు కడప మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలోని చిన్న చౌక్, ప్రకాష్ నగర్ వద్ద ఉన్న సర్వే నెం. 898 మరియు 907/1లోని ప్లాట్ నెం. 79లో కలిగి ఉన్న ఎ.0.05 సెంట్లు కలిగి ఉన్న అసెస్‌మెంట్ నెం:1013002038 తో డి.నెం. 1/2067 గల స్థలము మరియు ఆర్‌సిసి రూఫ్డ్ గృహముకు సెక్యూరిటీ ఆఫర్ చేసిన ఆస్తి. సరిహద్దులు: ఉత్తరం: సైట్ ప్లాట్ నెం.88 కె.కొండయ్యకు చెందినది, దక్షిణం: రోడ్డు, తూర్పు: సైట్ ప్లాట్ నెం.80 బి.సుబ్బయ్యకు చెందినది, పశ్చిమం: సైట్ ప్లాట్ నెం.78 ఎం.పుల్లయ్యకు చెందినది. మొత్తం విస్తీర్ణం: 242 చ.గ.లు. | | |
| 56 | 1) శ్రీమతి వి.ప్రకాష్ తండ్రి వి.వడివేలు (రుణగ్రహీత), 2). శ్రీమతి ఎం.రుమావతి కేరాఫ్ వి.ప్రకాష్. (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 5-59, రాసిమారెడ్డిపల్లి, ఆత్మకూర్, నెల్లూరు జిల్లా- 517419.. LAN NO.: AP/NLR/TPTI/A000000486. రూ.9,86,000/-. | 24/06/2025 19/06/2025 నాటికి రూ.10,05,908/- | 03-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: చిత్తూరు జిల్లా, చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, చిత్తూరు గ్రామీణ సబ్-రిజిస్ట్రేషన్ కార్యాలయం, చిత్తూరు జిల్లా పరిషత్, గంగాధర్ నెల్లూరు మండలం, ఆత్మకూర్ గ్రామపంచాయత్, మూర్తినాయనపల్లి గ్రామం, చిత్తూరు జిల్లా, సర్వే నెం: 117-19లో ఖాళీ స్థలం. సరిహద్దులు: ఉత్తరం: వీధి, దక్షిణం: అబెలాకు దక్షిణం, తూర్పు: భూచక్ర భూమి, పశ్చిమం: సుగుణ ఇల్లు. ఈ సరిహద్దులలో 161.88 చదరపు గజాల ఖాళీ స్థలం ఉంది మరియు ఇది సర్వే నెం: 117-19లో ఉంది, అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో, అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో ప్రస్తుత సర్వీస్ మీటర్, దానిలోని అన్ని అనుభోగ హక్కులతో సహా. | | |
| 57 | 1) శ్రీ వై మణి తండ్రి వై.వరదయ్య (రుణగ్రహీత), 2). శ్రీమతి వై ధనలక్ష్మి భర్త వై. మణి. (సహ-రుణగ్రహీత). [illegible] LAN NO.: AP/CTR/CHTR/A000000115, రూ.14,50,000/-. | 17/06/2025 17/06/2025 నాటికి రూ.14,86,261/- | 03-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: [illegible] | | |
| 58 | [illegible] LAN NO.: AP/NLR/TPTI/A000000149. రూ.6,00,000/-. | 18/06/2025 17/06/2025 నాటికి రూ. 6,07,656/- | 03-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: [illegible] | | |
| 59 | 1) శ్రీ యెగ్గోని సునీల్ తండ్రి వై.దాసు (రుణగ్రహీత), 2). శ్రీమతి యెగ్గోని సవ్య భర్త యెగ్గోని సునీల్. (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డి.నెం. 3-122 గంగదేవిపల్లి, గుడిపాడు, దొనకొండ (మం), ప్రకాశం జిల్లా- 523305. LAN NO.: AP/ONG/ONGL/A000000206. రూ.6,00,000/-. | 18/06/2025 17/06/2025 నాటికి రూ.5,93,179/- | 03-06-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ప్రకాశం జిల్లా, మార్కపురం రోడ్, దర్శి ఎస్‌డి, గుడిపాడు గంగదేవిపల్లి గ్రామ పంచాయతీ, దొనకొండ మండలం, గుడిపాడు గ్రామం డో.నెం. 361-2 అసెస్‌మెంట్ నెం. 328, గంగదేవిపల్లి గ్రామం, డోర్ నెం. 3-122, ఇల్లు మరియు స్థలం. సరిహద్దులు: ఉత్తరం: యెగ్గోని గురవయ్య ఇల్లు, దక్షిణం: గోనిగుంట్ల సాల్మన్ ఇల్లు, తూర్పు: యెగ్గోని నరసయ్య ఇల్లు, పశ్చిమం: పంచాయతీ రోడ్డు. ఈ సరిహద్దుల్లో 73.33 చ.గ.లు లేదా 61.31 చ.మీ.ల స్థలంలో 200 చ.అ.ల విస్తీర్ణంలో అన్ని ఫిక్చర్లు మరియు అనుభోగ హక్కులతో కూడిన ఆర్‌సిసి ఇల్లు. | | |

ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్, తేది: 09-07-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE
హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015

అనుబంధము-4 స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలకు/ హామీదారులకు డిమాండ్ నోటీస్‌ను జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియూ, ఒకవేళ జరిపినట్లయితే HHFL వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) / హామీదారు(లు)ల పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ సల్మాన్ ఎండి (రుణగ్రహీత), 2. శ్రీ అన్వర్ మహమ్మద్ తండ్రి సర్వర్, 3. బెహుమ్ మహమ్మద్, 4. మహమ్మద్ జాఫర్, 5. మహమ్మద్ జిలానీ (సహ-రుణగ్రహీతలు). అందరి నివాసం: ఇ.నెం. 3-28/11, యాద్గార్‌పల్లి (వెస్ట్) గ్రామం, కీసర మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-501301. రుణ నెం.: AP/HDB/TRKP/A000000057. | 24/02/2025 Rs.10,63,469/- | 05/07/2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్ఆర్ఓ కీసర, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-501301 క్రింద రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, యాద్గార్‌పల్లి గ్రామ పంచాయతీ యాద్గార్‌పల్లి వెస్ట్ గ్రామం వద్ద సర్వే నెం. 21లో 19 చ.గ.లతో ప్లాట్ నెం. 4 మరియు 68 చ.గ.లతో ప్లాట్ నెం. 3 మొత్తం 87 చ.గ.లు లేదా 72.73 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 20' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 2, తూర్పు: పొరుగువారి భూమి, పడమర: పొరుగువారి భూమి. | | |
| 2 | 1. శ్రీ ఇర్షాద్ ఇజ్జల్, తండ్రి ఇక్బాల్ (రుణగ్రహీత), 2. షమీమ్ ఖాను, భర్త ఇక్బాల్ (సహ-రుణగ్రహీత). [illegible] LAN NO.: AP/MHB/DVKD/A000000023. | 24/02/2025 Rs.10,24,527/- | 07/07/2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): [illegible] | | |
| 3 | [illegible] LAN NO.: AP/VKB/VKBD/A000000222. | 24/02/2025 Rs.12,15,578/- | 07/07/2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): [illegible] | | |
| 4 | [illegible] | 24/02/2025 Rs.10,07,891/- | 07/07/2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): [illegible] | | |
| 5 | [illegible] LAN NO.: AP/HDB/LBNG/A000000142. | 24/02/2025 Rs.8,98,555/- | 07/07/2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): [illegible] | | |
| 6 | [illegible] LAN NO.: AP/HDB/LBNG/A000000578. | 18/03/2025 Rs.14,76,136/- | 05/07/2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): [illegible] | | |
| 7 | [illegible] LAN NO.: AP/HDB/LBNG/A000000471 | 18/03/2025 Rs.8,27,732/- | 05/07/2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): [illegible] | | |
| 8 | [illegible] LAN NO.: AP/GAJ/GAJL/A000000030 | 10-03-2023 Rs.5,85,551/- | 08/07/2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): [illegible] యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కె. నర్సింహులు గృహము, దక్షిణం: బి. రాజయ్య గృహము, తూర్పు: 10' రోడ్డు, పడమర: డి. అశోక్ రెడ్డి గృహము. | | |
| 9 | 1. శ్రీ నర్సిములు అక్కారం (రుణగ్రహీత), 2). శ్రీమతి లక్ష్మీ అకారం. (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇ.నెం. 4-30, దౌలాపూర్, దౌలాపూర్, జగదేపూర్, సిద్దిపేట, బస్టాండ్, రూరల్, జగదేవ్‌పూర్, తెలంగాణ, ఇండియా - 502281. LAN NO.: AP/GAJ/GAJL/A000000113 | 25/02/2025 Rs.4,99,527/- | 05/07/2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): సిద్దిపేట జిల్లా, జగదేవ్‌పూర్ మండలం, దౌలాపూర్ గ్రామం వద్ద 108.0 చ.గ.లు లేదా 90.30 చ.మీ.ల విస్తీర్ణముతో గ్రామ పంచాయతీలో 340.0 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగి ఇ.నెం. 4-9తో గల గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎ. రెడ్డ బుచ్చయ్య గృహము, దక్షిణం: దేవాలయ భూమి, తూర్పు: ఎ. చిన్న బుచ్చయ్య గృహము, పడమర: సిసి రోడ్డు. | | |

ప్రదేశము: తెలంగాణ, తేది: 09.07.2025 సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

FEDBANK FINANCIAL SERVICES LIMITED
FEDBANK FINANCIAL SERVICES LTD. స్వాధీనతా ప్రకటన
నమోదిత కార్యాలయం : యూనిట్ నెం.1101, 11వ అంతస్తు , సిగ్నస్, ప్లాట్ నెం.71ఎ, పొవై, పాస్‌పోలి, ముంబయి-400087

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **16.01.2025 తేదీతో** గల డిమాండ్ నోటీసు జారీచేసి రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు : 1) మెస్సర్స్ Hustle hut (ది ఫిట్నెస్ ఫ్యాక్టరీ) (రుణగ్రహీత), (2) శ్రీ మిరియాలు అర్జున్ (సహ-రుణగ్రహీత), (3) శ్రీమతి మిరియాలు జీనస్ (సహ- రుణగ్రహీత/ హామీదారు)లను సదరు నోటీసులో తెలిపిన మొత్తము రుణ ఖాతా నెం. FED-SRNSTL0480323, తేది: 29.04.2025 నాటికి రూ.34,62,830.00 (రూపాయలు ముప్పై నాలుగు లక్షల అరవై రెండు వేల ఎనిమిది వందల ముప్పై మాత్రమే) అంగీకరించిన రేటు వంతున దానిపై తదుపరి వడ్డీ + అన్ని వ్యయాలు, చార్జీలు మరియు అనుషంగిక ఖర్చులు మొదలైన వాటితో పాటు సదరు డిమాండ్ నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. పైన తెలిపిన రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు పైన తెలిపిన మొత్తాన్ని నిర్దిష్టమైన కాలవ్యవధిలోగా తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారం వినియోగించుకొనుచూ దిగువ వివరించిన ఆస్తిని **07 జూలై, 2025**న **లాంఛనప్రాయంగా** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు **స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత(ల), హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి పైన తెలిపిన రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా దిగువ తెలిపిన ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు ఒకవేళ జరిపినట్లయితే ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తం రుణ ఖాతా నెం. FEDSRNSTL0480323, తేది: 29.04.2025 నాటికి **రూ.34,62,830.00 (రూపాయలు ముప్పై నాలుగు లక్షల అరవై రెండు వేల ఎనిమిది వందల ముప్పై మాత్రమే)** + ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ, చార్జీలు, అనుషంగిక ఖర్చులు మొ॥గు॥ వాటి క్రింద వర్తించును. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి లభ్యమయ్యే సమయానికి సంబంధించి చట్టం లోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)ను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

**తనఖా ఆస్తి వివరణ: షెడ్యూల్-1 :** రంగారెడ్డి జిల్లా, మల్కాజిగిరి మండలం, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, అల్వాల్ మండలం, జిహెచ్ఎంసి అల్వాల్ సర్కిల్ క్రింద అల్వాల్ గ్రామం, ఖానాజీగూడ వద్ద గల సర్వే నెం.లు : 403 & 404లో 200 చ.గ.లు లేదా 167.2 చ.మీ.ల విస్తీర్ణం గ్రౌండ్ ఫ్లోర్‌లో 1300 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్‌తో బిల్టప్ ఏరియా గల ప్లాట్ నెం.4 భాగముపై నివాస ఇంటి నెం.1-30-358/1 (పాత ఇం.నెం.30-79/3/4 భాగము) యావత్తు. సరిహద్దులు : తూర్పు : పొరుగువారి ఇల్లు, పడమర : ప్లాట్ నెం.4 భాగము, ఉత్తరం : ప్లాట్ నెం.5, దక్షిణం : 25'-0" వెడల్పు రోడ్.

తేది : 09.07.2025, ప్రదేశం : మేడ్చల్-మల్కాజిగిరి సం/- అధీకృత అధికారి, ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

# ఎన్‌డిఎ పక్షాల డమ్మీ పాత్ర!

సంపాదకీయం

పేరుకే ఎన్‌డిఎ పాలన అయినా..కేవలం మోడీ పాలనే సాగుతోంది. వరుసగా మూడో దఫా మోడీ ప్రధాని కావడానికి ఎన్‌డిఎ పక్షాల మద్దతు అవసరం అయినా...పాలనా పగ్గాలు మోడీ చేతుల్లోనే ఉన్నాయి. మోడీ కనుసన్నల్లోనే పాలన సాగుతోంది. ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలతో ఏ విసయంలోనూ చర్చలు సాగడం లేదు. గతంలో వాజ్‌పేయ్ హయాంలో తరచూ ప్రధాన అంశాలపై చర్చించేవారు. కానీ ఇప్పుడు పదేళ్లలో ఎలా ఉండే ఇప్పుడూ అలానే ఉంది. ఎన్‌డిఎ పక్షాలు కూడా ఇదేమిటని అడిగే ధైర్యం చేయడం లేదు. ప్రధాన సమస్యలపైన చర్చకు పట్టపబట్టడం లేదు. చంద్రబాబు లౌక్యంగా ఎపి వరకే పరిమితం అయ్యారు. నితీశ్ కుమార్ బీహార్‌కు పరిమితం అయ్యారు. ఎపిలో మిర్చి, మామిడి, ధాన్యం ధరల సమస్యలు వస్తున్నా జాతీయ విధానం గురించి చర్చించే ఆలోచన చేయడం లేదు. కొత్తగా ఏర్పడ్డ ఎన్‌డి కూటమినేతలు ఈ విషయంలో ఆలోచన చేయాలి. మోడీ నిర్ణయాలకు తలూపకుండా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని, అందుకు పరిష్కార మార్గాలను కనుగొనాలి. ఇలా విద్య,వైద్యం, మౌళిక వసతులు, రోడ్లు తదితర అంశాల పై జాతీయస్థాయిలో చర్చించి ప్రజలకు అనువైన నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు కేవలం డమ్మీ పాత్ర పోషిస్తున్నాయి. విద్యారంగంలో మార్పులు రావాల్సి ఉంది. ఇప్పుడున్న విద్యావిధానం ఉద్యోగాలను, ఉపాధిని చూపడం లేదు. విదేశాలకు వెళ్లి చదువుకుందామనుకుంటే ఖరీదైనదిగా ఆమరింది. దేశంలో విద్య ఖరీదైనదిగా మారింది. విదేశీ విద్య కూడా ఖరీదీయినదిగా మారింది. ఈ క్రమంలో విద్యారంగ సంస్కరణలు రావాలి. విదేశాలకు వెళ్లి చదువుకునే వారికి ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి. పెరిగిన డాలర్ విలువ, రూపాయి పతనంతో వదేశీ మారకం కోసం విద్యార్థులు, టూరిస్టులు అధికంగా రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. బేటీపడావో బేటీ బచావో అంటున్న ప్రధాని మోడీ కనీసం ఆడపిల్లల చదువుల ఖర్చుల గురించి ఆలోచించడం లేదు. ఆడపిల్లలను చదివించడం కూడా భారంగా మారుతోంది. దేశీయంగా కూడా చదువులు భారంగా మారాయి. విదేశాలకు వెళుతున్న ఆడపిల్లలకు కనీసం వడ్డీ మాఫీ పథకం వర్తింప చేయాలన్న డిమాండ్ పట్టించు కోవడం లేదు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో వడ్డీలేని రుణాలను లేదా నామమాత్రం వడ్డీతో దేశీయంగా, విదేశాల్లో ..ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించే లా పథకాలు రూపొందాల్సి ఉంది. కార్పోరేట్ కంపెనీలకు వేలకోట్లు పందేరం చేస్తున్న ప్రభుత్వం విద్యారంగంలో మాత్రం వెసలుబాటు చూపడం లేదు. ఇక్కడ ఉన్నత చదువులకు, విదేశాల్లో ఉన్నత చదువులకు ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. దీనిపై కేంద్రం ఎక్కడా చర్చించడం లేదు. బ్యాంకులు ఉదారంగా, తక్కువ వడ్డీ రుణాలు అందించడం లేదు. విదేశీ విద్యకోసం రుణాలకు వెళ్లే వారికి నేరుగా రుణాలు లభ్యం కావడం లేదు. సవాలక్ష కొర్రీలు పెట్టి బ్యాంకులు తిరస్కరిస్తున్నాయి. మరోవైపు భారత ఆర్థికవ్యవస్థ కుదేలు కావడంతో పాటు,ద్రవ్యోల్బణం పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. బంగారం ధరలు అందకుండా పోగుతున్నాయి. బంగారం అడ్డూఅదుపు లేకుండా పెరిగి పోతున్నా కారణాలు పట్టించుకుని చర్చించడం లేదు. వైద్య సేవల ధరలు భరించలేనంత విపరీతంగా పెరిగాయి. కార్పోరేట్ ఆస్పత్రుల దోపిడీతో సామాన్యులు కుదేలవుతున్నారు. వారిని ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. మందుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నా పట్టించుకోవడం లేదు. అలాగే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కూడా ఎప్పటికప్పుడు పెంచడంతో సామాన్యుల బతుకు భారంగా మారుతోంది. దీంతో సామాన్యులకు ఊరడింపు దక్కడం లేదు. పన్నుల భారం మోయలేక ప్రజల నడ్డి విరుగుతున్నది. కేంద్రం లోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆర్థికరంగాన్ని నిలబెట్టేలా లేవు. ఎడాపెడా పన్నులు విధించడంలో ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ఊపిరాడని స్థితికి చేరింది. ఇదంతా ఒక ఎత్తయితే విదేశీ విద్య చదువుకోవాలనే విద్యార్థులకు డాలర్ మారకం తీరని భారంగా మారింది. ఉన్నత చదువులకు వెళ్లాల నుకునే వారికి డాలర్ మారకం 86 రూపాయలకు పైనే కావడంతో తట్టుకోలేక పోతున్నారు. ఫీజులను డాలర్లలో చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఫీజులు భారం తడిసి మోపెడు అవుతోంది. ఏటా వేలాది మంది మనదేశం నుంచి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలకు వెళుతుంటారు. వీరికి డాలర్ ఒక్కటే శరణ్యం. డాలర్ రేటు పెరగడం వల్ల ప్రతి ఒక్క విద్యార్థిపై అదనపు భారం పడుతోంది. చదువుకుని తమకాళ్లమీద తాము నిలబడాలన్న లక్షలాది మంది విద్యార్థులకు ప్రభుత్వాల విధానాలు గుదిబండగా మారాయి. ఉన్నత చదువులు భారంగా మారుతున్నాయి. విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి సవాల్‌గా మారింది. డబ్బున్నవాళ్లే చదువుకునేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. పేదలు, మధ్య తరగతి వాళ్లు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా విదేశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితితులు కానరావడం లేదు. ఇవన్నీ కూడా ఎన్‌డిఎ పక్షాలు చర్చించాలి. మోడీతో చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలి. ఇక్కడ ఇంజనీరింగ్, మెడిసిన్ పూర్తి చేసి లేదా ఇతర డిగ్రీలతో విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి ప్రధానంగా రెండు సమస్యలు ఎదురవుతున్నాయి. ఒకటి రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. బ్యాంకులు సజావుగా స్పందించడం లేదు. నానా కొర్రీలు పెట్టడంతో యాతన పడాల్సి వస్తోంది. డబ్బున్న వారికి రుణాలు అందుతున్నాయి. కానీ పేదలు, మధ్య తరగతి వారికి రుణాలు ఇవ్వడం లేదు. ఇకపోతే రుణం పొందినా.. దాని వడ్డీ తడిసి మోపెడు అవుతోంది. విదేశాలకు వెళ్లి, చదువు పూర్తి చేసుకుని, ఉద్యోగం సంపాదించి వచ్చే సరికి రుణభారం మోయలేనంతగా పెరుగుతోంది. దీంతో సంపాదన అంతా చదువుకోసం తీసుకున్న రుణాన్ని వడ్డీతో సహా చెల్లించడానికే సరిపోతుంది. దీనికి తోడు విదేశీయానం కూడా భారంగా మారింది. ఇంధన ధరల వల్ల విమానరంగం టిక్కెట్లను అమాంతంగా పెంచేసింది. దీంతో అమెరికా తదితర దేశాలకు వెళ్లాలనుకున్న వారికి టిక్కెట్లు భారంగా మారాయి. విదేశీ విద్య కావచ్చు, దేశీయంగా చదువుకునే విద్య కావచ్చు..సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు స్వశక్తిమీద బతికేలా చేయాలి. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రుణాలను ఉదరాంగా ఇచ్చేలా చూడాలి. అప్పుడే మన యువత తమకాళ్లమీద తాము నిలబడగలుగుతారు.దేశీయంగా ఉన్నత చదువులు చదివే వారికి, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళ్లేవారి కోసం ప్రత్యేక నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంకులు నామమాత్రపు గ్యారెంటీతో,నామమాత్రపు వడ్డీతో రుణాలు ఇచ్చేలా విధానాలు సరళీకరించాలి. అందుకు కేద్రం వడ్డీ భరించే పథకాన్ని ప్రవేశ పెడితే మరీ మంచిది. ఈ అంశాలను చర్చించే ధైర్యం ఎన్‌డిఎ పక్షాలు చేయకపోవడం దారుణం కాక మరోటి కాదు.

# గంజాయి మత్తులో యువత భవిష్యత్

## దేశాన్ని మింగుతున్న మత్తు మానవ విపత్తు

**గంజాయి అనే మత్తు పదార్థం ఈ కాలంలో దేశాన్ని మానవీయ విపత్తుగా ముప్పతిప్పలు పెడుతోంది. గ్రామీణం గానీ, పట్టణం గానీ, పాఠశాలలైనా, కళాశాలలైనా, యువతీ యువకులైనా ... తేడా లేకుండా ఈ మత్తు మహమ్మారి వేగంగా విస్తరిస్తోంది. ఇది కేవలం ఒక మానసిక వ్యసనం కాదు. శారీరక ఆరోగ్యాన్ని, కుటుంబ పరిమితిని, సామాజిక సమతుల్యతను, ఆర్థిక స్థిరత్వాన్ని నాశనం చేసే భయంకరమైన వ్యాధిగా రూపుదిద్దుకుంది. గంజాయి అనేది "గంజి మొక్క" నుండి వచ్చే మత్తు పదార్థం. దీనిలో ప్రధానంగా ఉండే క్రియాశీల పదార్థం టెట్రా హైడ్రో. కానబినాల్, ఇది మెదడులోని స్వభావాన్ని ప్రభావితం చేస్తూ తాత్కాలిక ఆనందానుభూతిని కలిగించ గలదు. అయితే దీర్ఘకాల వాడకం వల్ల మానసిక అస్థిరత, భ్రమలు, నిస్పృహ, బహుళ వ్యక్తిత్వ లక్షణాలు, ఆందోళన, విపరీత భావోద్వేగాలు తలెత్తుతాయి. ఆరోగ్యపరంగా ఊపిరితిత్తుల సమస్యలు, గుండె వేగం పెరగడం, జీర్ణక్రియ మందగించడం వంటి శారీరక దుష్ప్రభావాలు కలుగుతాయి.**



2021లో అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ రూపొందించిన డ్రగ్ వినియోగంపై జాతీయ సర్వే ప్రకారం దేశంలో సుమారు 3.1 కోట్ల మంది కనీసం ఒక్కసారి గంజాయి వాడినట్లు తేలింది. ఇందులో దాదాపు 70 లక్షల మంది గంజాయికి బానిసలుగా మారిన వారే. పట్టణాల్లో మాత్రమే కాదు, గ్రామీణ ప్రాంతాల్లో కూడా గంజాయి వినియోగం వేగంగా పెరుగుతోంది. ముఖ్యంగా 15 నుండి 35 ఏళ్ల మధ్య వయస్సు కల యువత దీనికి బలవుతున్నారు.గంజాయి వినియోగానికి ప్రధాన కారణాలలో ఒకటి %-% సులభ లభ్యత. దేశంలోని ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌ల ఏజెన్సీ ప్రాంతాలలో విస్తృతంగా సాగవుతోంది. అక్కడినుండి ఇది దేశ వ్యాప్తంగా అక్రమంగా రవాణా అవుతోంది. ముంబయి, ఢిల్లీ, హైదరాబాద్, బెంగళూరు వంటి మెట్రో నగరాల్లో కళాశాలలు, పబ్‌లు, పార్టీలు గంజాయి విక్రయాలకు కేంద్రాలుగా మారిపోయాయి. యువతలో స్నేహితుల ఒత్తిడి, సరదా ప్రయోగం అనే పేరుతో మొదలై, వ్యసనంగా మారుతోంది. నిరుద్యోగం, కుటుంబ కలహాలు, ప్రేమ విఫలాలు వంటి మానసిక ఒత్తిళ్లు కూడా గంజాయి వైపు నెట్టేస్తున్నాయి. అంతేకాదు, "గంజాయి హానికరం కాదు", "ఇది ఆయుర్వేద మందు" అనే తప్పుడు ప్రచారాలు కూడా యువతను ఈ మత్తులోకి తొక్కిస్తున్నారు.ఈ మత్తు పదార్థం ప్రభావం కేవలం వ్యక్తిగత స్థాయిలో కాకుండా కుటుంబానికి, సమాజానికి తీవ్రంగా విస్తరిస్తోంది. గంజాయి వాడకం వల్ల పాఠశాల విద్యార్థులలో చదువుపై ఆసక్తి తగ్గిపోతోంది. తరచుగా గైర్హాజరు అవుతూ చివరికి చదువు మానేస్తున్నారు. జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, ఏకాగ్రత కోల్పోవడం, మానసిక స్థిరత్వం కోల్పోవడం వలన ఉద్యోగ అవకాశాలపై కూడా తీవ్ర ప్రభావం పడుతోంది. నేరాల శాతం పెరుగుతోంది. గంజాయి కొనుగోలుకు డబ్బుల కోసం దొంగతనాలు, దాడులు వంటి నేరాలకు పాల్పడే అవకాశాలు కూడా పెరిగాయి. డ్రగ్ ఆధారిత నేరాల శాతం గత ఐదేళ్లలో 32 శాతం మేర పెరిగిందన్నది ప్రభుత్వ గణాంకాలే చెబుతున్న నిజం.ఇటు తెలంగాణలో 2023లో మాత్రమే గంజాయి అక్రమ రవాణా కేసులు 850కి పైగా నమోదయ్యాయి. హైదరాబాదు, రంగారెడ్డి ప్రాంతాల్లోనే దాదాపు 220 కేసులు చోటుచేసుకున్నాయి. ఆంధ్ర ప్రదేశ్‌లోని విశాఖ, అల్లూరి సీతారామరాజు, పాడేరు, ముంపు ప్రాంతాల్లో గంజాయి సాగు కొనసాగుతూనే ఉంది. ఏజెన్సీ ప్రాంతాల్లో సుమారు 1,500 ఎకరాల గంజాయి సాగు గుర్తించబడి నాశనం చేయబడినట్లు నివేదికలు చెబుతున్నాయి.ఇలాంటి పరిస్థితుల్ని ఎదుర్కొనటానికి కేంద్ర ప్రభుత్వం 1985లో మాదక ద్రవ్యాలు మరియు మానసిక ప్రభావ పదార్థాల చట్టాన్ని తీసుకువచ్చింది. దీని ప్రకారం గంజాయి సాగు, నిల్వ, రవాణా, విక్రయం, వినియోగం నేరంగా పరిగణించ బడుతుంది. కేంద్ర స్థాయిలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, రాష్ట్రాల్లో పోలీసు శాఖలు, ఎక్సైజ్ శాఖలు గంజాయి వ్యాపారాన్ని అరికట్టేందుకు కృషి చేస్తున్నాయి. డ్రోన్‌ల ద్వారా పర్యవేక్షణ, సరిహద్దుల్లో తనిఖీలు, రహస్య సమాచార మాధ్యమాల ద్వారా గంజాయి వాణిజ్యాన్ని గుర్తించి నిర్వీర్యం చేస్తున్నారు. పాఠశాల స్థాయిలో అవగాహన సదస్సులు, కళాశాలల వద్ద డ్రగ్ నిరోధ శిబిరాలు నిర్వహించడం మొదలు పెట్టారు.2025 నాటికి మత్తు పదార్థాల వినియోగాన్ని 50 శాతం తగ్గించాలన్న లక్ష్యంతో కేంద్రం "దేశీయ మత్తు నియంత్రణ చర్యల కార్యాచరణ పథకం"ను చేపట్టింది. ఇందులో అవగాహన కార్యక్రమాలు, పునరావాస కేంద్రాల ఏర్పాటు, మానసిక చికిత్సలు, కుటుంబాల సహకారం వంటి అంశాలను మేళవించారు. కొన్ని రాష్ట్రాలు పాఠశాలల పాఠ్యాంశాలలో డ్రగ్స్ హానిపై ప్రత్యేక అధ్యాయాలు ప్రవేశ పెట్టాయి.అయితే ఈ చర్యలు సరిపోవు. సమాజం మొత్తం దీన్ని ఒక జాతీయ సంక్షోభంగా గుర్తించాలి. ప్రతీ పాఠశాల, కళాశాల, కుటుంబంలో ఈ విషయంపై చర్చ, చైతన్యం అవసరం. యువత మానసిక ఒత్తిళ్లకు గురికాకుండా ఉండేందుకు వారికి మానసిక ఆరోగ్య మార్గదర్శకత అవసరం. ఉపాధి అవకాశాలు పెంచాలి. సినిమా, టెలివిజన్, సోషల్ మీడియా వంటి వేదికల్లో గంజాయి వాడకాన్ని ప్రోత్సహించే దృశ్యాలను నియంత్రించాలి. నిత్యజీవితంలో ప్రతి ఒక్కరికీ ఈ పోరాటంలో భాగస్వామ్యం ఉండాలి.గంజాయి మహమ్మారి మన దేశ యువతను బలి తీసుకుంటోంది. అది కేవలం ఒక మత్తు పదార్థం కాదు %-% అది ఒక భవిష్యత్ హంతక మార్గం. ఈ మత్తు మాయను అంతమొందించాలి. ప్రభుత్వాలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మానసిక నిపుణులు, సమాజ సేవా సంస్థలు, యువతీ, యువకులు %-% అందరూ చేతులు కలిపి పని చేయాలి. అంతే కాదు, మానవతా దృష్టితో ఈ వ్యసనాన్ని ఔషధ చికిత్స, పునరావాసం, బోధన, శిక్షణ, క్రమశిక్షణ అనే అంశాలుగా అర్థం చేసుకుని ముందుకెళ్లాలి.మన దేశం ఆరోగ్యంగా ఉండాలంటే మన యువత ఆరోగ్యంగా ఉండాలి. యువత చేతులు సృష్టి కర్తలుగా ఎదగాలి. మత్తు పదార్థాలకు బానిసలుగా కాక. యువతను గంజాయి సంకెళ్ల నుండి విముక్తి చేయాలంటే %-% చైతన్యంతో, శక్తితో, స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఒక అడుగు ముందుకు వేయాలి. అప్పుడు గంజాయి రహిత భారతం సాధ్యమే. అప్పుడు మన దేశ భవిష్యత్తు వెలుగులవైపు ప్రయాణిస్తుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్టు
- 9440595494

# యువత మనసు దోచుకుంటున్న ఫ్యాషన్ టెక్నాలజీ

**(09 జూలై "అంతర్జాత ఫ్యాషన్ దినోత్సవం" సందర్భంగా)**




ప్రతి ఒక్కరు తమ ఫ్యాషన్ భావాలను వ్యక్తీకరించడానికి ఒక ప్రత్యేక మార్గాన్ని ఎంచుకుంటారు. ఒక్కొక్కరి వస్త్రధారణ ఒక్కో విధంగా ఉంటుంది. కులాలు, మతాలు, జాతులు, దేశాలు, ప్రాంతాలను బట్టి ఫ్యాషన్స్ మారుతుంటాయి. ఒక్కో జాతికి ఒక రకమైన విలక్షణ వస్త్రధారణ పద్ధతులు ఉంటాయి. ఫ్యాషన్ ప్రపంచం, పరిశ్రమ చాలా పెద్దది. ఫ్యాషన్ టెక్నాలజీ క్షణక్షణం మారుతోంది. తరాలు మారిన కొద్దీ ఫ్యాషన్లు కూడా మారుతున్నాయి, కొన్ని సందర్భాల్లో వెర్రి పోకడలు కూడా సంతరించుకుంటున్నాయి. ప్రపంచ మానవాళి దృష్టిని తమ ఫ్యాషన్ల వైపుకు మరల్చడానికి, ప్రత్యేక సౌందర్య భావాలను వ్యక్తం చేయడానికి, వారి వారి విభిన్న దుస్తులు లేదా ఉపకరణాలను ప్రదర్శించడానికి ఒక వేదికగా ప్రతి ఏట 09 జూలై రోజున "అంతర్జాతీయ ఫ్యాషన్ దినోత్సవం (ఇంటర్నేషనల్ ఫ్యాషన్ డే)" పాటించుట 2016 నుంచి ఆనవాయితీగా మారింది.

**ఫ్యాషన్ ప్రపంచం చాలా పెద్దది:**
ఫ్యాషన్ రంగం చాలా పెద్దది. నేడు ప్రపంచ ఫ్యాషన్ పరిశ్రమ/మార్కెట్ దాదాపు 1.84 ట్రిలియన్ డాలర్ల వ్యాపారంగా మారింది. ప్రపంచ మానవ జనాభా 8 బిలియన్లకు సాలీనా దాదాపు 100 బిలియన్ల వరకు దుస్తులు ఉత్పత్తి అవుతున్నాయి. ప్రతి ఒక్కరికి సగటున ఒక ఏడాదికి 12 - 14 దుస్తులు కొనుగోలు చేస్తున్నారు. వస్త్ర ఉత్పత్తిలో అతి పెద్ద దేశంగా చైనా తొలి స్థానాన్ని ఆక్రమించింది. ఫ్యాషన్ పరిశ్రమ ద్వారా సృజన, ఆవిష్కరణ, సంస్కృతి, వేషధారణ, పలు రకాలు దుస్తులు, కేశాలంకరణ, అలంకరణ, ఆభరణాలు లాంటి పలు అంశాలు ఉంటాయి. ఫ్యాషన్ ప్రపంచంలో వ్యక్తులు, డిజైనర్లు, క్రియేటర్స్, మోడల్స్, స్టైలిస్ట్స్, ఇన్నొవేటర్స్, ట్రెండ్స్, ఇన్ఫ్లుయెన్సర్స్ ద్వారా పలు రకాల ఫ్యాషన్స్ పుట్టుకొస్తున్నాయి, మార్కెట్‌ను ముంచేస్తున్నాయి. నిన్నటి ఫ్యాషన్ నేడు పాతబడిపోయి, నేటి ఫ్యాషన్స్ కోకొల్లలుగా పుట్టుకొస్తున్నాయి. ఫ్యాషన్ అంటే దుస్తులు మాత్రమే కాదని, ఇది ఒక హద్దులు లేని వింత ప్రపంచమని అర్థం అవుతున్నది. ఫ్యాషన్ రంగం అంటేనే సృజనశీలత, ఆవిష్కరణ, సంస్కృతికి వైవిధ్యం, ప్రత్యేక గుర్తింపు లాంటి అంశాలకు పుట్టిల్లు. సామాజిక మార్పులు, కళలకు అపూర్వ వేదికగా అంతర్జాతీయ ఫ్యాషన్ దినం ఉపయోగపడుతున్నది.

**ఫ్యాషన్ టెక్నాలజీ - ఫ్యాషన్ డిజైనర్స్:**
ఫ్యాషన్ డిజైన్ అంటే దుస్తులు, కొన్ని వస్తువులను అందంగా, వినూత్నంగా తీర్చి దిద్దే కళ అని తెలుసుకోవాలి. దీనిలో అవలంభించే పద్ధతుల సమాహారాన్ని ఫ్యాషన్ టెక్నాలజీ అని పిలుస్తాం. మానవ అభిరుచులను బట్టి దుస్తులు, అలంకార వస్తువులను తయారు చేసే నిపుణులను ఫ్యాషన్ డిజైనర్స్ అంటాం. దుస్తులు, ఉపకరణాల రూపకల్పన, ఉత్పత్తిలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడాన్ని ఫ్యాషన్ టెక్నాలజీగా పిలుస్తున్నాం. ఫ్యాషన్ టెక్నాలజీలో ఫ్యాషన్ డిజైన్స్, వస్త్ర సాంకేతికత, ఫ్యాషన్ ఉత్పత్తులు, ఫ్యాషన్ మార్కెట్, రిటైల్ లాంటి పలు రంగాలు ఉంటాయి. నేటి డిజిటల్ యుగంలో కంప్యూటర్-సహాయ ఉత్పత్తి/డిజైన్స్, 3డి ప్రింటింగ్, ఆగ్మెంటెడ్ రియాలిటీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి పరిజ్ఞానాలు వాడబడుతున్నాయి. ఇవి ఫ్యాషన్ ప్రపంచ పరిశ్రమను మరింత సమర్థవంతంగా, సుస్థిరంగా, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా, ఆకర్షణీయంగా మార్చడంలో సహాయపడుతున్నది.

**అంతర్జాత ఫ్యాషన్ దినోత్సవ వేడుకలు:**
ఆధునిక పౌర సమాజ అభిరుచులకు అద్దం పడుతున్నది నేటి ఫ్యాషన్ పరిశ్రమ. మారుతున్న కాలంతో పాటు ఫ్యాషన్లు కూడా అత్యంత వేగంగా మారుతున్నాయి. అంతర్జాతీయ ఫ్యాషన్ దినం వేదికగా ప్రదర్శనలు, పోటీలు, సామాజిక మాధ్యమ అవగాహనలు, నూతన బ్రాండ్ల ప్రదర్శనలు, డిస్కౌంట్స్, స్థానిక బ్రాండ్ల ప్రోత్సాహం, కొత్త బ్రాండ్ల ప్రారంభం, ఫ్యాషన్ టెక్నాలజీ సృజనకారుల గుర్తింపు లాంటి కార్యక్రమాలను నిర్వహించవచ్చు. మానవ జాతి పుట్టుక నుంచి నేటి వరకు ఫ్యాషన్ రంగం కొత్తపుంతలు తొక్కుతూనే ఉన్నది. ఇదో వింత, విచిత్ర ప్రపంచం. పౌర సమాజంతో విడదీయరాని సంబంధం కలిగిన ఫ్యాషన్ ప్రపంచం నిన్నటి, నేటి, రేపటి తరాలకు తగిన విధంగా తమ ఉత్పత్తులను విడుదల చేస్తూనే ఉన్నాయి. ఫ్యాషన్ టెక్నాలజీ పెరగడం శుభ సూచకమే అయినప్పటికీ ఫ్యాషన్లు వెర్రితలలు వేయకూడదు, మన సాంస్కృతిక మూలాలను మరిచి పోకూడదు. మన ప్రాంత వాతావరణాన్ని, అవసరాలను, సందర్భాలను బట్టి మన వేషధారణ ఉండాలి. ఫ్యాషన్ పేరుతో అసహ్యకర రూపును పొందరాదని గమనించాలి.

-డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# డాలర్ దెబ్బకు రూపాయి విలవిల

## రూపాయిని నిలబెట్టే మార్గమేదీ ?

**ముంబయి, జూలై 8(నినాదం న్యూస్):** అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ రోజురోజుకు పతనం అవుతోంది. అమెరికా బెదరింపులతో ఇప్పుడు అన్ని రంగాల్లో దెబ్బతినేలా ఉంది. ట్రంప్ సుంకాల వల్ల రానున్న రోజుల్లో డాలర్ మారకం మరింత పెరిగే ప్రమాదం లేకపోలేదు. ఇది మరింతగా అగాథంలోకి పడిపోతోంది. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా డాలర్ విలువ రూ.85.67కు చేరువయ్యింది. రికార్డు స్థాయికి చేరిన మన విదేశీ మారక నిల్వలు ఇప్పుడు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. రూపాయి అదుపునకు ఆర్బీఐ యధేచ్చగా డాలర్లను వెదజల్లడం, విదేశీ ఇన్వెస్టర్లు డాలర్లను తరలించుకుపోవడంతో ఇప్పుడు మన వద్ద ఫారెక్స్ నిల్వలు కరిగిపోతున్నాయన్న ఆందోళన కూడా ఉంది. విదేశీ దిగుమతులు కూడా డాలర్‌ను బలోపేతం చేస్తున్నాయి. ఇలా ఒకదాని వల్ల మరొకటి పెరిగిపోవడం, తద్వారా రూపాయి మరింత క్షీణించడం, ధరలు ఆకాశాన్నంటడం చకచకా జరిగిపోతాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆల్‌టైం రికార్డ్ గా చూడాలి. డాలర్ మారకంలో రూపాయి విలువ రికార్డు కనిష్టస్థాయికి పడిపోయి రూ.85.67 వద్ద డాలర్ మారకం కొనసాగుతున్నది. కరెన్సీ పతనంతో పెట్రోల్, డీజిల్, వంటనూనెలు, పప్పులు తదితరాల ధరలన్నీ ఆకాశాన్ని తాకాయి. రూపాయి పతనాన్ని నిలువరించేందుకు రిజర్వ్ బ్యాంక్ ప్రయత్నాలు చేసినా ఉపయోగం లేకుండాపోయింది. 2014కు ముందు బిజెపి అధికారంలోకి రాకముందు.. డాలర్‌తో రూపాయి విలువ 68కి పడిపోతే నరేంద్ర మోడీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రూపాయి ఐసియులో పడిపోయిందని.. తాము అధికారంలోకి వస్తే దేశీయ కరెన్సీని ప్రపంచ మార్కెట్‌లో నిలదొక్కుకునేలా చేస్తామని అనేక గొప్పలు చెప్పారు. ప్రస్తుతం అంతకంటే దారుణమైన స్థితిలోకి రూపాయి పడిపోతున్నప్పటికీ.. కట్టడి చర్యలు కానరావడం లేదని నిపుణులు విమర్శిస్తున్నారు. దేశీయ గణంకాలు బలహీనంగా చోటు చేసుకో వడానికి తోడు అంతర్జాతీయం గా డాలర్ విలువ పెరగడం రూపాయిని ఒత్తిడికి గురి చేసిందని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. ప్రస్తుత ఏడాది జూన్‌లో భారత ఎగుమతుల కంటే దిగుమతులు అధికంగా చోటు చేసుకోవడం.. రికార్డ్ స్థాయిలో వాణిజ్య లోటు పడటంతో రూపాయిపై మరింత ఒత్తిడి చోటు చేసుకుంది. డాలర్‌తో రూపాయి విలువ ఇంతటితోనే ఆగుద్దని అనుకోవడానికి లేదని ఆర్థికనిపుణులు పేర్కొంటున్నారు. భారత్‌లోనూ మందగమన భయాలు, అధిక చమురు ధరలు, అంతర్జాతీయ ప్రతికూల అంశాలు, ఎఫ్‌ఐఐలు వరుసగా తరలిపోవడం, ఆర్‌బిఐ వద్ద మారకం నిల్వలు తగ్గిపోవడం తదితర అంశాలు రూపాయిని కుదేలు చేస్తున్నాయి. రూపాయి పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో దిగుమతి ఆధారిత అనేక ఉత్పత్తుల ధరలు భారీగా పెరగనున్నాయి. చమురు ధరలు ఎగిసిపడనున్నాయి. అధిక ధరలతో ఇప్పటికే ప్రజలు తీవ్ర బెంబేలెత్తుతున్నారు. విదేశీ అప్పులు తీవ్ర భారం కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మరింత పన్నుల భారాన్ని మోపనుంది. ద్రవ్యోల్బణం ఎగిసిపడనుంది. వృద్ధి రేటుపై ప్రతికూల ప్రభావం పడనుంది. ఈ చర్యలను కట్టి చేసేందుకు ఆర్థిక ప్రణాళికలు అవసరం. విదేశాల నుంచి దిగుమతలుపై కఠిన ఆంక్షలు విధించాల్సిందే. అలాగే మన పంట విధానాలను సమీక్షించి ఎగుమతులను ప్రోత్సహించాలి. కరెంట్ ఖాతా లోటు, వాణిజ్య లోటు వాటి లోతెంతో చూపిస్తున్నాయి. విదేశీ రుణం పెరిగి పోయింది. రూపాయి నిలువునా పతనమయ్యింది. వీటికి తోడు చమురు, పెట్రో కంపెనీలపై రూ.లక్ష కోట్ల ఆదాయాన్ని తెచ్చేందుకు పన్నులు వడ్డించారు. బంగారం పై సుంకాలు వేసి ధరలు పెంచేశారు. జీఎస్టీ మినహాయింపులో ఉన్న నిత్యావసరాలపై కూడా పన్ను వేశారు. ఆర్థిక మంత్రి చెప్పినట్టు కేంద్ర ప్రభుత్వానికిది ఇప్పుడు అసాధరణ పరిస్థితే. ఆర్థిక వ్యవస్థను ఎలా గాడిన పెట్టాలో దిక్కుతోచని స్థితి ఏర్పడింది. వచ్చే కొద్ది నెలల్లో అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు మాంద్యంలో చిక్కుకొంటే, భారత ఆర్థిక వ్యవస్థ సైతం తీవ్ర సంక్షోభంలోకి జారుకొంటుందని విశ్లేషకులు అంటున్నారు. బ్యాంకింగ్, కరెన్సీ, రుణ సంక్షోభాలు ముంచెత్తుతాయని అంతర్జాతీయ సంస్థలు హెచ్చరిస్తున్నాయి. కేంద్ర తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే వృద్ధి రేటు కుప్పకూలు తుందని ఇప్పటికే పలుమార్లు హెచ్చరించారు.



# నైపుణ్యాలు ఉంటున్నా..ఆవిష్కరణలు ఏవీ

**-మూస చదువులతో రాణించలేకపోతున్న విద్యార్థులు**

**-బ్రిటన్ విద్యావిధానం దూరం పెడితేనే మెరుగు**



**న్యూఢిల్లీ,జూలై8(నినాదం న్యూస్):** దేశీయ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అసరముందని గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత విద్యావిధానానికి అద్దం పడుతున్నాయి. ఒకప్పుడు భారతీయ విద్యా ప్రపంచానికి వెలుగుదివ్వెగా ఉండేది. విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధి చేసేలా శిక్షణ ఉండేది. కేవలం చదువలే గాకుండా అన్నిరంగాల్లో ఆరితేరేలా చేసేది. గురుకుల విద్యా విధానంలో అలాంటి అద్భుతాలు ఉండేవి. ఆనాడే అందరికీ ఒకే తరహా విద్యావిధానం అమల్లో ఉండేది. నేటి విద్యా విధానంలో మన నైపుణ్యాలు కానరావడం లేదు. సాంకేతికంగా బలంగా ఉంటున్నా ఎందుకనో అద్భుతాలు సాధించడం లేదు. ఐఐటిలు,ఐఐఎంల నుంచి వస్తున్న విద్యార్థుల్లో నైపుణ్యాలు ఉంటున్నా, ఆవిష్కరణలు రావడం లేదు. ప్రతిదానికి మనం విదేశీ నైపుణ్యాలపై ఆధారపడుతున్నాం. బ్రిటిషర్ల పాలన మొదలయ్యాక మన గురుకులాలను పాతరేశారు. మెకాలే తరహా విద్యావిధానం పట్టుకుని మనం ఇంకా పాకులాడడం వల్ల విద్యార్థుల్లో నైపుణ్యం పెరగడం లేదు. దీనికితోడు విద్యార్థులను మానసిక ఆందోళనకు గురి చేస్తోంది. ఒత్తి పరీక్షల్లో పడి విద్యార్థులు అసువులు బాస్తున్నారు.ఇదే విషయాన్ని ప్రధాని సహా మేధావులు కూడా అంగీకరిస్తున్నారు. అయితే దీనిని మార్చే ప్రక్రియను చేపట్టడం ద్వారా భారతీయ విద్యను అంతర్జాతీ స్థాయిలో పోటీపడేలా చేయాలి. బ్రిటీష్ వాళ్లు తమ అవసరాలను తీర్చుకోవడానికి అనుగుణంగా బానిస వర్గాన్ని సృష్టించే విద్యా విధానాన్ని దేశంలో అమలు చేశారు. జాతీయ విద్యా విధానం అమలుకు సంబంధించి జరుగుతున్న ప్రయత్నాలను వేగవంతం చేయాలి. కేవలం డిగ్రీ పట్టాలను అందిచడమే కాకుండా దేశాన్ని ముందుకు నడిపే మానవ వనరులను అదించేలా విద్యా వ్యవస్థ ఉండాల్సి అవసరం గుర్తించాలి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో కొన్ని మార్పులు జరిగాయి. అయితే ఇంకా చాలా మార్పులు చేయాల్సిన అవసరముంది. ఇప్పుడు పిల్లలంతా ఇతరులపై పోటీ పడేందుకు గూగుల్‌ను ఆశ్రయిస్తున్నారు. ప్రతిదీ గూగుల్‌లో సర్చ్ చేయడం అలవాటు చేసుకున్నారు. శారీరక శ్రమతో పాటు మానసిక ధృఢత్వాన్ని ప్రస్తుత విద్యావిధానంలో అమలు కావడం లేదు. మన విద్యా ప్రాంగణాలలో అలాంటి పిల్లలకు అవసరమైన వాతావరణం కల్పించాల్సి ఉంది. ఎన్ఇపి ద్వారా భారతీయ భాషల్లో విద్యనభ్యసించేందుకు తలుపులు తెరుచుకోవాలి. ప్రపంచ విద్యాభ్యాస గమ్యస్థానంగా భారత్ ఎదిగేలా చేయాలి. ఎంతసేపూ మనం విదేశాలకు వెళ్లకుండా మనవద్దకే వచ్చేలా చేయగలగాలి. అప్పట్లో వలస పాలకుల సొంత అవసరాలు తీర్చుకోవడమే ఆ విద్యా వ్యవస్థ లక్ష్యంగా మారింది. ఇప్పటికీ చాలా వరకు మార్పు లేకుండానే అది కొనసాగుతోంది. విద్యావ్యవస్థ అంటే కేవలం డిగ్రీ హోల్డర్లను ఉత్పత్తి చేయడమే కాదు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన మానవ వనరులను అందించాలన్న లక్ష్యం కావాలి.డిగ్రీల కోసం కాకుండా, భవిష్యత్ వర్క్‌ఫోర్స్‌గా తమను తాము రూపొందించుకునేందుకు యువత సిద్ధం కావాల్సి ఉంది. విద్యా వ్యవస్థను సంకుచిత ఆలోచనల నుంచి బయటికి తీసుకురావాలి. అప్పుడే మన లక్ష్యం నెరవేరగలదు. అందుకు మానవవనరులను అభివృద్ధి చేసే విద్యావిధానం రావాల్సి ఉంది. చదువు ఏదయినా స్వశక్తితో నిలబడగలిగేలా పౌరులను తీర్చిదిద్దగలగాలి.

# విద్యార్థి శక్తికి జాతీయ రూపం : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావం

భారత స్వాతంత్ర్యానంతరం దేశానికి ఎదురైన అతిపెద్ద సవాళ్లలో ఒకటి యువతను సరిదిద్దడం. స్వాతంత్ర్య పోరాటంలో చురుకైన పాత్ర పోషించిన విద్యార్థి వర్గం, స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే ఒక విచిత్రమైన ఖాళీ స్థితిలోకి వెళ్లి పోయింది. ఆలోచనా హీనత, దిశా హీనత, కమ్యూనిస్టు ప్రభావం, విదేశీ మత ప్రచారాల వల ఇవన్నీ దేశ యువతను తార్కికంగా, చైతన్య వంతంగా పునరుద్ధరించాల్సిన అవసరాన్ని ఏర్పరిచాయి. ఈ నేపథ్యంలోనే 1949 జూలై 9న ముంబయిలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎ బి వి పి ఆవిర్భవించింది.ఈ సంస్థ ఆరంభంలోనే విద్యార్థి శక్తిని దేశ నిర్మాణానికి దోహదపడే దిశగా నడిపించాలన్న తపనతో ముందడుగు వేసింది. ఇది కేవలం విద్యార్థి సమస్యల పరిష్కారానికి కాదు, దేశం పట్ల బాధ్యతగల పౌరులను తీర్చిదిద్దాలన్న ఆత్మ బలంతో ఏర్పడింది. ఈ భావనకు శక్తినిచ్చినది రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్. మొదట్లోనే బల్వంత్ ఆప్టే వంటి ఆచార్యులు దీన్ని ప్రారంభించినా, 1958నాటికి ప్రొఫెసర్ యశ్వంత్ రావు కెల్కర్ దీన్ని సంస్థాగతంగా శక్తివంతం చేసి, దేశవ్యాప్తంగా విస్తరించేలా చేశారు. ఆదిలోనే ఈ సంస్థ నాలుగు ప్రధాన దిశలలో దృష్టి పెట్టింది. జాతీయత, విద్యా సంస్కరణలు, విద్యార్థుల హక్కుల పరిరక్షణ, సామాజిక సేవ. ఈ నలభై దశాబ్దాల్లో ఎన్నో విద్యా, రాజకీయ, సాంస్కృతిక సంఘర్షణల మధ్య ఎ బి వి పి తన స్ఫూర్తిని నిలుపుకుంటూ ముందుకు సాగింది.స్వాతంత్ర్యానంతర కాలంలో విద్యా వ్యవస్థ బ్రిటిష్ ప్రభావానికి లోనై, స్వదేశీ అవసరాలకు దూరంగా కొనసాగుతోంది. పాఠ్యాంశాల్లో భారతీయత గల్లంతవు తోంది. విద్యార్థుల ప్రాథమిక అవసరాలు, హక్కులు నిర్లక్ష్యం చెందబడ్డాయి.

# సీమను రతనాల సీమ చేయాలన్నదే లక్ష్యం

**సీమ అభివృద్ధికి ఎన్టీఆర్ నుంచే కార్యక్రమాలు**

**ప్రాజెక్టులతో అన్ని ప్రాంతాలకు సాగునీటి సౌకర్యం**

**వృధాగా పోతున్న 2వేల టీఎంసీలు వాడుకోవాలి**

**శ్రీశైలంలో నాలుగు గేట్లు ఎత్తి నీటి విడుదల**

**రైతు సంఘాలతో సమీక్ష.. మల్లన్నకు ప్రత్యేక పూజలు**

**తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్న సీఎం చంద్రబాబు**



**శ్రీశైలం, జూలై 8 (నినాదం) :** రాయలసీమను రతనాల సీమ చేయాలన్నదే తమ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడిరచారు. ఏపీ సుభిక్షం కావాలన్నదే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. జూలై మాసం తొలి వారంలోనే శ్రీశైలం ప్రాజెక్ట్ నీటితో నిండిపోవడం శుభపరిణామమని తెలిపారు. ప్రస్తుతం శ్రీశైలంలో 200 టీఎంసీల నీరు ఉందన్నారు. తన జీవితంలో ఇవాళ చాలా సంతోషకరమైన రోజు అని చంద్రబాబు అన్నారు. జూలై తొలివారంలోనే శ్రీశైలం జలాశయం నిండటం శుభపరిణా మమని చెప్పారు. కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన అనంతరం ప్రాజెక్టు నాలుగు గేట్లను సీఎం ఎత్తి నీటిని విడుదల చేశారు. ఆ తర్వాత నీటి వినియోగదారులతో నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. అంతకుముందు శ్రీశైలం మల్లన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీశైల మల్లన్నకు ప్రత్యేక పూజలు చేశా. రాయలసీమ రతనాల సీమ కావాలని ప్రార్థించా. మల్లన్న ఆశీస్సులతో రాయలసీమ సుభిక్షంగా ఉంటుంది. జలాలే మన సంపద.. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి. సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలు. పైనుంచి వచ్చిన జలాలతో 200 టీఎంసీల నీరు శ్రీశైలం జలాశయంలో ఉంది. రాయలసీమను ఎవరూ కాపాడలేరని గతంలో చాలామంది అన్నారు. సీమ స్థితిగతులు మార్చేందుకు ఎన్టీఆర్ నడుం బిగించారు. రాయలసీమ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తున్నా. సాగునీటి ప్రాజెక్టులకు రూ.68వేల కోట్లు ఖర్చు చేశాం. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండగా రాయలసీమ ప్రాంతాన్ని పట్టించుకోలేదు. జీడిపల్లికి నీరు తీసుకెళ్లే బాధ్యత మా ప్రభుత్వానిదే. ఈనెల 15 నాటికి ఆ ప్రాంతానికి నీరు రావాలని అధికారులకు టార్గెట్ విధించా. ఈనెల 30 కల్లా కుప్పం, మదనపల్లెకు నీళ్లు తీసుకెళ్తాం. పోతిరెడ్డిపాడు, గాలేరు-నగరి, గండికోట.. అన్నీ మేమే తెచ్చాం. తెలుగుజాతి ప్రపంచంలోనే నంబర్ వన్ కావాలనేది నా లక్ష్యం అన్నారు. మేం చేసిన అభివృద్ధిని హైదరాబాద్‌లో కొనసాగిస్తున్నారు. సముద్రంలో కలిసే నీటిని తెలుగు రాష్ట్రాలు వాడుకుంటే మంచిది. దీంతో రెండు రాష్ట్రాల రైతాంగానికి మేలు జరుగుతుంది. రాయలసీమకు నీళ్లు వస్తున్నాయంటే పోలవరం వల్లే. సీమకు ఏమేం చేయాలో నా వద్ద బ్లూప్రింట్ ఉంది. దేశంలో ఎక్కడా లేని రోడ్ల వ్యవస్థ ఈ ప్రాంతంలో ఉంది. గతంలో రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు తినేవాళ్లం. పాలిష్డ్ రైస్ తిని చాలామంది షుగర్ వ్యాధి తెచ్చుకుంటున్నారు. ఇప్పుడంతా ఆరోగ్యంపై దృష్టి పెడుతున్నారు.. చిరుధాన్యాలు తింటున్నారు. కూరగాయలు, పండ్ల వినియోగం క్రమంగా పెరుగుతోంది. అన్ని రకాల పండ్లు పండే ప్రాంతం రాయలసీమ. కొప్పర్తి, ఓర్వకల్లు.. పారిశ్రామిక హబ్‌లుగా మారుతున్నాయని చంద్రబాబు అన్నారు. ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా తెలుగు జాతి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్ట్ ఒక పెద్ద వరం అని అభివర్ణించారు. గోదావరిలో 2 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతున్నాయన్నారు. బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం ఉండదని చెప్పారు. పోలవరం పూర్తయితే తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి నీటినే వినియోగిస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. రిజర్వాయర్లు.. ఆధునిక దేవాలయాల వంటివని అభివర్ణించారు. నీళ్లు ఇస్తే రైతులు బంగారం పండిస్తారన్నారు. సాగు బాగుండాలంటే నీళ్లు ఉండాలని చెప్పారు. సాగు నీటి ప్రాజెక్టులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ఒక్క రాయలసీమలోనే రూ.12, 500 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని గుర్తు చేశారు. రాయలసీమలో అన్ని ప్రాజెక్టుల నిర్మాణం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరిగాయని సీఎం చంద్రబాబు వివరించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అనంతపురం జిల్లాలోని లేపాక్షి ఇండస్ట్రియల్ హబ్‌గా మారబోతోందని స్పష్టం చేశారు. శ్రీశైలం, తిరుపతి, ఒంటిమిట్ట, శ్రీకాళహస్తి, కాణిపాకం, అహోబిలం, పుట్టపర్తి, కడప దర్గా.. తదితర ప్రదేశాలు మనకు పవిత్రమైన ఆస్తులని సీఎం చంద్రబాబు అభివర్ణించారు. పోలవరం నుంచి బనకచర్లకు నీరు రావాలన్నారు. గోదావరి నీరు.. బనకచర్ల వరకు వస్తే కరవు అనే మాటే ఉండదని ఆయన పేర్కొన్నారు. ఏపీని విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్తున్నామని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. సంపద సృష్టిస్తాం.. అభివృద్ధి చేస్తాం.. ఆదాయం పెంచుతామన్నారు. అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లు అని చెప్పారు. వైసీపీ హయాంలో పెన్షన్లు రూ.2 వేల నుంచి రూ.3 వేలు పెంచేందుకు ఐదేళ్లు పట్టిందని.. కానీ కూటమి అధికారంలోకి రాగానే ఆ పెన్షన్లు రూ.4 వేలు చేశామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 203 అన్న క్యాంటీన్లు ప్రారంభించామని.. మరో 75 క్యాంటీన్లు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభి స్తామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఉచిత బస్సుల ప్రయాణం కేవలం జిల్లాకే పరిమితం అన్నారు. ఆయా జిల్లాల్లో మాత్రమే మహిళలకు తిరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్‌రెడ్డితోపాటు ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, అఖిలప్రియ, ఎంపీ బైరెడ్డి శబరి పాల్గొన్నారు.

# 2047 నాటికి ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యం

**ఆ దిశగా కూటమి ప్రభుత్వం వ్యూహం**

**వైద్యరంగం బోలపేతం దిశగా చర్యలు**

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**




**అమరావతి, జూలై 8 (నినాదం):** 2047 నాటికి ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధన దిశగా కూటమి ప్రభుత్వం వ్యూహాలు రూపొందించిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ అన్నారు. ఏడాది పాలనలో అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామని మంగళవారం నాడిక్కడ అన్నారు. ప్రసవ సమయంలో మాతృ మరణాలు, శిశు మరణాలు, ఆరోగ్య భద్రత విషయాల్లో రాష్ట్రంలో పరిస్థితి మెరుగ్గానే ఉందన్నారు. ప్రసూతి మరణాలను 45 శాతం నుండి 5 శాతానికి, శిశు మరణాలను 24 శాతం నుండి 2 శాతం కు తగ్గించాలని, గర్భస్థ మహిళల్లో బలహీనులుగా ఉన్నవారిని 34 శాతంనుంచి 4 శాతానికి తగ్గించే లక్ష్యాలను రూపొందించామన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా వైద్య రోగ్య శాఖ పరిధిలో పారదర్శకంగా, వివాదరహితంగా జరిగిన బదిలీలు కూటమి ప్రభుత్వం మొదటి ఏడాదిలో తెచ్చిన మార్పునకు సంకేతమన్నారు. గత ప్రభుత్వ కాలంలో జరిగిన బదిలీలపై పలు అవినీతి, అక్రమాలు, రాజకీయ జోక్యంపై పలు ఆరోపణలు వచ్చాయని, కూటమి ప్రభుత్వం స్పష్టమైన నియమ నిబంధనలతో వాటికి అడ్డుకట్ట వేసిందన్నారు.గత ఐదేళ్ళ ప్రభుత్వ నిర్వాకాలు, నిర్లక్ష్యంతో ప్రజారోగ్య రంగం గాడి తప్పిందని, అస్తవ్యస్తమైన వైద్య రంగాన్ని కూటమి ప్రభుత్వం మొదటి ఏడాది పాలనలో తిరిగి పట్టాలెక్కించిదన్నారు. కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన విషయాల్లో గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వెల్లడించారు. ఆ ఐదేళ్ళ కాలంలో ప్రజారోగ్య రంగంలో జవాబుదారీతనం లేకపోవడం, క్రమ శిక్షణా రాహిత్యం, అవినీతి, రాజకీయ జోక్యం వలన వైద్య వ్యవస్థ దెబ్బతిందని, కూటమి ప్రభుత్వం ఈ పరిస్థితిని చక్కదిద్ది మార్పు తేగలిగిందన్నారు. దానివల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ సేవలు ఎంతో పెరిగాయన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు అవసరమైన మేరకు ప్రజారోగ్యాన్ని ప్రక్షాళించటంలో చేయవల్సినది చాలా ఉందని, ఆ మేరకు చర్యలు చేపట్టడానకి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఆసుపత్రుల నిర్వహణ అధ్వాన్నంగా ఉండటంతో పాటు సరిగా తమ విధులను కూడా నిర్వర్తించని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంలో సమీక్షలు చేసి వాటిని సరిదిద్దామన్నారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి, ప్రజల ఆరోగ్యానికి నడుమ అవినాభావ సంబంధం ఉందని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు శ్రమించే వైద్యులను సమాజంలోని అన్ని వర్గాల వారు గౌరవించాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ కోరారు. ప్రజారోగ్యం పట్ల నిర్లక్ష్య వైఖరిని కూటమి ప్రభుత్వం సహించదని, అట్టివారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది పనితీరు పట్ల నిఘా పెంచామని, తప్పు చేసేవారిపై చర్యలు ఉంటాయన్నారు.

# హైవేలపై నిత్యకృత్యంగా ప్రమాదాలు




**విజయవాడ, జూలై 8 (నినాదం) :** ఈ మధ్యరోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. నాలుగు వరసల రోడ్లపైనా ప్రమాదాలు తప్పడం లేదు. అతివేగంతో పాటు, మలుపులు, సరైన సూచికలు లేకపోవడం, రోడ్ల మరమ్మత్తుల చేపట్టక పోవడంకూడా కారణంగా చెప్పుకోవాలి. ఎపిలోని పలు రోడ్లు మృత్యు మార్గాలుగా మారుతున్నాయి. తిరుపతి. ప్రకాశం, విజయనగరం, నెల్లూరు ఇలా ప్రతిచోటా ప్రమాదాలు నిత్యకృత్య మయ్యాయి. వీటితో పాటు కర్నూలు హైవే మృత్యుమార్గమైంది. తరచూ హైవే ప్రమాదాలు జిల్లాలో మామూలయ్యాయి. తరచూ ఎక్కడో ఒక చోట ఘోర ప్రమాదాలు జరుగుతున్నాయి. ఘటన జరిగినప్పుడు తప్ప మళ్లీ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శ ఉంది. ప్రమాదాలు జరిగినప్పుడు తప్ప మిగతా సమయాల్లో అధికారులు పట్టించుకోవడం లేదు. హైవేపై వేగం నియంత్రణ నిబంధనలు పాటించక పోవడమే దీనికి కారణం. దీంతో భద్రత లేమి స్పష్టంగా కనిపిస్తోంది. అంతులేని వేగంతో వాహనాలు దూసుకెళ్లి రోడ్డు పైన నెత్తురు చిందుతున్నాయి. రహదారి నిబంధనలేవీ అమలు కావడం లేదు. ప్రయాణికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. వెల్దుర్తి, డోన్, ప్యాపిలి ప్రాంతాల్లోని హైవేలో ఉన్న రహదారుల కూడళ్ల మలుపులు డేంజర్ జోన్లుగా మారిపోయాయి. జిల్లాలో 85 కిలోమీటర్ల మేర ఎన్‌హెచ్-44 ఉంది. కర్నూలు నుంచి వెల్దుర్తి, డోన్, ప్యాపిలి మీదుగా పోడొడ్డి వరకు జిల్లా హైవే రహదారి ఉంది. ఈ ప్రాంతాల్లోని రహదారుల కూడళ్ల మలుపులు డేంజర్ జోన్లయ్యాయి. డోన్ పరిధిలో ఆరు హైవే కూడళ్లు ప్రమాదాల నిలయాలయ్యాయి. హైవేపై అతివేగంగా వాహనాలు దూసుకొస్తున్నాయి. నిబంధనల ప్రకారం హైవేపై వాహనాల వేగం 80 కిలోమీటర్లు మించరాదు. అయితే ఈ నిబంధనను వాహనాల డ్రైవర్లు అసలు పాటించడం లేదన్న విమర్శలున్నాయి. ముఖ్యంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, వాహనాలు మితిమీరిన వేగంతో వస్తున్నాయి. హైవేపై వేగనియంత్రణ చేయాల్సిన ఎంవీఐ అధికారులు, హైవే అధికారులు మొద్దునిద్ర వీడటం లేదన్న విమర్శలున్నాయి. హైవేపై వాహనాల వేగాన్ని నియంత్రించడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. దీంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోవలసివస్తోంది. హైవే అధికారులు కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదన్న విమర్శలున్నాయి. హైవేపై పాటించాల్సిన నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. హైవే మలుపుల వద్ద ప్రమాద సూచికబోర్డులు అసలు కనిపించడం లేదు. మలుపుల వద్ద వేగనియంత్రణ బోర్డులు అడ్రస్ లేవు. వీటికి తోడు హైవే జంక్షన్‌ల వద్ద స్పీడ్ బ్రేకర్లు కూడా లేకపోవడంతో.. వాహనాలు వేగంగా దూసుకొస్తున్నాయి. అదే విధంగా హైవే జంక్షన్‌ల వద్ద తప్పనిసరిగా లైటింగ్ ఏర్పాటు చేయాల్సి ఉన్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు. రాత్రిళ్లు హైవే జంక్షన్‌ల వద్ద లైటింగ్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

# బుందేల్‌ఖండ్ తరహాలో ఏపీకి కేంద్రం అదనపు సాయం

**ఏపీలో మామిడి రైతులను ఆదుకోవాలి**

**చిల్లీ, జీడిపప్పు, మామిడి బోర్డులు ఏర్పాటు చేయాలి**

**కేంద్రవ్యవసాయ శాఖమంత్రి చౌహాన్‌తో అచ్చన్నా భేటీ**



**న్యూఢిల్లీ, జూలై 8 (నినాదం) :** బుందేల్‌ఖండ్ తరహాలో ఏపీకి కేంద్రం అదనపు సాయం చేయాలని కేంద్రాన్ని అచ్చెన్నాయుడు కోరారు. గుంటూరులో చిల్లీ బోర్డ్, శ్రీకాకుళంలో జీడిపప్పు బోర్డ్, చిత్తూరులో మామిడి బోర్డ్‌ని ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిశారు. ఏపీలో రైతుల సమస్యలపై కేంద్రమంత్రితో చర్చించారు. విభజనచట్టం ప్రకారం శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాల యం ఏర్పాటు చేయాలని సూచించారు. అచ్చెన్నాయుడితో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. తౌతాపురి మామిడి ధర తగ్గడంతో రైతులకు నష్టం వాటిల్లు తోందన్నారు. కిలో ధర రూ.8కి పడిపోవడంతో ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ధరల లోటు చెల్లింపు పథకం కింద మద్దతు ధరగా రూ.12 నిర్ణయించినట్టు- కేంద్ర మంత్రికి వివరించారు. 6.5లక్షల మెట్రిక్ టన్నుల తౌతాపురి కొనుగోలు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.260 కోట్లు- ఖర్చు చేస్తుందని, కేంద్ర భాగస్వామ్యం కోరారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో కొనుగోలు పక్రియ ప్రారంభమైందన్నారు. వెనుకబడిన జిల్లాల కోసం మైక్రో ఇరిగేషన్ పథకానికి రాయితీ పెంపుపై విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో రైతుల సమస్యలపై కేంద్రమంత్రితో చర్చించారు. మంత్రి అచ్చెన్నా యుడు వినతులపై సానుకూలంగా కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పందించారు. రాష్ట్రంలో వ్యవసాయరంగా సమగ్రా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని కేంద్రమంత్రిని కోరారు. మామిడి ధర రూ.8లకి పడిపోవడంతో రైతులకి వచ్చిన నష్టనివారణకు మద్దతు ధర అనివార్య మైందని చెప్పారు. వెనుకబడిన జిల్లాల కోసం మైక్రో ఇరిగేషన్ పథకానికి రాయితీ పెంపుపై విజ్ఞప్తి చేశారు. బుందేల్ఖండ్ తరహాలో ఏపీకి కేందప్రభుత్వం అదనపు సాయం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు.

# నా ఇంటిపై మూకదాడి దారుణం

**ఇంట్లో ఉండివుంటే చంపేసేవారు**

**మా అమ్మను బెదరించిన దుండగులు**

**నానా బీభత్సంసృష్టించి హంగామా**

**దాడిలో ఇల్లు మొత్తం విధ్వంసం**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి**





**నెల్లూరు, జూలై 8 (నినాదం):** నెల్లూరు జిల్లాలో టీడీపీ మూకలు అరాచకం సృష్టించాయి. మాజీమంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై సోమవారం రాత్రి దాడిచేసి బీభత్సం సృష్టించారు. ఇంటి మొత్తాన్ని విధ్వంసం చేశారు. ఈ నేపథ్యంలో పచ్చ మూకల దాడిపై ప్రసన్నకుమార్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఇంట్లో ఉంటే తనను కచ్చితంగా హత్య చేసేవారిని అన్నారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న తన తల్లిని బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు. గతరాత్రి నా నివాసం పై జరిగిన దాడి నన్ను హతమార్చడానికే అని అర్థమవుతోంది. నేను ఇంట్లో ఉండి ఉంటే నన్ను ఖచ్చితంగా చంపేసేవారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న నా తల్లిని బెదిరించారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజం. వేమిరెడ్డి దంపతులు ఇలాంటి రాజకీయాలకు పాల్పడతారని అనుకోలేదు. వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చరిత్ర నెల్లూరు వాసులు అందరికీ తెలిసిన విషయమే. నేను చేసిన ప్రతీ వ్యాఖ్యకి కట్టుబడి ఉన్నాను. గతంలో ఇలాంటి దాడులు ఎన్నడూ జరగలేదు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది. ఈ దాడి విషయంలో పోలీస్ శాఖ న్యాయం చేస్తారన్న నమ్మకం నాకు లేదు. ఇటు-వంటి దాడులపై పవన్ కళ్యాణ్ స్పందించాలి. డిప్యూటీ సీఎం అయిపోయినంత మాత్రాన కుర్చీలో కూర్చుని పోవటం కాదు అంటూ ఘాటు- విమర్శలు చేశారు. మరోవైపు.. నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తల్లి శ్రీలక్ష్మి మాట్లాడుతూ..'200 మంది అరాచక వ్యక్తులు ఒక్కసారిగా ఇంట్లో ప్రవేశించారు. కంటికి కనపడిన వస్తువులు అన్నింటినీ ధ్వంసం చేశారు. నీ కుమారుడు ఎక్కడ అంటూ నన్ను బెదిరించారు. నాకు ఆరోగ్యం సరిగా లేదు. నిన్న రాత్రి జరిగిన ఘటనతో భయాందోళనకు గురయ్యాను. ఇలాంటి దాడులు ఏనాడు చూడలేదు. నా కుమారుడు ఇంట్లో ఉండి ఉంటే అతన్ని చంపేసేవారు' అని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. మాజీమంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై టీ-డీపీ మూకలు సోమవారం రాత్రి దాడిచేసి బీభత్సం సృష్టించారు. 70-80 మంది సోమవారం రాత్రి 9 గంటల సమయంలో మారణాయుధాలతో నెల్లూరు నగరం సుజాతమ్మ కాలనీలోని ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంట్లోకి చొరబడ్డారు. వారిని ఎవరూ గుర్తుపట్టకుండా సీసీ కెమెరాలను ముందుగా ధ్వంసంచేశారు. ఇంటి ముందు నుంచి కొందరు.. వెనుక వైపు కిచెన్ తలుపులను పగులగొట్టి మరికొందరు లోపలికి ప్రవేశించి విధ్వంసానికి పాల్పడ్డారు. కింద గదితోపాటు పైభాగంలోని గదిలో వస్తువులన్నింటినీ పగులగొట్టారు. అడ్డుకోబోయిన సిబ్బందిపైనా పచ్చమూకలు దాడిచేశాయి. పోర్టికోలో ఉన్న రెండు కార్లను ధ్వంసం చేశారు. అరగంట పాటు నానా బీభత్సం సృష్టించారు. కంటి ఆపరేషన్ చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తల్లి శ్రీలక్ష్మమ్మ మూకల దాడితో భీతిల్లిపోయి కుప్పకూలిపోయారు. తమతో పెట్టుకుంటే అంతుచూస్తామని, ఎవరిని వదిలిపెట్టబోమని దుండగులు హెచ్చరించారు. అయితే, పోలీసులు వస్తున్నారని తెలుసుకుని దుండగులు బైక్‌లపై పరారయ్యారు. దాడి సమాచారం అందుకున్న నెల్లూరు నగర డీఎస్పీ పి. సింధుప్రియ హుటాహుటినా ఘటనా స్థలానికి చేరుకున్నారు. దాడి జరిగిన తీరును అక్కడున్న వారిని అడిగి తెలుసుకున్నారు. మరోవైపు.. మంత్రి లోకేశ్ నెల్లూరులో ఉండగానే ఈ ఘటన జరగడం చూస్తే.. దీని వెనుక పెద్దస్థాయిలో కుట్ర జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నెల్లూరులోని సావిత్రినగర్ లో తన ఇంటిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ జిల్లా ఏఎస్పీకి వైసీపీ నేత మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఆయతో పాటు ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ.. 200 మందికి పైగా ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై పెద్ద పెద్ద మారణాయుధాలతో దాడి చేశారు అని ఆరోపించారు. ఆయన్నీ హతమార్చేందుకు ప్రయత్నం చేశారు.. ఇంట్లో ఉన్న ప్రసన్న తల్లి షాక్ కు గురై ఏదైనా అయ్యుంటే ఎవరిది బాధ్యత అన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, పార్లమెంటు సభ్యులు ప్రభాకర్ రెడ్డి, అనుచరుల పైనా హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నన్ను జైలుకు పంపాలని చూస్తున్నారు.. నేను జైలుకు పోయేదానికి సిద్ధంగా ఉన్నాను.. ప్రభాకర్ రెడ్డిని జాగ్రత్తగా ఉండమని ప్రసన్న చెప్పారు.. మీరు ఏ కేసులు పెట్టిన నేను సిద్ధంగా ఉన్నాను.. క్వార్డ్జ్ పై నేను జైలుకు పోవాల్సి వస్తే మొదట పోయేది వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డే అని అనిల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. ఇక, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రసన్న కుమార్ రెడ్డిని అంతం చేయాలని పథకంతోనే వచ్చారు.. ప్రసన్న కుమార్ కి ఆ భగవంతుని ఆశీస్సులు ఉన్నాయి.. కాబట్టి బతికే ఉన్నారు.. ప్రసన్న ఇంటిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి అని డిమాండ్ చేశారు. టీడీపీ నేతలు విష సంస్కృతికి తెర లేపారు అంటూ తీవ్రంగా మండిపడ్డారు.

## ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీసేలా కుట్రలు

**పెట్టుబడులను అడ్డుకునేందుకు కుయుక్తులు**

**జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి పయ్యావుల**

**అమరావతి, జూలై 8 (నినాదం) :** వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి భయంకర కుట్రలకు తెరలేపు తున్నారని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీయాలని జగన్ కుట్ర చేస్తున్నారని పయ్యావుల ఆరోపించారు. ఓటమి తర్వాత కూడా జగన్ వైఖరిలో మార్పు లేదన్న పయ్యావుల.. ఓట్లు వేయలేదని ప్రజలపై అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏపీలో సమర్థవంతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే జగన్ ఓర్వలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఏపీకి పెట్టుబడులు వస్తుంటే వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి తట్టుకోలేకపోతున్నారని పయ్యావుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టొద్దని పారిశ్రామికవేత్తలకు.. ఉదయ్‌భాస్కర్ అనే వ్యక్తితో 200 మెయిల్స్ పెట్టించారని మంత్రి పయ్యావుల చెప్పారు. ఆ తర్వాత లేళ్ల అప్పిరెడ్డిని తెరపైకి తీసుకొచ్చారని.. జగన్ ఎన్ని కుట్రలు పన్నినా ఏపీ బ్రాండ్ ఎక్కడా తగ్గలేదని పయ్యావుల అన్నారు. మేం పక్కా ఆధారాలతో మాట్లాడుతున్నామని మంత్రి పయ్యావుల అన్నారు.

## మహిళా ఎమ్మెల్యేపై ఇంత నీచంగా మాటలా?

**వైకాపా నేత ప్రసన్న తీరుపై మంత్రి సవిత ఆగ్రహం**

**అమరావతి, జూలై 8 (నినాదం) :** భారతదేశ మహిళలను ఇతర దేశాలలో కూడా గౌరవిస్తారు అని కడప జిల్లా ఇంఛార్జ్ మంత్రి సవిత సవిత తెలిపారు. కానీ, మహిళా రైతులు అమరావతి నుంచి తిరుపతికి పాదయాత్రగా వెళ్లినప్పుడు ఎలా అసభ్యకరంగా మాట్లాడారో అందరికీ తెలుసు అని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి తల్లిని, చెల్లిని ఎలా అవమానించారో అందరికీ తెలుసు.. ఎంతో రాజకీయ చరిత్ర కలిగిన ప్రసన్న కుమార్ రెడ్డి కుటుంబానికి చెందిన ప్రశాంతి రెడ్డిని ఇంత అసభ్యకరంగా మాట్లాడం చాలా బాధాకరం అన్నారు. చెల్లెలితో సమానురాలైన ప్రశాంతి రెడ్డిని ఎలా విమర్శించాడని మంత్రి సవిత ప్రశ్నించారు. ఇక, వైసీపీ నాయకులకు మహిళలంటే ఎందుకు అంత ద్వేషం అని మంత్రి సవిత అడిగింది. మహిళల పట్ల వ్యక్తిగతంగా మాట్లాడడం ఏమాత్రం బాగాలేదు.. ప్రశాంతి రెడ్డికి తక్షణమే ప్రసన్న కుమార్ రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందే అని డిమాండ్ చేశారు. నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు మేము సిద్ధం.. మీలా మహిళలను అగౌరపరిచే విధానాన్ని మా అధినేత మాకు నేర్పలేదు అని విమర్శించింది. వైసీపీ నేతలు మహిళలను అగౌరపరచడం దారుణమని మంత్రి సవిత తెలిపింది.

## పరామర్శల పేరిట జగన్ అరాచకం

**తుని పర్యటనలో మంత్రి కొలుసు పార్థసారథి**

**కాకినాడ, జూలై 8 (నినాదం):** పరామర్శల పేరిట వైఎస్ జగన్ అరాచకం సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. కాకినాడ జిల్లా తునిలో ఇంటింటికీ తెదేపా, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే యనమల దివ్యతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ముందుగా ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించే అంశంపై కార్యకర్తలు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం పట్టణంలోని తారకరామనగర్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏడాదిలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. విద్యుత్తు, కాలువలు, ఉచిత గ్యాస్‌కి సంబంధించి పలు సమస్యలను స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. చేసిన తప్పులు, పాపాలు, దోపిడీలు మనసులో ఉన్నాయి కాబట్టే రెడ్ బుక్ పేరు చెబితే వైకాపా నాయకులు భయపడుతున్నారన్నారు. ఓటమి తర్వాత కూడా జగన్ వైఖరిలో మార్పు రాలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏపీలో సమర్థవంతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే జగన్ ఓర్వలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఏపీకి పెట్టుబడులు వస్తుంటే వైసీపీ తట్టుకోలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఎన్ని కుట్రలు పన్నినా ఏపీ బ్రాండ్ ఎక్కడా తగ్గలేదని అన్నారు.

## ప్రసన్న కుమార్ అభ్యంతరకర వ్యాఖ్యలు

**నీచాతినీచంగా తనపై విమర్శలు**

**ఎస్పీకి ఫిర్యాదు చేసిన కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి**

**నెల్లూరు, జూలై 8 (నినాదం):** కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రసన్న కుమార్ రెడ్డిపై ప్రశాంతి రెడ్డి నెల్లూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఫిర్యాదు చేశారు. ప్రసన్నకుమార్ రెడ్డి తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఈ ఫిర్యాదులో ప్రశాంతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రసన్న కుమార్ రెడ్డి తనపై వ్యక్తిగతంగా అసభ్యకర పదజాలంతో ధూషణలు చేశారని ఫైర్ అయ్యారు. తాను ఏఎస్పీకి ప్రసన్న కుమార్ రెడ్డిపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశానని.. పోలీసులు చట్టపరంగా ఆయనపై చర్యలు తీసుకుని అరెస్టు చేయాలని కోరారు. జగన్ పార్టీ నీచసంస్కృతికి తెరదీసిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మండిపడ్డారు. తనపై ప్రసన్న కుమార్ రెడ్డి దుర్మార్గమైన వ్యాఖ్యలు చేశారని ఫైర్ అయ్యారు. మహిళలందరినీ వైసీపీ నేతలు దారుణంగా కించపరుస్తున్నారని ధ్వజమెత్తారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేక వైసీపీ నేతలు తప్పుడు మార్గాన్ని ఎన్నుకున్నారని విమర్శించారు. భర్త చనిపోయిన తాను, అత్తవారింట్లో అందరి అనుమతితో ఎంపీ వేమిరెడ్డిని వివాహం చేసుకున్నానని తెలిపారు. ఎన్నికల సమయం నుంచి తన మానసిక స్థయిర్యాన్ని దెబ్బతీసే విధంగా ప్రసన్న కుమార్ రెడ్డి, వైసీపీ నేతలు నీచపు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్త చేశారు. అప్పటి నుంచి కోవూరు మహిళాలోకం తన వెంట అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. చెల్లెలు వరుసయ్యే తనపై ప్రసన్న కుమార్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. జగన్ మోహన్ రెడ్డికి, వైసీపీ నేతలకి చెల్లెళ్లని గౌరవించే సంస్కారం లేదని దుయ్యబట్టారు. మహిళలని కించపరుస్తూ, వారి మానసిక స్థయిరాన్ని దెబ్బతీసేందుకు జగన్ పార్టీ కుట్రలు చేస్తోందని ఫైర్ అయ్యారు. మహిళలపై వైసీపీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తే, జగన్ ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించారు. టీడీపీ పార్టీ మహిళలకి అన్నిరంగాల్లో 33శాతం రిజర్వేషన్లు ఇస్తోందని స్పష్టం చేశారు. మహిళలు ఎదగకూడదనే పగతోనే వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి నారా లోకేశ్ నెల్లూరు పర్యటన సక్సెస్ కావడంతో వైసీపీ నేతలు తట్టుకోలేకపోయారని ఆ వెంటనే ప్రసన్న కుమార్ రెడ్డి తనపై దుర్మార్గమైన వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మహిళా ఎమ్మెల్యేపై నీచ పదజాలమా

**వైకాపా నేత ప్రసన్న తీరుపై మండిపడ్డ మంత్రి ఆనం**

నెల్లూరు, జూలై8 (నినాదం) : వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఘాటుగా స్పందించారు. సభ్య సమాజం తలదించు కునేలా మహిళ శాసన సభ్యురాలు ప్రశాంతి రెడ్డిపై వైసీపీ నాయకుడు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను అన్నారు. మహిళలపై ఇష్టానుసారంగా మాట్లాడే వైసీపీ నేతల సంస్కృతి తగదు.. ప్రజలు పట్టుమని 11 సీట్లతో బుద్ధి చెప్పినా.. వైసీపీ నేతల వైఖరిలో, భాషలో ఇంకా మార్పు రావడం లేదని విమర్శించారు. వైసీపీ నేతల మాటలు మహిళల ఆత్మగౌరవాన్ని తూట్లు పొడుస్తున్నాయి.. అనడంలో సందేహం లేదన్నారు. మహిళల గౌరవాన్ని తుంచే చింతనను తిప్పి కొట్టాలి.. వైసీపీ నాయకుడు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తప్పవు.. వైసీపీ నాయకత్వం కూడ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు.

# ఘనంగా దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ జయంతి వేడుకలు



**ఖమ్మం, జులై 8 (నినాదం) :** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి 76 జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో స్థిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిన మహోన్నత నాయకుడు దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని ఈ సందర్భంగా ఆయనను గుర్తు చేసుకున్నారు ఈ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలని వారి అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్రాన్ని పరిపాలించినారు అదేవిధం గా ఒకపక్క సంక్షేమాన్ని మరోపక్క రాష్ట్ర అభివృద్ధిని రెండు కళ్ళలో భావించి అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయినారు వైయస్ రాజశేఖ ర్ రెడ్డి పార్టీ కోసం నిరంతరం శ్రమించే ఆయన యువజన కాంగ్రెస్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి దాకా ఎదిగిన విధానం అతని క్రమశిక్షణ నిబద్దత దీనివల్ల ఆయన పెద్ద నాయకుడుగా ఎదిగి రాష్ట్రంలో సుస్థిరమైన పరిపాలన అందించి ప్రజలు మన్ననలు పొందిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఈ సందర్భంగా గుర్తు చేసినారు. మనం అందరం వారు చూపిన బాటలో నడవడమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ నీరజ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, వేజెండ్ల, సాయి కుమార్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, నగర అనుబంధ సంఘ అధ్యక్షులు షేక్ అబ్బాస్ భేగ్,దేవత్ శంకర్ నాయక్, బాణాల లక్ష్మణ్, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు,దుద్దుకూరి వేంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు నాయకులు మిక్కిలినేని నరేంద్ర, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, జాకీర్ హుస్సేన్, లింగాల రవికుమార్, కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, జహీర్ భాయ్, రజ్జీ, గడ్డం వెంకటయ్య, తూములూరి లక్ష్మీ నరసింహారావు, పర్వత శ్రీనివాస్, హరినాథ్, శ్రీనివాస్, నల్లపు శ్రీనివాస్, యూసఫ్, రమణ, ఊరుకొండ చంద్రిక, కొత్తపల్లి పుష్ప, చల్లా ప్రతిభారెడ్డి, బలుసు లక్ష్మీ,అన్నపూర్ణ, సుకన్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## మణుగూరులో...

**మణుగూరు జూలై 8 (నినాదం న్యూస్):** మణుగూరు మండలంలో రేణుక చౌదరి మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఉత్సవాలను జిల్లా కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు గురజాల గోపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దివంగత రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మహిళా కార్యకర్తలు స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఉపాధ్యక్షుడు జిల్లా నాయకుడు గురజాల గోపి మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చేసిన సేవ శిరస్మరణీయంగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించి ఆమె ఆశయ సాధన కోసం నిర్విరామంగా పనిచేసిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆయనకు ఆయనే సాటిని అని అన్నారు. పార్టీలో కార్యకర్తలు అందరిని ఒకే తాటిపై తీసు కొచ్చిన ఘనత వైఎస్ఆర్ నేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ను క్రమశిక్షణలో నడపడంలోఆయన సిద్ధహస్తుడని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీ నుంచి గల్లీ వరకు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పార్టీలోనే ప్రజల్లో పెద్దన్న పాత్ర పోషించారని ఆయన సందర్భంగా పేర్కొన్నారు చాలా విషాదకరమని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అక్షరమైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పూణ్యం సరోజ ఎండి షబానా కోరి శ్యామల సౌజన్య ముస్లిం ఎండి షరీఫ్ మధు బుర్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో ఊర పండుగకు శ్రీకారం



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 8 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరంలో ఊర పండుగ కు మంగళవారం సర్వ సమాజ్ ఆధ్వర్యంలో అంకురార్పణ జరిగింది. ఈనెల 13న నగరంలో గ్రామ దేవతలను కొలిచే ఊర పండగ జరగనుంది. వానకాలంలో ప్రబలే అంటువ్యాధుల నుంచి ప్రజలను కాపాడే గ్రామ దేవతలను కొలిచే సంప్రదాయం నగరంలో దశాబ్దాలుగా కొనసాగుతోంది. ఊరపండుగ ప్రారంభ సూచికగా నగరంలోని గాజులుపేట్ లో బండారు కార్యక్రమం జరిగింది. సర్వ సమాజ్ కన్వీనర్ రామర్తి గంగాధర్, కో కన్వీనర్ ఆదే ప్రవీణ్ ఆధ్వర్యంలో రోడ్డుపై బండారు పోశారు. స్థానిక కుల సంఘాలతో పాటు సర్వ సమాజ్ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

# జిల్లా జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్గా డాక్టర్ కృష్ణ మాలకొండరెడ్డి

### మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్గా కృష్ణమోహన్

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 8 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల అనుబంధ జిల్లా జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ గా డాక్టర్ కృష్ణ మాలకొండ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ క్రిస్టినా జెడ్ చొంగ్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రిన్సిపాల్, జిల్లా జనరల్ ఆస్పత్రులకు నూతన సూపరింటెండెంట్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. హైదరాబాదులోని ఉస్మానియా మెడికల్ కళాశాల కార్డియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ మాలకొండ రెడ్డిని నిజామాబాద్ జీజీహెచ్ సూపరింటెండెంట్ గా నియమించారు. మెడికల్ కళాశాలకు ప్రొఫెసర్ ఇందిరా బదిలీ తర్వాత ఇన్ చార్జి ప్రిన్సిపల్ గా డాక్టర్ శివప్రసాద్ పనిచేస్తున్నారు. ప్రభుత్వం నూతనంగా చేపట్టిన నియామకాల ప్రకారం కొత్త వైద్య అధికారులు నిజామాబాద్ జిల్లాలో పనిచేస్తారా లేక ఇన్ చార్జిల పాలననే కొనసాగుతుందో తేలనుంది.

# గంజాయి పట్టివేత

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 8 (నినాదం న్యూస్) :** ఐదో టౌన్ పరిధిలో నిషేధిత గంజాయి విక్రయిస్తున్న ఒకరిని మంగళవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ గంగాధర్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం నిజామాబాద్ నగరంలోని 80 క్వాటర్స్ కు చెందిన సాలుంకే రత్నదీప్ గంజాయికి అలవాటుపడి అధిక డబ్బుల సంపాదించాలనుకున్నాడు. తెలిసిన వారి దగ్గర గంజాయి కొనుగోలు చేసి నిజామాబాద్ పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు డ్రైవర్స్ కాలనీలో అతన్ని అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో అతని వద్ద 5 ప్యాకెట్ల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని సీజ్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. గంజాయిని ఎవరైనా అమ్మిన లేదా కొన్న లేదా తాగిన వారిపై కేసు లు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అభిమాన ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా నిత్యావసర సరుకులు పంపిణీ

### కాంగ్రెస్ నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరావు...



**దమ్మపేట, జూలై 8 (నినాదం న్యూస్) :** తన అభిమాన నాయకుడు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పుట్టినరోజు సందర్భంగా ఆయన ప్రధాన అనుచరుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు, సేవారత్న అవార్డు గ్రహీత, తెలంగాణ ఉద్యమ నాయకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం జమేదార్ బంజర గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో సుమారు 20 మంది పిల్లలకు భోజనం ప్లేట్లు పంపిణీ చేశారు. అనంతరం గంగులగూడెం గ్రామంలోని యేసు కుమారి అనే మహిళ గత కొంతకాలంగా ఆర్థిక పరిస్థితి బాగోలేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో అట్టి విషయాన్ని పాస్టర్స్ ఫెలోషిప్ వారి ద్వారా తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. తమ అభిమాన నాయకుడు పుట్టినరోజు సందర్భంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్, తంగెళ్ల విశ్వనాద్, మండల ఫెలోషిప్ పాస్టర్లు, మడివి వెంకటేష్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ కుర్సం వెంకటేష్, అంగన్వాడీ సిబ్బంది ఏ రాజ్యలక్ష్మి, కారం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తిచేయాలి

### రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**ఖమ్మం, జూలై 8 (నినాదం) :** నగరంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి మంగళవారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 15వ డివిజన్ లో మునిసిపల్ సాధారణ నిధులు రూ. 23.75 లక్షలతో కాకతీయ హిల్స్ నుండి మెయిన్ రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 24.5 లక్షలతో జీఆర్ఆర్ శ్రీనివాసం నుండి పుట్టకోట బి.టి. రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో సకాలం లో పూర్తి చేయాలని తెలిపారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు పెద్ద ఎత్తున నాటి, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కాలనీలో ఉన్న నీటి సరఫరా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ సైదుబాబు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆటో డ్రైవర్ల బందు పోస్టర్ల ఆవిష్కరణ



**ఖమ్మం, జులై 8 (నినాదం) :** బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సమావేశాన్ని నాయకులు ఎండి వై పాషా అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా జూలై 9 ఆటో డ్రైవర్ల బందు పోస్టర్ లను ఆవిష్కరించారు. అనంతరం ఆటో యూనియన్ జేఏసీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పనిగంటలు 10 గంటలకు తీసుకురావడానికి యూనియన్ జేఏసీ తీవ్రంగా ఖండిస్తూ రేపు ఉదయం జీవో పత్రాలను దహనం చేయాలని పిలుపునిచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న వాగ్దానం 12 వేల రూపాయలు ఇవ్వాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి. జాతీయ కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, రాష్ట్ర వ్యాపిత కార్మిక సంఘాలు జూలై 9 జాతీయ సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఈ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు. 10 సంవత్సరాలు జైలు శిక్ష, ఏడు లక్షల జరిమానా ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్లకు కఠినంగా శిక్ష విధించే భారత న్యాయ సంహిత సెక్షన్ 106(1)(2)ని రద్దు చేయాలి. అలాగే టూవీలర్ ద్వారా నడుస్తున్న రాపిడో ఓలా ఉబర్ లాంటి సంస్థల రద్దు చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నుండి మైస ఆంజనేయులు, మేకల వినోద్, సీఐటీయూ (ఏఐఆర్టిడబ్ల్యూఎఫ్) ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపేందర్, రాందాస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ బాయ్, పేరబోయిన మోహన్రావు, బిఆర్టియు జిల్లా నాయకులు ఎస్ కె సత్తార్, సంఘ వేణు, టియుసిఐ జిల్లా అధ్యక్షులు శ్రీను, నాయకులు లక్ష్మీనారాయణ, టిఎన్టియుసి జిల్లా నాయకులు మీగడ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# టిఎమ్ఎల్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా ఇన్చార్జ్గా గద్దల అప్పారావు నియామకం..



**దమ్మపేట, జూలై 8 (నినాదం న్యూస్):** తెలంగాణ మాదిగ లాయర్స్ ఫెడరేషన్ రాష్ట్ర వ్యవస్థాపకులు, ఉత్సవాల కమిటీ చైర్మన్ తెలంగాణ మాన్యశ్రీ ఇటుక రాజు మాదిగ ఆదేశాల మేరకు మాదిగ లాయర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ గా లాయర్ గద్దల అప్పారావు నియమితులయ్యారు. ఈ క్రమంలో మంగళవారం హైదరాబాదులో నియామక పత్రాన్ని ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మచ్చ పృథ్వీరాజ్ మాదిగ పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**వైరా జూలై 8 (నినాదం) :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని మంగళవారం మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు నిర్వహించారు.వైరా పట్టణ రాజశేఖర్ రెడ్డి అభిమాన సంఘం బాధ్యులు. పర్సా రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులు వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, ఐ ఎన్ టి యు సి వైరా సబ్ డివిజన్ అధ్యక్షులు పర్సా రవి, వైరా పట్టణ నాయకులు ధర్నా రాజశేఖర్, మిట్టపల్లి నాగి, పర్సా పిచ్చయ్య, మోహన్ రెడ్డి, ఇజ్జగాని సత్యం (నిప్పు ), పర్సా శ్రీను, గున్నాల సురేష్, రేచర్ల సత్యం, ధర్నా వెంకటేశ్వర్లు, మిట్టపల్లి సైదులు, దేవళ్ల గోవిందరావు, మోదుగు లక్ష్మయ్య, కర్నాటి హనుమంతురావు, చెరుకూరి కిరణ్, దేవళ్ళ దినేష్, ఎదునూరి శ్రీను (బుజ్జి ), తోటకూర వీరబాబు పిడియాల వినోద్, అన్వర్, పణితి శ్రీను, కొల్లి రమేష్, వంశీ, ఉదయ్, పున్నారావు, సిద్దు, టిల్లు మురళి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ సీనియర్ గుమస్తా పందేటి చెన్నారావు మృతి

### కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : టిడిపి మండల అధ్యక్షుడు ఎండీ వలీ పాషా



**దమ్మపేట, జూలై 8 (నినాదం న్యూస్) :** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ గుమాస్తాగా విధులు నిర్వహిస్తున్న పందేటి చెన్నారావు మంగళవారం ఉదయం మృతి చెందారు. గత 40 సంవత్సరాలుగా పంచాయతీలో గుమస్తాగా విధులు నిర్వహిస్తూ గ్రామపంచాయతీకి ఆయన ఎన్నో సేవలు చేశారు. ఉద్యోగం పర్మినెంట్ అవుతుందని ఎన్నో ఎదురు చూపులు చూశారు. ఆఖరికి ఉద్యోగం పర్మినెంట్ కాకుండానే మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎండి వలీ పాషా ప్రభుత్వాన్ని కోరారు. ఈ క్రమంలో వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అ భగవంతుని ప్రార్థించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకుల ర్యాలీలు



**వైరా జూలై 8 (నినాదం న్యూస్) :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక అయ్యప్ప స్వామి ఆలయ సమీపంలోని భారీ కాన్వాయ్తో వస్తున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే రామదాసు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో హైదరాబాద్ గాంధీభవన్లో జరిగిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేశారు. దాంట్లో ముఖ్య ఉద్దేశం ఏంటంటే ప్రతి జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో మండల కేంద్రాలలో మొత్తం పార్టీ క్యాడర్ను పిలిచి రేపు జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని. సమీక్ష సమావేశాలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని. అదేవిధంగా బడుగు బలహీన వర్గాల ప్రజానీకానికి సంక్షేమ పథకాలు అందించే విధానం గురించి అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధిని గత పది సంవత్సరాల్లో పరిపాలన బిఆర్ఎస్ పార్టీ ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా ధ్వంసం చేసిందో వివరించాలని. రేపు స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ఏఐసిసి మల్లికార్జున ఖర్గే వివరించమని చెప్పడం జరిగింది. దాంట్లో భాగంగానే మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వారు ఖమ్మం జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో తిరిగి సమీక్ష సమావేశాలను నిర్వహిస్తున్నారు. వారు ఈ యొక్క స్థానిక సంస్థల ఎన్నికల శంఖారావంను ప్రారంభించిన తరుణం రేపు ఈ జిల్లా వ్యాప్తంగా అన్ని స్థానిక సంస్థల ఎన్నికలు గెలుపే లక్ష్యంగా మా ఎమ్మెల్యేల సహకారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల వారి సూచన మేరకు పార్టీ బలోపేతం కొరకు మేమంతా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వివరించినారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిసిసి మెంబర్ వడ్డే నారాయణరావు, ఏన్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, అదే జిల్లా విధంగా అనుబంధ సంఘాల అధ్యక్షులు, దొబ్బల సౌజన్య, పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొండయ్య, వెజెండ్ల సాయి, నాయకులు బోళ్ళ గంగారావు, జెర్రిపోతుల అంజని, పమ్మి అశోక్, పణితి శ్రీను, వీరంశెట్టి సీతారాములు, దర్నా రాజశేఖర్, రంగ జనార్ధన్, తెళ్ళూరి వీరయ్య, పెద్దపోలు లక్ష్మయ్య, తోటకూర గోపి, నారపోగు రవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

### పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ సకాలంలో అందజేయాలి

**గుండాల, జులై 8 (నినాదం) :** గుండాల మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు మౌలికవసతులు కల్పించాలని,ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి. ఫీజు దోపిడిని అరికట్టాలనీ, విద్యాసంస్థల్లో స్టేషనరీ అమ్మకాలపై చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక MEOకి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గుండాల మండల కార్యదర్శి వరుణ్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం పున ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్పించడం బాధాకరం అని అన్నారు తక్షణమే పాఠ్యపుస్తకాలు యూనిఫాం విద్యార్థులకు అందజేయాలని డిమాండ్ చేశారు. మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కొన్నిచోట్ల అరకొర వసతులు మాత్రమే ఉన్నాయని సరిపడ గదులు లేక విద్యార్థుల అవస్థలు పడుతున్నారని. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు పిలుపునిస్తామని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తరుణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగారం గ్రామంలో వైద్య శిబిరం



**ఆళ్లపల్లి జూలై 8 నినాదం న్యూస్ :** మండల కేంద్రానికి ఆమడ దూరంలో ఉన్న పెద్ద వెంకటాపురం, సింగారం గ్రామంలో ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది వెళ్లి హెల్త్ క్యాంప్ నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వ్యాధిగ్రస్తులకు మందులు అందజేశారు. తదనంతరం వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నరేష్, ఏఎన్ఎం సుగుణ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకును వ్యతిరేకిస్తూ గంగిరెద్దుకు వినతిపత్రం ఇస్తూ నిరసన



**దమ్మపేట, జూలై 8 (నినాదం న్యూస్) :** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నిర్మిస్తున్న పెట్రోల్ బంకును వ్యతిరేకిస్తూ జరుగుతున్న నిరసనలు మంగళవారానికి తొమ్మిదో రోజుకు చేరింది. పెట్రోల్ బంకు నిర్మాణం నిలిపివేసి బస్టాండ్ కు పూర్వవైభవం తీసుకురావాలని కోరుతూ బస్టాండ్ సాధన కమిటీ వినూత్న రీతిలో గంగ్గిరేద్దుకు వినతిపత్రం ఇచ్చారు. బంకు వద్దు బస్టాండ్ ముద్దు అంటూ నినాదాలు చేశారు. మండల ప్రజల భవిష్యత్ కోసం నిరంతరం పోరాడతామని తెలిపారు. అలుపెరుగనిపోరాటం చేస్తున్న యువతకు వివిధ సంఘాల వారు పార్టీ నాయకులు మద్దతూ తెలుపుతున్నారు.

# మొద్దులగూడెంలో ఎమ్మెల్యే జారె పుట్టినరోజు వేడుకలు

### విద్యార్థులకు నోట్బుక్స్, పెన్నులు పంపిణీ





**దమ్మపేట, జూలై 8 (నినాదం న్యూస్):** అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పుట్టినరోజు పురస్కరించుకొని ముద్దులగూడెం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ప్రాథమిక పాఠశాలలోని సుమారు 40 మంది విద్యార్థిని విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటు పడుతూ అలుపెరుగని బాటసారిగా నిత్యం ప్రజల్లో మమేకమైయే ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పుట్టినరోజు రోజు జరపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అయన చదువుకునే రోజుల్లో ఎంతో కష్టపడి ఉన్నతమైన విద్యను అభ్యసించి ఉపాధ్యాయ ఉద్యోగం సాధించి అనేకమంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దారు. అంతటితో సంతృప్తి చెందకుండా నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయ ఆరంగేట్రం చేసి దాదాపు పది సంవత్సరాల నుండి ప్రజల్లో మమేకమవుతూ ప్రజా శ్రేయస్సు కొరకు నిత్యం ప్రజల పక్షాన నిలబడి ఎన్నో ఇబ్బందులు అవమానాలు సైతం లెక్కచేయకుండా గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజారిటీతో గెలుపొందారని కొనియాడా రు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు, భగవంతుడి ఆశీస్సులు అయనపై ఉండాలని, వందేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాల ని భగవంతుడిని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, దొడ్డా నరేష్, కర్లపూడి బాలు, నిమ్మగడ్డ త్రినాథ్, బొంతు రాజశేఖర్, తంగేళ్ల విశ్వనాథ్, దొడ్డా లక్ష్మణ్ రావు, బొగ్గం యహోషువా తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ముబీన్



**మహాదేవపూర్ జూలై 8,( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా మీర్జా ముబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ ఆవరణలోసీనియర్ పాత్రికేయుడు ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు బన్నోఢ రామారావు ఆధ్వర్యంలో అధ్యక్షునితోపాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు గా జాగిరి అశోక్,వీరగంటి రాజు,ప్రధాన కార్యదర్శిగా అదుప రమేష్, కోశాధికారిగా మజీద్, కార్యవర్గ సభ్యులుగా చికిలేని శ్రీనివాస్, పెన్నపరెడ్డి దేవేందర్ రెడ్డి,కొమ్ము సాకేత్,వీరగంటి శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ముబీన్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల తన సాయి శక్తుల పోరాడుతానన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శశాంక్,సురేష్చవన రాజుల శివకుమార్ , కేదారి ప్రవీణ్,రాజబాబు,సంతోష్, సాగర్ రాజు, గోరంట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ఆర్ జయంతి



**మహాదేవపూర్, జూలై 8 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు కటకం అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల మన్ననలు పొందిన మహా నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పేద ప్రజల సంక్షేమం కోసం ఆరోగ్య శ్రీ పథకం, ఫీజు రియంబర్సమెంట్ లాంటి పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వై ఎస్ ఆర్ కే దక్కుతుందని అన్నారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్ గారు, ఫ్యాక్స్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి గారు, మాజీ ఎంపిపీ బి రాణి బాయి రామారావు. మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్.అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన మాజీ జడ్పిటిసి



**హుజూర్ నగర్, పాలకవీడు జూలై 08 ( నినాదం న్యూస్):** పాలకవీడు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ విషయంలో ఇచ్చిన హామీని పరిశీలించాలని పాలక వీడు మండల మాజీ జడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్ మంగళవారం రెవెన్యూ హౌసింగ్ మరియు ఐఅండ్ పిఆర్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి అభ్యర్థించారు. మార్చి 15, 2024 న హుజూర్ నగర్ నియోజకవర్గం లోని పాలకవీడు మండలం బెట్టే తండా లిఫ్ట్ ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్థానిక ప్రజాప్రతినిధుల అభ్యర్థన మేరకు బెట్టే తండా గ్రామానికి 200 మరియు పాలకవీడు మండలానికి 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేస్తానని ఇచ్చిన హామీని పరిశీలించి వెనుకబడిన మరియు గిరిజన ప్రాంత అభివృద్ధికి సహకరించాలని మంత్రి ఉత్తమ్ సిఫారసు చేసిన లేఖను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అందజేసినట్లు తెలిపారు. స్పందించిన మంత్రి పొంగులేటి త్వరలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్ తెలిపారు.

## తెలంగాణకు కష్టమొస్తే బిఆర్ఎస్ కార్యకర్తలు అండగా నిలుస్తారు!



**హుజూర్ నగర్,నేరేడుచర్ల జూలై 08 (నినాదం న్యూస్):**
స్థానిక నేరేడుచర్ల మండల కేంద్రం నందు బిఆర్ యస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ ఒక పత్రిక రాసిన గబ్బు రాతల పట్ల బిఆర్ యస్ కార్యకర్తలు స్పందిస్తే కేంద్ర మంత్రి బండి సంజయ్ కి వచ్చిన నష్టమేంటో చెప్పాలి అని ఏకంగా బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు రాంచందర్ గారు కూడా నేరుగా అతనికి కి వత్తాసు పలకడం చూస్తుంటే ఈ దొంగ నాటకంలో బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్ కలిసి తెలంగాణకు వ్యతిరేకంగా పావులు కలుపుతున్నాయన్న విషయం ఇట్టే స్పష్టమవుతుంది అని తస్మాత్ జాగ్రత్త తెలంగాణ, మళ్లీ ఆంధ్రోళ్ల చేతిలో తెలంగాణని పెట్టే ప్రక్రియ మొదలైంది. తెలంగాణకు కేవలం బిఆర్ యస్ మాత్రమే శ్రీరామరక్ష అని తెలంగాణ కు కష్టమొస్తే బిఆర్ యస్ కార్యకర్తలు అండగా నిలుస్తారు అని పేర్కొన్నారు.బిఆర్ యస్ యువజన విభాగం నాయకులు పెరుమాళ్ళ సతీష్ కుమార్, జీలకర్ర రామస్వామి, నియోజకవర్గ గిరిజన నాయకులు శ్రీను నాయక్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి
- టిడబ్ల్యూజెఎఫ్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన కొండా



**వరంగల్, జూలై 8 ( నినాదం న్యూస్ ) :** జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన కమిటీ మంగళవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావును తన నివాసం రాంనగర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన జర్నలిస్టులతో కొండా మురళి మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు అవినీతి పెరిగిపోతుందని దానిని అరికట్టేందుకు మీడియా ప్రధాన భూమిక పోషించాలన్నారు. ఈ సందర్భంగా రాజకీయాలు ఏమున్న ప్రజల క్షేమం కోరి జర్నలిస్టులు ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు తట్టి లేపాలని సూచించారు. జర్నలిస్టుల సంక్షేమం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని డబుల్ బెడ్ రూములు విషయంలో త్వరలోనే నిర్ణయం తీసుకొని అందజేస్తామని అన్నారు. జర్నలిస్టులకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఈ సందర్భంగా కొండ మురళి జర్నలిస్టులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు జక్కుల విజయకుమార్ బీఆర్ స్వామి దాస్, ఉపాధ్యక్షుడు వెల్ది రాజేందర్, సహాయ కార్యదర్శి భావాండ్ల పెల్లి కిరణ్ కుమార్, బాధం సురేష్ , ఉపాధ్యక్షుడు స్వామినాథన్ , సీనియర్ జర్నలిస్ట్ సాదిక్ పాష,కోశాధికారి బానోత్ సురేష్, జాతీయ కౌన్సిల్ సభ్యులు బుడిగె మల్లేష్ , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ పాలడుగుల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ప్రక్రియ రెవెన్యూ వ్యవస్థకు వెన్నెముక

### - కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి జూలై 8 (నినాదం న్యూస్):** సర్వే ప్రక్రియ రెవెన్యూ వ్యవస్థకు వెన్నెముకని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గనుల వృత్తి శిక్షణా కేంద్రంలో నిర్వహి స్తున్న లైసెన్స్ సర్వేయర్లు శిక్షణా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో కలెక్టర్ మాట్లాడి, శిక్షణా కార్యక్రమం తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వే విషయంలో సంపూర్ణ అవగాహన అవసరమని, భూ సమస్యల పరిష్కారానికి సర్వే చాలా కీలకమని వివరించారు. సర్వేలో సరిగ్గా మరియు శాస్త్రీయంగా సర్వే చేసి భూమి హద్దులు నిర్ణయించాల్సి ఉంటుందని, అందువల్ల శిక్షణా కార్యక్రమంలో సమగ్రమైన అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. భూ కొలతలు, బౌండరీలు నిర్దేశించడం, భూ వివా దాలు నివారించడంలో సమగ్రమైన సర్వే కీలకమని తెలిపారు. సర్వేలో ప్రతి అంశంపై స్పష్టమైన అవగా హనతో శిక్షణ పొందుతూ, భవిష్యత్తులో పటిష్టమైన సర్వే నిర్వహణకు మీరు ఆధారంగా నిలవాలన్నారు. అభ్యర్థుల సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణ ఎంతో ఉపయోగపడతుందని తెలిపారు. మన జిల్లాలో లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణ కోసం మొత్తం 162 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, మొదటి విడతలో ఎంపిక చేసిన 87 మంది అభ్యర్థులకు మే 26వ తేదీ నుంచి శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలి పారు. శిక్షణా కాలం 50 పని రోజులు ఉంటుం దని, శిక్షణా కాలంలో ఉదయం తరగతులు, సాయంత్రం క్షేత్రస్థాయిలో భూమి కొలతలు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ నెల 28, 29 తేదీలలో ఫీల్డ్ మరియు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్స్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, తహసీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటి ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్లు గంగాధర్, గణేశ్ యాదవ్, రాములు, టెక్నికల్ సిబ్బంది పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

**నిర్మాణంలో ఉన్న హాస్టల్లను పరిశీలించిన కలెక్టర్**

జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీలో నిర్మాణంలో ఉన్న బీసీ బాలురు, బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహ నిర్మాణ పనుల పురోగతిని పంచాయతి రాజ్ ఈఈని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఆలస్యానికి కారణాలు ఏమిటని కలెక్టర్ ప్రశ్నించగా మొత్తం 8 గదుల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కలెక్టర్ గదులను ప్రత్యక్షంగా పరిశీలించి, పనుల నాణ్యత, వేగంపై పలు సూచనలు చేశారు. నిబంధనలకు అనుగుణంగా, వేగంగా పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్య ఇకనైనా పిచ్చి మాటలు మానుకో

### -కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు



**కోదాడ,జూలై 8 (నినాదం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జిగా త్వరలోనే మల్లయ్య యాదవ్ ను పీకేస్తారన్న ఆలోచనతో పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. మంగళ వారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్న మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పట్ల మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేవలం సానుభూతితో 600 ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచి గత ఎన్నికల్లో ప్రజలు 60 వేల ఓట్లతో ఓడించిన ఇంకా సిగ్గు రాలేదని తమ నాయకుల పట్ల అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరి సత్తా ఏమిటో ప్రజలే నిర్ణయిస్తారని ఇకనైనా పిచ్చి మాటలు మానుకోవాలన్నారు. నీ హయాంలో పట్టణంలో ఇల్లు నిర్మించేందుకు ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారో అందరికీ తెలుసునని మట్టి, ఇసుక, గంజాయి మాఫియా వాళ్లతో చేతులు కలిపి కోదాడ నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించింది నిజం కాదా అన్నారు. నిన్ను వద్దనుకొని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు 30 వేల మంది తమ కాంగ్రెస్ పార్టీలో చేరారని ఈసారి కనుక నువ్వు ఎన్నికల్లో పోటీ చేస్తే లక్ష ఓట్లతో ఓడిపోవడం ఖాయమన్నారు.మట్టి కాంట్రాక్టర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తాము పూర్తిగా విసిగిపోయామని మా వద్ద ఎంపీపీ, ఎమ్మెల్యే డబ్బులు వసూలు చేసి కూడా మట్టి తోలకాలు తోలనివ్వలేదని ప్రస్తుత ప్రభుత్వంలో ఎవ్వరికి కూడా ఎక్కడ ఒక్క రూపాయి ఇవ్వకుండా ప్రజలకు తక్కువ ధరకే మట్టిని అందిస్తున్నామన్నారు.పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తావరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, సిహెచ్ శ్రీనివాసరావు, కాంపాటి శ్రీను, శ్రీనివాసరెడ్డి, పాలూరి సత్యనారాయణ, గుండెల సూర్యనారాయణ, సుశీల రాజు, కట్టేబోయిన శ్రీను పాల్గొన్నారు.

## నిరుపేదల గుండెల్లో చిరస్మరణీయుడు వైయస్ఆర్



**నర్సంపేట, జూలై 8(నినాదం న్యూస్):** నిరుపేద గుండెల్లో చిరస్మరణీయుడు,అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి చిరస్థాయిగా పేద ప్రజల గుండెల్లో వైయస్సార్ గారు నిలిచారని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగాళవారం జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్ వై ఎస్ ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాదయాత్ర చేసి రాష్ట్ర ప్రజల సమస్యలను తెలుసుకొనడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమమే నిదానంగా ప్రభుత్వం నడవాలని ఎన్నో పథకాలు, ఆరోగ్యశ్రీ, 108, 104, ఫీజ్ రియింబర్స్ మెంట్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇల్లు, పావలా వడ్డీకే రుణాలు, వడ్డీ లేని రుణాలు, జలయజ్ఞంతో సహా ఎన్నో గొప్ప పథకాలను తీసుకువచ్చి పథకాల అమల్లో దేశానికి ఆదర్శంగా నిలిచాడన్నారు. వైఎస్ఆర్ పాదయాత్రతో 2004, 2009, వరుసగా రెండు సార్లు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చిన గొప్ప నేత దిగంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ములుకల సాంబయ్య, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మాబాయి, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శులు నూనె పద్మ, తక్కళ్ళపెల్లి ఉమా, పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు చిప్ప నాగ, నాడెం నాగేశ్వర్లు, మాజీ వార్డు మెంబర్లు పేరం బాబు రావు, కొయ్యడి సంపత్ గౌడ్, గండి గిరి గౌడ్, 1వ వార్డు ఇంచార్జ్ లక్కార్సు రమేష్, 9వ వార్డు ఇంచార్జ్ పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, 23వ వార్డు అధ్యక్షులు పెద్దపల్లి శ్రీనివాస్, 24వ వార్డు అధ్యక్షులు కోల చరణ్ గౌడ్, పట్టణ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గద్ద జ్యోతి, పట్టణ మహిళా కాంగ్రెస్ సహాయ కార్యదర్శి దేశీ లక్ష్మీ, బైరి మురళి, దండెం రతన్ కుమార్, ఖాజాబీ, వెల్పుల శ్రీలత, పట్టణ అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్, నాగెల్లి సారంగం గౌడ్, పట్టణ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దేశి సాయి పటేల్, సామల ప్రశాంత్, వరంగంటి సాయి విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వ్యక్తులను ఓటరుగా నమోదు చేయాలి

### -సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్



**నల్లగొండ ప్రతినిధి జులై 8(నినాదం న్యూస్) :** అర్హులైన వ్యక్తులందరి ఓటరు లాగా నమోదు చేయాలి సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ అన్నారు మంగళవారం మిర్యాలగూడ పట్టణ మరియు మండల పరిధిలోని ఓటర్ల నమోదు మార్పులు, చేర్పులు, తదితర విషయాలపై ఈరోజు బూత్ లెవెల్ ఆఫీసర్స్, బూత్ లెవెల్ సూపర్వైజర్స్ కు జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమం Sub-Collctor కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని అధికరణ 324, 325, 326 ప్రకారము మరియు ఎన్నికల సంఘ నియమావళిని అనుసరించి 01/07/2025 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని. అర్హత కలిగిన ఏ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయకుండా ఉండడం అనేది రాజ్యాంగ విరుద్ధమని అందుకే జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి %దీూా% లకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందని, ప్రతి %దీూా% మీ ప్రాంతంలో ఉన్న అన్ని విషయాలపై సమగ్రమైనటువంటి అవగాహన కలిగి ఉండి ఫామ్ 6,7,8 లకు సంబంధించిన ఓటర్ల నమోదు పై అవగాహన ఏర్పరచుకొని క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తప్పులు లేని, పరిపూర్ణమైన ఓటర్ల జాబితాను నమోదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శర్మ ఎన్నికల నాయబ్ తహసీల్దార్ ప్రవీణ్ జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ గుడిపాటి కోటయ్య, పోలెబోయిన జనార్ధన్, అంబటి శ్రీను, గోవర్ధన్ రెడ్డి ,సైదిరెడ్డి, ఉస్మాన్ తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది సత్యనారాయణ, రామకృష్ణ, రవీందర్ రెడ్డి సూపర్వైజర్లు, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెకు సంఘీబావ ర్యాలీ

### -నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేయాలి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి జయశంకర్ విగ్రహం వరకు దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెకు సంఘీభావంగా ర్యాలీని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 50 కోట్ల మంది కార్మికుల హక్కులను కాలరాచే నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడానికి వేగవంతం చేస్తున్న తరుణంలో వాటి రద్దును డిమాండ్ చేస్తూ జరిగే సమ్మెలో ఉపాధ్యాయ ఉద్యోగుల కార్మికుల కర్షకుల ఐక్యతగా మద్దతు తెలుపుతున్నట్లు కమిటి నాయకులు తెలిపారు. బ్రిటిష్ హాయంలో పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ 1926 చట్టం, కనీస వేతనాల చట్టం 1947, సామాజిక భద్రతా చట్టము వగైరా చట్టాలను రద్దు చేయడానికి, ఇదే సమయంలో ఆదాని అంబానీ లాంటి పెట్టుబడుదారులకు మద్దతుగా ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఆరోపించారు. ఇలాంటి తరుణంలో 50 కోట్ల మంది కార్మికుల జీవితాలు ప్రమాదంలోకి నెట్టబతుతాయని, ఈ నాలుగు లేబర్ కోడ్‌లలో పొందపరచిన చట్టాలను, హక్కులను కాపాడుకోవాలంటే పోరాటాలు తప్ప వేరే మార్గం లేదన్నారు. దేశంలో ఎమర్జెన్సీని తలపించే అనేక రకాల అప్రజాస్వామిక విధానాలను కొనసాగిస్తూ మొత్తం పబ్లిక్ రంగాన్ని లేకుండా చేసి ప్రైవేటీకరణ చేసే దిశలో కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. దేశవ్యాప్తంగా ఒక కార్మిక సంఘాలే కాకుండా కార్మికులు కర్షకులు ఉద్యోగులు ఉపాధ్యాయులతో పాటు సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఒక్కతాటిపైకి వచ్చి నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేసేంతవరకు పోరాడాలని వారు పిలుపునిచ్చారు.టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సేవా నాయక్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ అశోక్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె కుమారస్వామి, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ తిరుపతి, ఏఐఎఫ్యూ జిల్లా బాధ్యులు చంద్రగిరి శంకర్, ఎం ఈ ఎఫ్ జాతీయ నాయకులు మొలుగూరి మొగిలయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా బాధ్యులు పి కిరణ్,మీరన్న ప్రభాకర్ పాల్గొన్నారు

## గిరిజన తండాలో తొలిపూజలు అందుకున్న శీతల భవాని

**హుజూర్ నగర్, గరిడేపల్లి, జూలై 08 (నినాదం న్యూస్):**
గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న గారకుంట తండా గ్రామంలో మంగళవారం నాడు ఏడుగురు దేవతా మూర్తులుగా అవతారం ఎత్తి గిరిజన తండాలలో తొలి పూజలు అందుకున్న శీతల భవాని అమ్మవారీ పండుగ మంగళవారం నాడు గిరిజనులు అంగరంగ వైభవంగా నిర్వహించారు గిరిజన పెద్దలు గ్రామ నాయకులు యువకులు మహిళలు మొలకలు ఎత్తుకొని అందరూ కలిసి గ్రామంలో ఊరేగింపు నిర్వహించి శీతల భవాని అమ్మవారి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు



ఆషాడ మాసం చాందిని రాత్ లో నిర్వహించుచున్న తొలి పండగ గ్రామంలో

పాడిపంట మంచిగా పండాలని పశు సంపద విద్యా వ్యాపారం చల్లగా ఉండాలని అమ్మవారి దగ్గర ముక్కు నిర్వహించి తొలి బోనం సమర్పించి గుగ్గిళ్ళు నైవేద్య పాలు పండ్లు ఎండుమిర్చి ఉల్లిగడ్డ పొట్టేలు నెత్తురుతో అమ్మవారికి ముక్కు చెల్లించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుగులోతు వెంకట్రామ నాయక్, బానోతు సైదా నాయక్, రమేష్ నాయక్, నరేందర్ నాయక్, నాగు నాయక్, సందీప్ నాయక్, జయరాం నాయక్, రామకోటి నాయక్, జలంధర్, సుక్కో, బాలకృష్ణ, నాగేశ్వరావు, నట్టు జయత్రామ్, తదితరులు గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## రాజకీయ ఉనికి కోసమే మల్లయ్య యాదవ్ విమర్శలు

- అభివృద్ధి చేస్తున్న ఉత్తమ్ దంపతులపై అసత్య ఆరోపణలు
- నీ హయాంలో జరిగిన అవినీతి ప్రజలు ఇంకా మర్చిపోలేదు
- మల్ల యాదవ్ చౌకబారు విమర్శలు మానుకో... లేకుంటే తగిన బుద్ధి చెబుతాం
మండలాధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్



**కోదాడ(అనంతగిరి),జూలై 8(నినాదం న్యూస్):** తన రాజకీయ ఉనికి కోసమే మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ఉత్తమ్ దంపతులపై అసత్య ఆరోపణలను చేస్తున్నారని మల్లయ్య యాదవ్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. మల్లయ్య యాదవ్ సోమవారం విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పై చేసిన ఆరోపణలను ఖండిస్తూ మంగళవారం అనంతగిరి మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి నాయకులు మాట్లాడుతూ....కేవలం సానుభూతితో 600 ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచి గత ఎన్నికల్లో ప్రజలు 60 వేల ఓట్లతో ఓడించిన ఇంకా సిగ్గు రాలేదని తమ నాయకుల పట్ల అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరి సత్తా ఏమిటో ప్రజలే నిర్ణయిస్తారని ఇకనైనా పిచ్చి మాటలు మానుకోవాలన్నారు. నీ హయాంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఇల్లు నిర్మించేందుకు ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారో అందరికీ తెలుసునని మట్టి, ఇసుక, గంజాయి మాఫియా వాళ్లతో చేతులు కలిపి కోదాడ నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించింది నిజం కాదా అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఎవ్వరికి కూడా ఎక్కడ ఒక్క రూపాయి ఇవ్వకుండా ప్రజలకు తక్కువ ధరకే మట్టిని అందిస్తున్నామన్నారు. సమావేశం ప్రారంభానికి మొదటగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్ గుర్రం వెంకటరెడ్డి,దేగ కొండయ్య,మాజీ సర్పంచ్ లు వేనేపల్లి వెంకటేశ్వరరావు,లింగా రాఘవరెడ్డి,ఉపాధ్యక్షులు కృష్ణా నాయక్,గ్రామ శాఖ అధ్యక్షులు జ్ఞానేందర్ రెడ్డి,సింగారెడ్డి కిరణ్ రెడ్డి,మట్టపల్లి రామకోటయ్య, కనగల వీరయ్య,నకిరేకంటి సత్యానందం, గొట్టెముక్కల బాబురావు,ఏటుకూరి రమేష్, రాఘవరెడ్డి,హనుమంతు వెంకటేశ్వర్లు, అంతయ్య,నాగేందర్ రెడ్డి,సూర్యం,ఈదుల కృష్ణయ్య,శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## భూటారం ముంపు ప్రజలకు స్థలాల కేటాయింపునకు చర్యలు

- ఎక్కెలా గ్రామంలో ప్రభుత్వ భూమి పరిశీలన
- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**ములుగు ప్రతినిధి, (నినాదం):**
గోదావరి నది ప్రవాహ ప్రాంతం భూటారం ముంపు ప్రాంత గ్రామస్తులకు నివాస స్థలం కేటాయించుటకు స్థల పరిశీలన చేసి పూర్తి నివేదిక సమర్పించాలని సంబంధిత తహసిల్దార్ ను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి తో కలిసి ఎక్కెల గ్రామంలో ప్రభుత్వ భూమిని ఆయన పరిశీలించారు.



అనంతరం మండల కేంద్రంలో ఫారెస్ట్ గెస్ట్ హౌస్ సమీపంలో ఉన్న ఫారెస్ట్ నర్సరీ ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఏటూరు నాగారంలో వెజ్ నాన్వెజ్ మార్కెట్ ఏర్పాటు కొరకు ల్యాండ్ సర్వే చేసి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. అలాగే జిల్లా కలెక్టర్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్ తో కలిసి చిన్నబోయినపల్లి సర్వే నెంబర్ 98 అటవీ భూ సాగుదారులకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఇవ్వడానికి వీలు లేనందున అటవి సంరక్షణ సమితి ఏర్పాటు వలన కలుగు లాభాలను 70 మంది రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగదీశ్వర్, ఎంపిఓ, ఆర్ఐ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**చింతపల్లి, జూలై 8 (నినాదం న్యూస్):**
స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో మంగళవారం వైయస్సార్ వీరాభిమాని పానుగంటి రాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఆదర్శ వృద్ధాశ్రమంలో పండ్లు, బ్రెడ్, బిస్కెట్ ప్యాకెట్లను వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొప్పుల శ్రీను, గూడెల్లి కోటేష్, గజ్జల మల్లారెడ్డి, గునుకుల నరేష్, కొప్పుల నరేష్, కొప్పుల శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## సందడిగా సీత్లా పండుగ



**నూతనకల్ జులై 8 (నినాదం న్యూస్):**
గిరిజనులైన లంబాడీలు (బంజారాలు) ఎంతో పవిత్రతో జరుపుకొనే పండుగ సీత్లా పండుగ మండలంలోని గిరిజన ఉమ్మడి సోమ్లతండా, మల్లన్న గుడి, మాచనపల్లి, కొత్త తండాలు, అంగరంగ వైభవంగా జరుపుకున్నాయి. తండా గిరిజన పెద్దలు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మంగళవారం ఆషాడం (పెద్ద పుశాల)లో సీత్లా పండుగను జరుపుకోవడం ఆనవాయితీ తండాల సరిహద్దులో పొలిమేర కూడలి వద్ద సీత్లా భవాని ప్రతిష్టిస్తాం పురుషులు డప్పు వాయిద్యాలు వాయిస్తూ కోళ్లు మేకలతో మహిళలు బోనాలు ఎత్తుకొని నృత్యాలు చేసుకుంటూ అమ్మవారు ఉన్న ప్రదేశానికి వస్తారన్నారు. మేమంతా కలిసి ఆట,పాటలతో ప్రత్యేక పూజలు చేస్తామన్నారు. అమ్మవారికి నైవేద్యంగా గుగ్గిళ్ళు లాప్సి పాయాసం సమర్పిస్తామని కోళ్లు, మేకలను బలిఇచ్చి వాటి పైనుంచి పశు వులను దాటిస్తామన్నారు. ఈనాటి కార్యక్రమంలో మన్య, మదారు, ఖీమా,సజ్జన్,శంకర్, లీమా, చంటీ చౌహన్,శ్రీను, కృష్ణ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మహాదేవపూర్. జులై 7(నినాదం న్యూస్):**
మహాదేవపూర్. సూరారం. కాళేశ్వరం. పెద్దంపేట విద్యుత్ సబ్ స్టేషన్ ల పరిధిలోని విద్యుత్ వినియోగ గ్రామాల కు మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుం దని విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కే వి 33లైన్ ల మరమ్మత్తు దృష్ట్యా మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాన్న 12గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

# సర్టిఫికెట్ల జారీలో జాప్యం వద్దు





## • తహసీల్దార్ల సమావేశంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్‌గిరి, జులై8,(నినాదం న్యూస్):** ఆన్‌లైన్ ద్వారా భూభారతి లో వచ్చిన దరఖాస్తులను, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి మేడ్చల్ తహసీల్దారును ఆదేశించారు. మంగళవారం మేడ్చల్ ఎంఆర్ఓ కార్యాలయంలో భూభారతి, రెవెన్యూ సదుస్సులు, మీ సేవా సర్టిఫికెట్ల జారీ వంటి అంశాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ రెవెన్యూ సదుస్సులలో తీసుకున్న దరఖాస్తులు, ఆన్ లైన్ ద్వారా భూభారతిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, అందులో ఎన్ని పరిష్కరించారని ఎంఆర్ఓను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా త్వరితగతిన పరిష్కరించాలని, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో అవసరమైతే క్షేత్రస్థాయి పర్యవేక్షణ నిర్వహించాలని అదనపు కలెక్టరు సూచించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యల గురించి ఎంఆర్ఓ ను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మీ సేవ ద్వారా జారీ చేసే సర్టిఫికెట్ల గురించి ఆరా తీస్తూ, సర్టిఫికెట్ల జారీలో జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తించి ధృవీకరణలు జారీ చేయాలన్నారు. కార్యాలయ ఫైళ్లను అదనపు కలెక్టరు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎంఆర్ఓ భూపాల్, ఎంఆర్ఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**నాచారం, జులై 8 (నినాదం న్యూస్) :** మల్లాపూర్ డివిజన్ సింగం చెరువు తండాకు ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాల మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా మల్లాపూర్ డివిజన్ ఎస్టి సెల్ అధ్యక్షులు హజ్మీరా మహేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ కృతజ్ఞతా కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డికి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి, వి ఎస్.ప్రకాష్ రెడ్డి, వి.శ్రీనివాస్, సునీల్, సంతోష్ రెడ్డి, జూపల్లి రాజేష్, తండా అసోసియేషన్ సభ్యులు బాలు నాయక్, నరేష్ నాయక్, దాము నాయక్, జీతూ నాయక్, వినోద్ నాయక్, శేఖర్ నాయక్, పవన్ నాయక్, వెంకట్ నాయక్, లింగ నాయక్, సాగర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి

## • పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి

**కుత్బుల్లాపూర్, జులై 8 (నినాదం న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కట్టింగ్ చేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, కార్పొరేషన్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఐఎన్‌టియుసి, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజలు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి



**మహేశ్వరం, జులై 8 (నినాదం న్యూస్):** నేటి ఆధునిక ప్రపంచంలో దూరా లోచనల కు దూరంగా ఉండి నిత్య జీవితంలో ఆధ్యాత్మికతను అలవర్చుకొా ని భగవంతునికి చేరువ కావాలని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దుదూ చౌహాన్, టిపీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, రెడ్డినాయక్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం పరిధిలోని డాకు మహారాజ్ ప్రతి సంవత్సరం లాగానే జూలై నెలలో ప్రత్యేక పూజలు, నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దాతల సహకారంతోనే స్వామివారి ఆలయం దిన దిన అభివృద్ధి చెందాలన్నారు. నేటి సమాజంలో ఆధ్యాత్మికతకు చేరువ కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆలయ అభివృద్ధి స్వామివారికి భక్తులకు చేరువ చేయడానికి భక్తి పరమైన కార్యక్రమాలతో పాటు ప్రత్యేకపూజలు నిర్వహించేందుకు సహకారాలు అందజేయడం గొప్ప విషయమన్నారు. ప్రజలందరూ భక్తిని అలవర్చుకొని ప్రశాంతమైన జీవితాన్ని గడిపేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. డాకుమారాజ్, భక్తులు స్వామివారి కృపతో చేరువ కావాలని కోరారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులందరూ సామాజిక సేవతో ప్రశాంతత లభిస్తుందన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ దినదిన అభివృద్ధి కావాలని సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని స్వామివారికి, మొక్కులు తీర్చుకున్నారు. ప్రశాంతత వాతావరణంలో భక్తులు స్వామివారి దర్శనం ప్రతి బాధ్యతగా జాతర సాగుతుందన్నారు. భక్తులందరూ అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాల్లో స్వామివారికి ఆశీర్వాదాలు తీసుకోవాలన్నారు. నిత్యం పూజా కార్యక్రమాలు పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిత్యం జరుగుచున్నవియన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు భక్తులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

## • వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జులై 8 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ డా.వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి షాపూర్ నగర్ చౌరస్తా వరకు కాలినడకన దివంగత మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి సుపరిపాలన,అభివృద్ధి,రాజనీతిగ్నమైన ఆలోచనలు ఎప్పటికి మర్చిపోలేనివన్నారు.వై ఎస్ ఆర్ వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాల అభివృద్ధికి పావలా వడ్డీకే రుణాలు అందించారని గుర్తుచేశారు. ప్రజలకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఆరోగ్య శ్రీ, 108,104 రోగులను సకాలంలో ఆసుపత్రికి చేర్చుటకు అవసరమైన వాహనాలను సమకూర్చడం, విద్యార్థుల భవిషత్తు దృష్ట్యా ఫిజు రియంబర్స్మెంట్ పథకం ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ సంఘాల నాయకురాలు, యువజన సంఘాల నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

## • ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, జులై 8 (నినాదం న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారంమచ్చ బొల్లారం డివిజన్లోని బేడ బుడగ జంగాల బస్తీ, బటన్ గూడ, మధుర నగర్, మంగళ్ బస్తి లలో జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక బస్తీ,కాలనీవాసులు,బిఆర్ఎస్ నాయకులతో కలిసి పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకొన్న మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బేడ బుడగ జంగాల బస్తీలో నాలాలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలని, వీధి దీపాలు వేయించాలని, నిరుపయోగంగా ఉన్న పబ్లిక్ టాయిలెట్ ను తొలగించాలని, అమ్మవారి దేవాలయానికి ఆర్థిక సహాయం అందజేస్తానని తెలిపారు.మధుర నగర్ కాలనీలో డ్రైనేజీ ఓవర్ ఫ్లో వల్ల లోతట్టు ప్రదేశాల్లో రోడ్లపై వర్షపు నీరు, డ్రైనేజీ చేరుకుంటుందని దీనికి స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మించాలని, పార్కును అభివృద్ధి పరచాలని , త్రాగునీరు సమస్య పరిష్కరించాలని, స్థానికులు కోరగా వెంటనే సంబంధిత అధికారులకు సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.మంగళ బస్తిలో సీసీ రోడ్డు వేయించాలని బోర్వెల్ రిపేర్ చేయించాలని, సీసీ రోడ్లు వేయించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్,జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం డి ఈ రఘు, ఏఈ రవళి, జలమండలి మేనేజర్ సృజయ్ ,వర్క్ ఇన్స్పెక్టర్ అఫ్రోజ్ , బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, పవన్, మహేష్ ,కార్తిక్, జయ పాల్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, దేవేందర్, వెంకటేష్, సతీష్, రాజేష్, స్థానిక కాలనీవాసులు అశోక్, కార్తీక్, పవన్, మధు, నాగేశ్వరరావు, ప్రదీప్ రత్నకుమారి,నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



**జవహర్‌నగర్, జులై 8 (నినాదం న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్యశ్రీ అనే మహోత్తర పథకాన్ని శ్రీకారం చుట్టి పేదలందరి హృదయాల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్న గొప్ప నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఓయూ జేఏసీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ చౌరస్తా లో మంగళవారం జవహర్ నగర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, భారత దేశంలోనే మొట్టమొదట ఆరోగ్యశ్రీని 108, 104, ఫీజు రియంబర్స్మెంట్ అంటే టక్కున గుర్తొచ్చే పేరు మన వైయస్ రాజశేఖర్ రెడ్డి యే అని కొనియాడారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, పావలా వడ్డీకే రుణాలు, జలయజ్ఞం, లాంటి ఎన్నో మహోత్తర పథకాలను ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిన గొప్ప నేత వైయస్సార్ అని కొనియాడారు. తన పాదయాత్రతో 2004లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ని అధికారంలోకి తెచ్చి పథకాల అమలులో 2009లో రెండవసారి ముఖ్యమంత్రి అయిన ఘనత వైయస్ కే దక్కుతుందని తెలిపారు . తన 31 ఏళ్ల రాజకీయ జీవితంలో ఓటమి లేకుండా ఆరు సారు ఎమ్మెల్యేగా నాలుగుసార్లు ఎంపీగా గెలిచిన మహా గొప్ప నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు. కాంగ్రెస్ గెలుపు కోసం మండువేసవిలో 1460 కిలోమీటర్లు సాగిన పాదయాత్ర వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ప్రచారం అతని విజయానికి బాటలు పరిచిందని 2004 ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గం నుంచి ఏకంగా 40 వేల పైచిలుకు మెజారిటీతో విజయం సాధించడమే కాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు పొందడంలో ముఖ్యమంత్రి పీఠం వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కిందని, అంతటి గొప్ప నేత సెప్టెంబర్ 29న చిత్తూరు జిల్లాలో రచ్చబండ కార్యక్రమానికి హాజరవడానికి వెళ్తూ నల్లమల అడవుల్లో హెలికాప్టర్ ప్రమాదానికి గురై దుర్మరణం పాలవడం విషాద కర ఘటన అన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ ఓబీసీ సెల్ అధ్యక్షులు పసుపులేటి వీర భాస్కరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవేందర్ రెడ్డి, కే. సత్యనారాయణ, కోల నాగరాజు, రేగటి సురేష్, వాసంశెట్టి శ్రీనివాస్ గౌడ్ ,డి. యాదగిరి, సీనియర్ నాయకులు దామల ప్రభాకర్ ,సారంగపాణి, కావలి నరసింహులు, కృష్ణ గౌడ్, తోట భాస్కర్ ,వెంకటేష్, జాయింట్ సెక్రెటరీ వెంకటేష్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మరో ఆధార్ సెంటర్ ఓపెన్ చేయాలి




## • తహసీల్దార్‌తో అఖిలపక్ష నాయకులు

**కొడంగల్, జులై 08 (నినాదం న్యూస్):** కొడంగల్ పట్టణ కేంద్రంలో మరో ఆధార్ సెంటర్ ఓపెన్ చేయాలని మంగళవారం తహసీల్దార్ విజయ్ కుమార్‌కు అఖిలపక్ష నాయకులు వినతిపత్రం అందజేశారు. కొడంగల్ పట్టణ కేంద్రంలో ఒక్క ఆధార్ సెంటర్ ఉండడంతో ఆధార్ సెంటర్‌కు వస్తున్న ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. కావున విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, మరొక్క ఆధార్ సెంటర్ ఓపెన్ చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో క్రిష్ణ యాదవ్, రమేష్ బాబు, అసిఫ్ ఖాన్,శేఖర్, శంకర్ నాయక్, బషీర్,ఎండి నవాజ్, గుల్షన్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌కు నివాళులర్పించిన బొంతు శ్రీదేవి



**నాచారం, జులై 8 (నినాదం న్యూస్):** చర్లపల్లి డివిజన్ లోని భరత్ నగర్‌లో వై.ఎస్. రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వైఎస్సార్ ప్రజల పాలనకు సజీవ ప్రతీక, రైతు బిడ్డలకు ధైర్యదాయక నేత, నిరుపేదల ఆశాజ్యోతి. ఆరోగ్యశ్రీ, 108 వంటి ప్రజాహిత పథకాలతో అనేకమందికి జీవనోపాధి కలిగించిన మహానాయకుడు ఆయన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయి అని అన్నారు.

# శాకంబరీ దేవి పూజలో పాల్గొన్న కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, జూలై 8 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగదిరిగుట్ట ఆర్యవైశ్య సోదరులు ఆర్యవైశ్య సంఘం లో నిర్వహించిన శాకంబరి పూజా కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు పార్సి ప్రకాష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి తేరాల శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి అన్నయ్య గుప్త, రేగురి ప్రవీణ్ , రమేష్ గుప్తా, వాస శ్రీనివాసులు, విజయ్ కుమార్, ఆకుల ప్రభాకర్ గుప్త, జగదీష్ గుప్తా, శేఖర్ గుప్తా, ఉపేందర్ బిరెల్లి చంద్రశేకర్ గుప్త తదితర నాయకులు పాల్గొన్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డికి నివాళులర్పించిన పరమేశ్వర్ రెడ్డి



**నాచారం, జులై 8 (నినాదం న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా నాచారం చౌరస్తాలో వి.ఎస్ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పూలమాలవేసి కేక్ కట్ చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్, మహిపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, జి.క్రిష్టా రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, సాయి, సుధాకర్ రెడ్డి, రఘు, సునీల్ రెడ్డి, రమేష్ గౌడ్, ప్రేమ్ కుమార్, శ్రీనివాస్, సేవాదల్ వెంకటేష్, క్రుపాకర్, రేవంత్, ఫిరోజ్, ప్రవీణ్ గౌడ్, జపాత్, నూతనగంటి రాజు, బాలు, సుజాత, విజయ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెకు బహుజన వామపక్ష కార్మిక సంఘాల మద్దతు



**జవహర్‌నగర్, జులై 8 (నినాదం న్యూస్):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు, జూలై-9, బుధవారం రోజు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ భాగస్వామ్య సంఘాలు తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నాయని మంగళవారం రోజు పంపిన ఒక సంయుక్త పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ మే-20 న జరగాల్సిన సమ్మె, పహల్గామ్ ఉగ్రదాడి కారణంగా జూలై-9 కి వాయిదా వేసిన విషయాన్ని గుర్తుచేశారు. బుధవారం రోజు జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు, ఉద్యోగస్తులు, ఇతర శ్రామిక ప్రజలు, బుద్ధిజీవులు ఎక్కడికక్కడ స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని షేక్ షావలి (ఐ.ఎఫ్.టి.యు.), వై.మల్లేష్ (ఏ.ఐ.ఎఫ్.టి.యు), చర్చల చంద్రన్న ప్రసాద్, సాయిలు (టి.బి.ఎన్.సి.కె.యు), ఎస్.ప్రభాకర్ (కె.హెచ్. పి.ఎస్) తదితర నేతలు తెలియజేశారు. బీజేపీ మతతత్వ కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం సంఘటిత మవ్వాలని, కార్పొరేట్లకు కట్టు బానిసలను చేసే నాలుగు లేబర్ కోడ్ల రద్దు కొరకు ఉద్యమించాలాని కోరారు. పారిశ్రామిక సంబంధాలు, వేతనాలు, సామాజిక భద్రత, వృత్తిపరమైన భద్రత ఆరోగ్య, పని పరిస్థితులు అనే నాలుగు లేబర్ కోడ్ల ద్వారా ఉద్యోగ, భద్రత పరమైన కార్మిక హక్కులు ప్రమాదంలో పడ్డాయని పేర్కొన్నారు. తద్వారా కార్పొరేట్లకు ఊడిగం చేసే బీజేపీ మనువాద కుట్ర పూరితమైన కార్మిక వ్యతిరేక కోడ్లను దృఢంగా తిరస్కరించేలా సమ్మె ద్వారా తమ సంఘటిత శక్తిని చాటి చెప్పాలని కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. ప్రజల అవసరాలు, దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చట్టాలు చేయాల్సిన పాలకులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. 1991 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమలుచేసిన నూతన ఆర్థిక, పారిశ్రామిక, సరళీకృత విధానాలు దేశాన్ని, దేశ ప్రజలను తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేశాయని, కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపి ప్రభుత్వం అవేవిధానాలను ప్రపంచీకరణ, ప్రవేటీకరణ, కాషాయికరణలతో అవేవిధానాలను మరింత దూకుడుగా నేటికి కొనసాగిస్తున్నదని ఆరోపించారు. తద్వారా దేశం అప్పుల ఊబిలోకి నెట్టబడి ఆర్థిక, రాజకీయ సంక్షోభానికి గురై కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. నేడు దేశ ప్రజలు అప్పులు, ఆత్మహత్యలు, అర్థాకలి, పస్తులతో తల్లడిల్లడానికి బీజేపీ ప్రభుత్వం అనుసరించిన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలే ప్రధాన కారణమన్నారు . వ్యవసాయ, కార్మక వ్యతిరేక చట్టాల వలన నేడు అన్నిరంగాలు ఎన్నడూ లేని విధంగా తీవ్ర సంక్షోభానికి గురౌతున్న క్రమంలో వీటి నుండి ప్రజల దృష్టిని మళ్ళించేందుకు మెజారిటీ రాజకీయ విధానాలతో కేంద్రం ద్వంద విధానాలతో నాటకమాడుతుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ల మార్చి, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, స్కీమ్స్ వర్కర్ల క్రమబద్ధీకరణ, కనీస నెలకు వేతనం 26 వేలు, 8 గంటల పనివిధానం, ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణ, సమాన పనికి సమాన వేతనం, సంఘటిత, అసంఘటిత రంగాలకు చెందిన కార్మికులకుఉద్యోగ భద్రత, పిఎఫ్, ఇ.ఎస్.ఐ, పెన్షన్ తదితర చట్టాల అమలు, , అడవిని, పర్యావరణాన్ని పరిరక్షిస్తున్న ఆదివాసి ప్రజల జీవన మనుగడను దృష్టిలో పెట్టుకొని శాంతి చర్చలు జరపాలని, జాతీయ కార్మిక సంఘాల ప్రజాస్వామిక, న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని బహుజన వామపక్ష కార్మిక సంఘాలకు చెందిన నేతలు డిమాండ్ చేశారు.

# కొర్రెములలో తాటిచెట్లు నరికివేత

## • ఆందోళన చేపట్టిన గీత కార్మికులు
## • మద్దతుగా ధర్నాలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్



**మేడ్చల్ మల్కాజిగిరి, జులై8, (నినాదం న్యూస్):** బెల్ట్ షాపులు వచ్చిన తరువాత కల్లుగీత కార్మికుల జీవనాధారం ధ్వంసం అయ్యింది. రియల్ ఎస్టేట్ తో చెట్లు పోయి ఇంకా దెబ్బతింటుంది. భూమి నీదే కావచ్చు కానీ చెట్టు గీత కార్మికుడి హక్కు. ప్రభుత్వం వాల్టా చట్టం తెచ్చింది. ఏ చెట్టు కొట్టాలన్నా అనుమతులు తీసుకోవాలి. అన్నం పెట్టే చెట్టును కొట్టివేయడం బ్రతుకుకు సంబంధించిన విషయం అని మర్చిపోవద్దని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. ఘట్కేసర్ కొర్రెముల లో రీయల్ వ్యాపారులు తాటి చెట్లు నరికి వేస్తుండటంతో గీత కార్మికులు ఆందోళన చేపట్టారు. మంగళ వారం జరిగిన ధర్నా కార్యక్రమంలో ఎంపీ ఈటెల పాల్గొన్నారు. కలెక్టర్ తో మాట్లాడతా.. ఎన్ని చెట్లు కొట్టారో అన్ని పక్కన ఉన్న భూమిలో కేటాయించాలని కోరుతామని చెప్పారు. పెద్దపెద్ద వాళ్లకు హైదరాబాద్ చుట్టూ ఉన్న భూములు కామధేనువు లెక్క ఆదాయాన్ని కట్టబెట్టే మార్గాలు అయ్యాయి. వాళ్ళని అడిగే దిక్కులేదు. గౌడ వృత్తిలోనే కొనసాగాలని ఈ జనరేషన్ కోరుకోవడం లేదని 72 ఏళ్ల పెద్దాయన తాడి చెట్టు ఎక్కుతున్నారు అంటే ఆయన కుటుంబానికి ఆ అవసరం ఎంత ఉంది అర్థం చేసుకోవచ్చని ఈటెల చెప్పుకొచ్చారు. తాడి చెట్టు ఎక్కేవారు వ్యాపారం కోసం ఎక్కరు. ఆ కుటుంబాన్ని పోషించడం కోసం మరో మార్గం లేక ప్రాణాలను పణంగా పెట్టి ఎక్కుతున్నారు. ఇంటికి వచ్చే వరకు నమ్మకం లేని జీవితాలు మా గౌడ సోదరులవి అన్నారు. తాడిచెట్లను కొట్టాలంటే గౌడ్స్ కి పరిహారం ఇవ్వాలి. ఇక్కడ ఉన్న ఐదు ఎకరాల భూమిని గౌడ సొసైటీకి ఇవ్వండి. కొత్తరకం చెట్లు అందుబాటులోకి వచ్చాయి. అందులో చెట్లను పెంచుకొని జీవనాధారంగా మార్చుకుంటారు. ఈ భూమిని కేటాయించాలని కలెక్టర్, మంత్రి, చీఫ్ సెక్రటరీ ఉత్తరం రాస్త అని కార్మికులకు భరోసా ఆయన భరోసా ఇచ్చారు.

# ఎల్‌హెచ్‌పియస్, బిఎంఎం పోరాట ఫలితమే జూనియర్ కళాశాల

## • రాథోడ్ సూర్యనాయక్



**కొడంగల్, జులై 08 (నినాదం న్యూస్):** లంబాడ హక్కుల పోరాట సమితి, భారత్, ముక్తి మోర్చ పోరాట ఫలితంగానే బొంరాస్ పేట్ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు జరిగిందని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సూర్యనాయక్ అన్నారు. బొంరాస్ పేట్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కొనసాగుతున్న సందర్భంగా మంగళవారం రోజు కళాశాల ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం రాస్తారోకోలు, నిరసనలు,ర్యాలీలు, ధర్నాలు వంటి అనేక రకాలుగా పోరాటం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పోరాటానికి పిలుపునిచ్చిన అనేక సార్లు పోలీసులు అడ్డగించిన, అరెస్టులు చేసిన కూడా పోరాటాన్ని ఆపలేదని గుర్తు చేశారు. తనతో కలిసి పోరాటం లో పాల్గొన్న, జిల్లా, రాష్ట్ర స్థాయిలోని అనేక ప్రజాసంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు శ్రద్ధ తో చదువుకోవాలని, లక్ష్యం నెరవేరేదాకా ప్రయత్నం ఆపరాదని సూచించారు.

# పచ్చదనం పెంపే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



**వెల్గటూర్, జులై8 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో పచ్చదనాని పెంచేందుకు ప్రభుత్వం 'వన మహోత్సవం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.దీనిలో భాగంగా వెల్గటూర్ మండలంలోని చెగ్యామ్ గ్రామంలో రైతు వేదిక వద్ద జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పచ్చదనం పెంచేందుకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని,రాష్ట్రవ్యాప్తంగా 18.03 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు.మండలంలో రెండు లక్షల 18 వేల మొక్కలు నాటడం లక్ష్యమని,దీనికోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,నాటిన మొక్కల్ని కాపాడాల్సిన బాధ్యత కూడా మనదేనన్నారు.మండలంలోని పలు గ్రామాల్లో పల్లె దవాఖానాలను సైతం కలెక్టర్ జిల్లా,మండల అధికారులతో కలిసి పరిశీలించారు.కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీ రఘువరన్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి మనోజ్ కుమార్,ఆర్డీఓ మధుసూదన్,తహసిల్దార్ శేఖర్, ఎంపీడీవో జక్కుల శ్రీనివాస్, ఏపీ ఓ నగునూరి అనిల్ కుమార్,సాంకేతిక సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

# దివంగత సీఎం వైఎస్ఆర్ సేవలు మరువలేనివి



**వెల్గటూర్, జులై8 (నినాదం న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివంగత సీఎం వైఎస్ ఆర్ సేవలు మరువలేనివని మం డల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటి పత్రి శైలేందర్ రెడ్డి అన్నారు.వై ఎస్ ఆర్ జయంతిని పురస్కరించుకుని వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.జయంతి సందర్భంగా పేదలకు మిఠాయిలు,పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించు కుంటూ.. ఉమ్మడి రాష్ట్రంలో విద్య,వైద్య,ప్రజా అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులో వై ఎస్ ఆర్ ఎనలేని కృషి చేశారని శైలేందర్ రెడ్డి అన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గోపిక జితేందర్ రెడ్డి,మురళి, రమేష్, ఉదయ్, శ్రీకాంత్ ,సందీప్,వెంకటేష్,ప్రతాప్ రావ్, సంతోష్, తిరుపతి, శ్రీనివాస్, నర్సయ్య, ప్రవీణ్,శశి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశుమందిర్ స్కూల్‌లో

# గోరింటాకు మహోత్సవం



**కరీంనగర్, జులై 8(నినాదం న్యూస్) :** శ్రీ సరస్వతీ శిశుమందిర్ హై స్కూల్ లో ఆషాఢ మాసం సందర్భంగా గోరింటాకు మహోత్సవం వైభవంగా, ఎంతో ఉత్సాహభరి తంగా నిర్వహించ బడింది. మాతాజీలు, మహిళా సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో సంప్రదాయానికి ప్రాధాన్యత నిస్తూ, భారతీయ సంస్కృతి అందాల్ని ప్రతిబింబించే విధంగా గోరింటాకు అలంకారాలు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మన హిందూ సంస్కృతి, సంప్రదాయాల విలువలు తెలియజేస్తూ, వాటిని గౌరవించేలా ప్రేరణ ఇచ్చే ప్రయత్నం జరిగింది.ఇలాంటి కార్యక్రమాల నిర్వహణలో శిశుమందిర్ ఎప్పటికీ ముందుంటూ, వచ్చే తరం విద్యార్థులలో సంస్కారం, సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తోంది. గోరింటాకు పండుగ కార్యక్రమం సాంప్రదాయం, సౌందర్యం, సమూహం అన్నింటినీ ఏకత్రపరిచే ఒక సానుకూలమైన సంబరంగా నిలిచింది అని ప్రిన్సిపాల్ రాజమౌళి గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డా. ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, తణుకు మహేష్, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందం గట్టు రాం ప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులాదేవి పాల్గొన్నారు.

## రాజకీయ ప్రేరేపిత సమ్మెకు

# బీఎంఎస్, ఆర్‌ఏ దూరం

- రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్



**కరీంనగర్, జులై 8(నినాదం న్యూస్) :** భారతీయ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ అసోసి యేషన్ బుధవారం రోజున జరిగే సమ్మెకు దూరంగా ఉంటుందని రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం రోజున ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎనమల్ల నరేష్ ను బిఎం ఎస్ఆర్ఏ నాయకులు కలిసి మెడికల్ రిప్రజెంటేటివ్స్ కు బుధవారం యధావిధిగా డాక్టర్ కాల్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ లను ప్రవేశపెట్టగా బిఎంఎస్ కార్మికుల సంక్షేమం కోసం రెండు కోడ్ లను స్వీకరించి, కార్మికులకు ఉపయోగం లేని రెండు ఇంటిని వ్యతిరేకిస్తుందన్నారు. కానీ కొన్ని సంఘాలు గుడ్డిగా అన్ని కోడ్ లను వ్యతిరేకిస్తూ ఉన్నారు. కార్మికుల అభివృద్ధి కోసం బిఎంఎస్ ఎంత వరకు ఐన పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాదాసు విక్రమ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సన్మానాలు జరగాల్సిన బిడ్డలకు సంతాప సభలు జరుగుతున్నాయి

- బీఆర్ఎస్ మహిళా నాయకురాలు ఆకినపల్లి శిరీష



**జమ్మికుంట, జులై 8 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తమ పిల్లలను చదువుకోవడానికి గురుకులాలకు పంపిస్తే శవాలుగా తిరిగి వస్తున్నారని ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని టిఆర్ఎస్ మహిళా నేత ఆకినపల్లి శిరీష అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ పరకాల లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో మరణించిన ఏకు శ్రీవాణి కుటుంబానికి ఓదార్పునిస్తూ స్వేరో ధర్మం ప్రకారం స్వేరో పలకరింపు కార్యక్రమానికి హాజరయ్యారు. మాలాగా మా బిడ్డలు కూలి పని చేసుకోవద్దు, గురుకులాల్లో నాణ్యమైన విద్య ఉచితంగా దొరుకుతుంది అని ఆశపడి నా బిడ్డ ఇంజనీరు డాక్టరు కలెక్టరు లేక పెద్ద వ్యాపారవేత్తగా తిరిగి వస్తుంది అని ఎన్నో కలలు కన్నా తల్లిదండ్రులకి ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో దుఃఖమే మిగులుతుందని ఆకినపల్లి శిరీష అన్నారు. గంపెడు ఆశలతో హాస్టల్ కి వెళ్ళిన పిల్లలు ప్రాణం లేని బొమ్మలుగా తిరిగి వస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రిగా పనిచేస్తున్న రేవంత్ రెడ్డి, గురుకులాల మీద ఏమాత్రం అవగాహన లేని గురుకులాల కార్యదర్శిగా పనిచేస్తున్న అలుగు వర్షిని వెంటనే వారి పదవులకు రాజీనామా చేసి గురుకులాల తల్లిదండ్రులకి విద్యార్థులకి క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. వారి నిర్లక్ష్యం కారణంగానే శ్రీవాణి చనిపోయిందని వెంటనే ఆ కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం ఇచ్చి మరెక్కడ ఇలాంటి మరణాలు సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆమె ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా స్వేరోస్ ఫౌండర్ భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విశిష్ట అతిథులుగా పరకాల మాజీ శాసనసభ్యులు చల్ల ధర్మారెడ్డి, స్వేరోస్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, బి ఆర్ ఎస్ నాయకులు,గురుకులాల విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**జమ్మికుంట, జులై 8 (నినాదం న్యూస్) :** దోమల నివారణ పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులను అరికట్టవచ్చునని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ అన్నా రు.ఈ సందర్భంగా కమిషనర్ మహ మ్మద్ అయాజ్ మాట్లాడుతూ నీరు నిల్వ ఉన్న దోమ తన అండాలను విడుదల చేసి దోమ ల పెరుగుదల చేస్తుందని, దానిని నివారిం చడానికి మున్సిపాలిటీ పరిధిలోని హరితన గర్ లో మంగళవారం మున్సిపల్ సిబ్బంది తో కలిసి 100రోజుల ప్రత్యేక కార్యక్ర మంలో భాగంగా ఆయిల్ బాల్స్ నీటిలో విడుదల చేయడం జరిగిందని అన్నారు. రానున్న వర్ష కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఈ ఆయిల్ బాల్స్ దోమ గుడ్లను ఎదగకుండా పూర్తిగా నిర్మూలిస్తుందన్నారు. జూన్ 2నుండి ప్రారంభమైన 100రోజుల ప్రత్యేక కార్యక్రమంలో ప్రతి రోజు ఒక కార్యక్రమం చొప్పున మున్సిపాలిటీ మార్పు అభివృద్ధి వైపు అనే నినాదంతో ముందుకు అడు గులు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఓపెన్ ప్లాట్లలో చెత్త చెధారాలతో ఉన్నందున వారికి పలుమార్లు నోటీసులు ఇచ్చామని, వారి ప్లాట్లను పరిశుభ్రంగా ఉంచుకో వాలని పలుమార్లు తెలిపామన్నారు. అయిన పట్టించుకోని వారి ప్లాట్లను మున్సి పల్ పరంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో మున్సిపల్ ఏఈ, టౌన్ ప్లానింగ్ అధికారులు తిరుగుతూ ఎక్కడైతే రోడ్లు, డ్రైన్ అవసరం ఉన్నాయో వాటి వివరాలు సేకరించారని, వాటిని డీఎంఏ దృష్టికి తీసుకెళ్లడం జరిగినట్లు ఆయన తెలిపారు. బహుశా ఇంకో 15-20 రోజులలో నిధులు మంజూరు కావొచ్చని, నిధులు మంజూరు కాగానే వార్డులలో అవసరమయ్యే పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం,నాయకులు సాయిని రవి, శ్రీపతి నరేష్, పిట్టల రమేష్, మున్సిపల్ సిబ్బంది మున్సిపల్ జవాన్లు, పరిశుద్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పది గంటల పని దినాలను రద్దు చేయాలి

- లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్




**కరీంనగర్, జులై 8(నినాదం న్యూస్) :** కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వం విడుదల కార్మిక చట్టం చేసిన పది గంటలు పని చేయాలని ఉత్తర్వులను రద్దు చేయాలని తెలంగాణ లేబర్ యూనియన్ టిఎల్యు రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం గతంలో కార్మిక చట్టాలను సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు అందరూ ఖండించామని ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కార్మిక చట్టాల దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. పది గంటల పని చేయా లని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం మేరకు ప్రభుత్వం ఇక్కడ ఉత్తర్వులు జారీచేసిందని ఆయన పేర్కొన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా తిసుకొంచిన కార్మిక చట్టా లను రద్దు చేసేదాక తెలంగాణ లేబర్ యూనియన్ పోరాటం చేస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ అన్నారు.

# ఘనంగా అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కరీంనగర్, జులై 8(నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర విద్యారంగంలో సమూల మార్పులు తేవడమే కాకుండా విద్యారంగంలో అనేక సంచలనాత్మక ఫలితాలు సాధిస్తూ ఎంతోమంది విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తునందిస్తూ విద్యా ప్రపంచానికి మార్గదర్శకులుగా ఉంటున్నారని పలువురు కాంగ్రెస్ నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు స్థానిక కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వి. నరేందర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి వివిధ కార్యక్రమాలలో వారు పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి నరేందర్ రెడ్డి ఒక ఐకాన్ వారు అంకితభావానికి గొప్ప నిర్వచనం అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని తెలిపారు. గ్రామీణ




స్థాయి నుండి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి సాధించిన గొప్ప విద్యావేత్త నరేందర్ రెడ్డి ని ప్రశంసించారు, నరేందర్ రెడ్డి రానున్న రోజుల్లో సమాజానికి అసలైన ప్రజా నాయకుడు అవుతారని ఆదర్శనీయమైన ప్రతినిధిగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక తెలంగాణ చౌక్లో జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ కేకు ఏర్పాటుచేసి కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంధుల పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం పండ్లు చాక్లెట్ల పంపిణీ చేశారు.ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో నగర శివారులోని ఒమేగా క్యాన్సర్ హాస్పిటల్లో అన్నదానం నిర్వహించారు.బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ వారి ఆధ్వర్యంలో పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువజన సంఘాల ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారు. నగరంలోని వివిధ కాలనీలలో సైతం కాలనీవాసులు నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను చాలా గొప్పగా నిర్వహించారు.

## మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిని కలిసిన మైనారిటీ నాయకులు



**కరీంనగర్, జులై 8(నినాదం న్యూస్) :** హైదరాబాద్ లోని బంజారా హిల్స్ మినిస్టర్ క్వాటర్స్ లొ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ ను జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మోహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. జిల్లా లోని ముస్లిం మైనారిటీ లా సంక్షేమం అభివృద్ధి లోన్స్ స్కాలర్ షిప్స్ మొదలగు గురుంచి చెప్పడం జరిగింది. అందకు సానుకూలంగా స్పందించిన మంత్రి ఈ కార్యక్రమం లో పెద్దపల్లి మైనారిటీ చైర్మన్ ఎస్కె అక్బర్ అలీ, నేహాల్ అహ్మద్, కుంభం రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## కేజీ వీల్స్‌తో రోడ్డుపైకి ట్రాక్టర్లు వస్తే కఠిన చర్యలు

- ఎస్సై ఉమా సాగర్



**వెల్గటూర్, జులై8 (నినాదం న్యూస్):** మండలంలోని ట్రాక్టర్ యజమానులు కేజీ వీల్స్ తో రోడ్లపైకి వస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తీసు కుంటామని అవసరమైతే ట్రాక్టర్లు సీజ్ చేస్తామని ఎస్సై ఉమాసాగర్ ట్రాక్టర్ యజమా నులకు సూచించారు.కోట్ల రూపాయల ప్రజాధనంతో వేసిన రోడ్లను కొందరి నిర్లక్ష్య వైఖరితో కేజీ వీల్స్ తో రోడ్డుపైకి రావడం వల్ల బీటీ రోడ్లు డ్యామేజ్ అయి ఈ వర్షాలకి గుంతలుగా మారడంతో, ప్రజా రవాణాకి ఇబ్బ ంది అవ్వడమే కాకుండా, వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయి.రోడ్డు పాడవ కుండా కేజీ వీల్స్ తో వచ్చేటప్పుడు వాటికి పట్టీలు అమర్చుకొని రోడ్డుపైకి రావా లని లేకపోతే ట్రాలీల ద్వారా అట్టే ట్రాక్టర్లను ఒక చోట నుండి ఇంకో చోటికి తరలించాలని సూచిస్తున్నాము,కేజీ వీల్స్ తో ట్రాక్టర్లు రోడ్ పై కి వస్తే కేసులు నమోదు చేయ డమే కాకుండా, ట్రాక్టర్లలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## రైతులకు సరిపడా ఎరువులు అందించాలి

- రైతు సంఘం మండల అధ్యక్షులు కాగిత లింగారెడ్డి



**జమ్మికుంట, జులై 8 (నినాదం న్యూస్) :** ఈ సీజన్లో రైతులకు సరిపోయే యూరియా డి ఏ పి ఎరువులు అందుబాటులో సరిపోయినంత ఉంచాలని తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు కాయిత లింగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో లింగారెడ్డి మాట్లాడుతూ ఫర్టిలైజర్ షాపు యజమానులు కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్లో ఎరువులు అమ్ముతున్నారని మండిపడ్డారు. ఎమ్మార్పీ ధర కంటే అదనంగా ఎరువులు అమ్ముతున్నప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని జిల్లా అధికారులు స్పందించి విచారణ చేయాలన్నారు. యూరియా అడిగిన రైతులకు లింకు పెట్టి రైతుకు అవసరంలేని కాంప్లెక్సు పెస్టిసైడ్స్ అడ్డగడుతున్నారన్నారు. డిస్ట్రిబ్యూటర్లే ఎక్కువ ధరకు తమకు దిగుమతి చేస్తున్నారని డీలర్లు చెబుతుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలని లేనియెడల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామ న్నారు. ఈ సమావేశంలో ఐలోని సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం



**జమ్మికుంట, జులై 8 (నినాదం న్యూస్):** ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయం అభివృద్ధి పనులపై ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు అధ్యక్షతన మంగళవారం ఆలయ కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్ ఆధ్వర్యంలో సాధారణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు మాట్లాడుతూ దేవాలయంలో చేయవలసిన పలు అభివృద్ధి పనుల పై చర్చించి తలు సూచనలు సలహాలు ఇచ్చారు. భక్తుల సౌకర్యం వాటర్ సప్లై టూరిజం గదుల మరమ్మత్తు రూర్బన్ పథకం ద్వారా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ గదుల ప్రారంభం ఆలయంలోపల అసంపూర్తిగా ఉన్న సహిద్రై నిర్మాణం కొత్తపల్లి క్రాస్ రోడ్ దగ్గర ఆర్చి గేటు నిర్మాణం గురించి సంబంధిత దేవదాయ శాఖ అధికారులకు లేఖలు పంపి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, ఈవో కందుల సుధాకర్, రెనోరేషన్ కమిటీ సభ్యులు రవి కిరణ్ పరమేశ్వర్ శ్రీనివాస్ కిషన్ రెడ్డి రాజేందర్ చిరంజీవి మల్లేష్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి నారాయణరెడ్డి మధుకర్ రెడ్డి తిరుపతిరెడ్డి నాగరాజు ఆలయ అర్చకులు శేషం వంశీధరాచార్యులు మడికొండ నవీన్ శర్మ సిబ్బంది మోహన్ మల్లారెడ్డి సురేందర్ రావు ప్రవీణ్ రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు



**కరీంనగర్, జులై 8(నినాదం న్యూస్) :** విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని వాటిలో పాల్గొనేందుకు తల్లిదండ్రులు ప్రోత్సాహాన్ని అందించాలని తద్వారా వారికి చదువు పట్ల శ్రద్ధ పెరుగుతుందని విజయం పట్ల ఆసక్తి కలుగుతుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో వారి జన్మదినోత్సవాన్ని పురస్క రించుకొని ఏర్పాటు చేసినటువంటి, పలు సాంస్కృతిక కార్యక్ర మాలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల చక్కటి శిక్షణ ఇప్పించాల్సిన అవసరం ఎంతగానో ఉందని తద్వారా వారికి వివిధ రంగాలలో ఆసక్తి పెరుగుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక అవగాహన ఉండాలని తద్వారా వారికి విద్య పట్ల ఆసక్తి పెరు గు తుందని పోటీతత్వాన్ని పెంపొందించు కుంటారని వారు చెప్పా రు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు చాల ఆలోచింప చేసాయి. వేడుకలలో భాగంగా పలు పాఠశాలల ప్రిన్సిపాల్స్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. శుభాకాంక్షలు తెలియజేశారు. సంబంధిత పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యదేచ్చగా ఇసుక అక్రమ రవాణా

- అనుమతులు లేకుండా లారీల్లో రవాణా
- అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం
- చర్యలు తీసుకోవాలని వావిలాల గ్రామస్తుల వినతి



**జమ్మికుంట, జులై 8 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలంలోని మానేరు పరివాహక ప్రాంతమైన వావిలాల గ్రామం నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా అర్ధరాత్రి ఇసుకను లారీల్లో అక్రమ రవాణా చేస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోతుందని వెంటనే ఇసుక అక్రమ రవాణాను నిలిపివేయాలని వావిలాల ప్రజలు కోరుతున్నారు. మానేరు పరివాహక ప్రాంతంలో ఉన్న వావిలాల గ్రామంలోని కొంతమంది వ్యక్తులు జెసిబి ద్వారా ఇసుకను అక్రమ రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా పంట పొలాల్లో ఇసుక డంపులను నిలువ చేస్తూ అర్ధరాత్రి అక్రమ రవాణా చేస్తున్నారని ఈ విషయంపై జమ్మికుంట తహసిల్దార్ కు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటానని ఎమ్మార్వో సమాచారం కిందిస్థాయి సిబ్బందికి అందించినట్లు వావిలాల మాజీ సర్పంచ్ జక్కన సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూడా ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారని ఇసుక అక్రమ రవాణా మాత్రం అరికట్టలేక పోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ రెవెన్యూ శాఖ అధికారులు స్పందించి అక్రమంగా అర్ధరాత్రి లారీల ద్వారా తరలిస్తున్న ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని వారు కోరారు.

# అసెంబ్లీలో ఏ అంశమైనా చర్చిస్తాం





అసత్యాలు మానకపోతే.. బిఆర్ఎస్ కు డిపాజిట్లు రావని అన్నారు. నోరుందికదా అని కెటిఆర్ ఏది పడితే అది మాట్లాడమేనా? అని భట్టి ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి ఒకరికి సవాల్ విసిరితే మరొకరు బయటకు వచ్చారని అన్నారు. మహబూబాబాద్‌లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రూ. లక్ష రుణమాఫీ విషయంలో మాజీ సిఎం కెసిఆర్ రెండుసార్లు మోసం చేశారని మండిపడ్డారు. తొలిసారి రుణమాఫీ పూర్తి చేసేందుకు ఐదేళ్ల సమయం తీసుకున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ నేతలు పదేళ్లలో రూ.లక్ష కోట్లు- దోచుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రం వాళ్ల సొత్తు అన్నట్లు- కేసీఆర్ కుటుంబం వ్యవహరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. 'తెలంగాణలో సంక్షేమ పనులు అభివృద్ధిని చూడలేని గత పాలకులు అవాకులు చెవాకులు పేలుతున్నారు. పేదలు తినే ప్రతి బుక్కలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనబడుతుంది. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. 14వ తేదీన 40 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి పని చేస్తుంది. ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గర్వంగా గల్లా ఎగిరేసుకోవచ్చని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 'ప్రజాపాలన ప్రగతిబాట' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ- కేంద్రంలో ప్రజాపాలన ప్రగతిబాట బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'డ్వాక్రా మహిళలకు 25 వేల కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. మహబూబాబాద్ నగరంలో మహిళ శక్తి భవనాన్ని ఏర్పాటు- చేస్తున్నాం. మహిళల కోసం 500 రూపాయలకు గ్యాస్ ఇస్తున్నాం. మహిళల సంక్షేమం ఇందిరమ్మ రాజ్య లక్ష్యం. ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే ఆ ఇళ్ళు, ఊరు బాగుంటు-ంది. పేదలు కరెంట్ బిల్లులు కట్టలేదని విద్యుత్ సరఫరా నిలిపివేసిన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. మా ప్రభుత్వం అదే పేదలకు ఉచిత విద్యుత్ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నాయి. గత పాలకుల కుటుంబాలు కోటీశ్వరులు అయ్యారు తప్ప.. పేదల బతుకులు బాగుపడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు పెట్టుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.



## అష్టదిగ్బంధంలో కీకారణ్యం

**అష్టదిగ్బందం**

వేలాది చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన నేషనల్ పార్క్ అటవీ ప్రాంతాన్ని బలగాలు దిగ్భందించినట్లు తెలిసింది. అడవుల్లో షెల్టర్ తీసుకుంటున్న మావోయిస్టు నాయకత్వానికి, బాహ్య ప్రపంచానికి సంబంధాలను ఎక్కడికక్కడ కట్టడి చేయడంలో భాగంగానే ఈ ఆపరేషన్ చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

**కీలకనేతలే టార్గెట్**

ఇటీవల జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో మావోయిస్టు అగ్ర నేతలు మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఈ ఎన్‌కౌంటర్‌ల నుంచి తప్పించుకుని సేఫ్ జోన్‌లో ఉన్న కీలక నేతలను టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది. మావోయిస్టు మిలటరీ ప్లాటూన్స్ ఇంఛార్జి, కేంద్ర కమిటీ సభ్యుడు మడావి హిడ్మా లాంటి కీలక నేతలే లక్ష్యంగా బలగాలు కూంబింగ్ మొదలుపెట్టాయి.

**టెన్షన్...టెన్షన్**

నేషనల్ పార్క్ ఫారెస్ట్ లో జరుగుతున్న బలగాల మోహరింపుపై కీకారణ్యంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. భద్రతా బలగాలు కీలకనేతలను టార్గెట్ చేసి కూంబింగ్ చేస్తున్న క్రమంలో ఏ క్షణాన ఏం జరుగుతుందోననే ఆందోళణలు మొదలయ్యాయి. ఈ మేరకు దండకారణ్యంలో జరుగుతున్న ఏరివేతపై పౌరహక్కుల నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. అగ్రనేతలు గణపతి, హిడ్మాలు అక్కడ ఉన్నారని వారిని ఏరివేసేందుకు కాల్పులు జరపడం సమంజసం కాదని అన్నారు.

## డబ్బు కోసం మృతదేహానికి వైద్యం..!



మళ్లీ అదే సీన్ రిపీట్ అయింది. ఒక సంవత్సరంలోనే ఇది రెండో ఘటన. ఇలాంటి సంఘటనలు నిత్యకృత్యం అవుతుంటే జిల్లా వైద్య, ఆరోగ్య అధికారులు ఎక్కడ? ఏం చేస్తున్నట్లు? మదినగూడ సిద్ధార్థ నర్సింగ్ హోమ్ లో చికిత్స పొందుతూ యువకుని మృతి తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. వైద్యులు నిర్లక్ష్యమే మృతికి కారణమని బంధువులు ఆరోపించారు. లక్షల రూపాయలు వసూలు చేసిన ఆసుపత్రి యాజమాన్యం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించడంతో ఖంగుతిన్నారు. విషయం తెలుసుకున్న బంధువులు ఆసుపత్రి వద్దకు చేరుకొని ఆందోళన నిర్వహించారు. పటాన్ చెరువు మండలం ఇంద్రేశం గ్రామానికి చెందిన అరవింద్ విద్యుత్ స్తంభం పైనుంచిపడి తీవ్ర గాయాలు అయ్యాయి. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మదినగూడలో ఉన్న సిద్ధార్థ నర్సింగ్ హోమ్ కు తరలించారు. వెన్నుపూస విరిగినందున వెంటనే సర్జరీ చేయాలని వైద్యులు సూచించారు. అరవింద్ కుటుంబ సభ్యులు సుమారు 6 లక్షల వరకు వైద్య ఖర్చుల కింద చెల్లించారు. జర్మనీ నుంచి ప్రత్యేకంగా వెన్నపూసమర్చేందుకు పరికరాలు తెప్పిస్తున్నట్లు వైద్యులు నమ్మించారు. అదనంగా సోమవారం మరో లక్ష 30 వేల రూపాయలు చెల్లించాలని చెప్పడంతో అప్పు చేసి చెల్లించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అరవింద్ ప్రాణాలు రక్షించుకునేందుకు శక్తీకి మించి ఖర్చు చేసిన వైద్యులు శవాన్ని అప్పగించడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సర్జరీకి ముందు ఎక్సరే ద్వారా వెన్నుపూస విరిగినట్లు చెప్పిన వైద్యులు సర్జరీ తర్వాత వివరాలు గోప్యంగా ఉంచారని అరవింద్ మృతి సమాచారం ఆలస్యంగా వెల్లడించారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. వ్యక్తి మృతికి కారణమైన ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సరిపడా యూరియా విడుదల చేయండి



కేంద్ర మంత్రిని ఢల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కలిశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్-జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం.. సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు. జులై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే చేశారని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని సీఎం కోరారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని... వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్‌దర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ- అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులోభాగంగా జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596. 61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ - వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ - బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ - విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫిజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు- చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ - బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో-డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# మంత్రి వివేక్‌తో జర్మనీ బృందం భేటీ



జర్మనీ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్లేస్‌మెంట్ అధికారుల ప్రతినిధి బృందం మంగళవారం తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖ మంత్రి డా.వివేక్ వెంకట స్వామితో సమావేశమయ్యారు. శాఖ ముఖ్య కార్యదర్శి, తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్ దాన కిషోర్, తదితరులు పాల్గొన్నారు.ఈ బృందంలో శ్రీమతి బియాంకా మరియా కుంజ్, శ్రీమతి డిజెజ్నా హర్టిక్, అబ్దుల్‌రహ్మన్ అల్తాహ్లేఫ్ా పాల్గొన్నారు. వీరితో పాటు- ఏఒ ఇండియా నుండి సీనియర్ ప్రతినిధులు కూడా ఉన్నారు. ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, తెలంగాణ ప్రభుత్వం మధ్య ఉమ్మడి చొరవ అయిన ట్రిపుల్ విన్ ప్రాజెక్ట్ లో భాగంగా ఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో ఉంది. జర్మనీ అంతటా ఉన్న ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ సంస్థలలో తెలంగాణ నుండి అర్హత కలిగిన నర్సులకు ఉచిత జర్మన్ భాషా శిక్షణ, ప్లేస్‌మెంట్ అవకాశాలను అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం.ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, నర్సింగ్, ఇతర రంగాలకు, ముఖ్యంగా జర్మనీ ఆస్బిల్‌డంగ్ ప్రోగ్రామ్ కింద ఐటీఐ విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేలా ఇటువంటి అంతర్జాతీయ సహకారాలను విస్తరించడం యొక్క ప్రాముఖ్యతలను తెలియజేశారు. సహకారానికి కొత్త మార్గాలను ప్రారంభించడంలో ఆయన ఆసక్తిని వ్యక్తం చేశారు. సంస్థ భవిష్యత్తులో ఇటు-వంటి ప్రాజెక్టులను చురుకుగా కొనసాగి అమలు చేస్తుందని తెలిపారు. ప్రస్తుత నియామక ప్రక్రియలో భాగంగా ప్రతినిధి బృందం జూలై 9 నుండి 17 వరకు బేగంపేటలోని పర్యాటక భవన్‌లో తెలంగాణ నర్సుల ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. జూలై 2024లో ఇంటర్వ్యూ చేయబడిన 2024 బ్యాచ్ కింద ఎంపికైన నర్సులు ఇ1-స్థాయి జర్మన్ భాషా శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. వీసా, డిప్లాయ్‌మెంట్ ఫార్మాలిటీ-లు పూర్తయిన తర్వాత అక్టోబర్-నవంబర్ 2025 నాటికి జర్మనీకి వెళ్తారని తెలిపారు. బృందం సందర్శనలో భాగంగా, తార్నాకలోని నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ విద్యార్థులతో కూడా కలిసారు, అక్కడ వారు జర్మనీలో భారతీయ నర్సులకు తగు జీతంతో పాటు- ఇతర ప్యాకేజీలు, కుటుంబ వీసా స్పాన్సర్‌షిప్, దీర్ఘకాలిక సెటిల్‌మెంట్ ఎంపికలతో సహా విస్తారమైన కెరీర్ అవకాశాలను వివరించారు. ఈ ఇంటరాక్టివ్ సెషన్‌కు విద్యార్థులు, అధ్యాపకుల నుండి ఉత్సాహభరితమైన స్పందన లభించింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధర, ప్రభుత్వం అందిస్తున్న అంతర్జాతీయ అవకాశాలను ఉపయోగించుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విదేశీ కెరీర్ మొబిలిటీని ప్రోత్సహించడంలో, స్థిరమైన అంతర్జాతీయ భాగస్వామ్యాలు, నైతిక నియామక కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలోని నైపుణ్యం కలిగిన యువతకు ప్రపంచ ఉపాధి మార్గాలను తెరవడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

# మాట తప్పడం రేవంత్‌కు అలవాటే

**ఆరు గ్యారెంటీలు..420 హామీలో మోసం**

**నీళ్లు ఆంధ్రాకు...నిధులు ఢల్లీకి.. నియామకాలు సొంతవారికి**

**ప్రెస్‌క్లబ్ వద్ద కెటిఆర్ బృందం హంగామా**




హైదరాబాద్, నినాదం:

తెలంగాణ ఉద్యమం,పోరాటం నీళ్లు, నిధులు, నియామకాలకోసమే అన్నది అందరికీ తెలుసని, కాంగ్రెస్ కూడా ఇప్పుడు అదే అనుసరిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. నీళ్లేమో ఆంధ్రాకు, నిధులు రాహుల్‌కు, నియామకాలు కొందరు తాబేదార్లకు అప్పగించారని మండిపడ్డారు. మాట తప్పడం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటేనని కేటీఆర్ అన్నారు. రైతు సంక్షేమం తదితర అంవాలపై చర్చకు సిద్ధమంటూ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన కేటీఆర్ మంగళవారం ఉదయం ప్రెస్‌క్లబ్ వద్దకు వచ్చారు. ఆయన వెంట మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. చర్చ కోసం ఓ కే`చీలో సిఎం కోసం అంటూ ఖాళీగా పెట్టారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అరాచక పాలనలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. దాదాపు 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ ప్రజలను మోసం చేశారు. బేసిన్ల నాలెడ్జ్, బేసిక్ నాలెడ్జ్ లేని సీఎం చర్చకు రావాలి. బహిరంగ చర్చకు రేవంత్‌రెడ్డి సవాలు విసిరితే మేం వచ్చాం. సవాలు విసిరిన సీఎం ఇక్కడకు ఎందుకు రాలేదు? సీఎం రాకపోతే మంత్రులైనా వస్తారని భావించాం. బహిరంగచర్చకు రావాలని సీఎంకు మరోసారి చెబుతున్నాం. కొత్త తేదీ, ప్రదేశం రేవంత్‌రెడ్డి చెబితే మేం తప్పకుండా వస్తాం. అసెంబ్లీలో చర్చించేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నాం. మైకులు కట్ చేయకుండా.. పూర్తిగా మాట్లాడే అవకాశం ఇస్తే అసెంబ్లీలో కూడా చర్చకు సిద్ధం అని కేటీఆర్ అన్నారు. 18 నెలలుగా రైతులను మోసం చేశారని ఆరోపించారు. అంతకుముందు తెలంగాణ భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై ఈ ప్రభుత్వాన్ని 18 నెలలుగా నిలదీస్తున్నామని కేటీఆర్ అన్నారు. అభివృద్ధిపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎన్నో సార్లు ఆహ్వానించాం. అసెంబ్లీలో కాదంటే.. ప్రెస్‌క్లబ్‌లోనైనా చర్చకు రావాలని చెప్పా. రుణమాఫీ, రైతు బోనస్ వంటి అంశాలపై చర్చకు రావాలని ఆహ్వానించా. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో ఉన్నారని తెలిసింది... సీఎం రాకుంటే మంత్రులైనా రావాలి. సీఎం ఇవాళ హాజరుకాకుంటే.. మరో రోజు చర్చకైనా మేం సిద్ధం. సీఎం రేవంత్‌రెడ్డికి వీలైన తేదీ, ప్రదేశం చెప్పాలని అడుగుతున్నాం. అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా మాట్లాడిస్తామని హామీ ఇస్తే.. అసెంబ్లీలో కూడా సిద్ధం. ఈ ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. రేవంత్‌రెడ్డి తప్పుకొంటే.. అభివృద్ధి అంటే ఏంటో కేసీఆర్ చేసి చూపిస్తారని కేటీఆర్ అన్నారు. మీడియాతో మాట్లాడిన తర్వాత పార్టీ నేతలతో కలిసి సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు బయల్దేరారు.



## టీయూడబ్ల్యూజే డిమాండ్లు న్యాయ సమ్మతమే

జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, ఇండ్లు, ఆరోగ్య పథకం లాంటి సంక్షేమ చర్యల కోసం టీయూడబ్ల్యూజే కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కృషికి రాష్ట్ర మంత్రిగా తన సహకారం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అయితే జర్నలిజం ముసుగులో అడ్డదారులు పడుతూ, వృత్తికి చెడ్డ పేరు తెస్తున్న వారి పట్ల యూనియన్ కఠినంగా వ్యవహరించాలని మంత్రి జూపల్లి కోరారు. వృత్తి ధర్మాన్ని నీతి, నిజాయితీతో నిర్వహిస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం మంత్రిగానే కాకుండా వ్యక్తిగతంగా ఎల్లవేళలా తన సహకారం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సభకు గౌరవ అతిథిగా హాజరైన టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ మాట్లాడుతూ, ఓవైపు జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడుతూనే, మరోవైపు వృత్తిలో నైతిక విలువల పరిరక్షణ కోసం తమ సంఘం కృషి చేస్తుందన్నారు. సమాజ హితం, ప్రజల మేలు కోసం కలాలకు పదునెక్కించే వారు మాత్రమే తమ సంఘం దృష్టిలో జర్నలిస్టులని విరాహత్ అలీ స్పష్టం చేశారు. ఇంకా ఈ సభలో నాగర్ కర్నూల్, కల్వకుర్తి శాసన సభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణలతో పాటు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దమ్ముంటే ఫాతిమా కాలేజీపై చర్యకు దిగు

హైదరాబాద్ :

తాను డమ్మీని కాదని బిజెపి కొత్త అధ్యక్షుడు రామచంద్రరావు నిరూపించుకోవాలని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. డమ్మీ కాదని నిరూపించుకునేందుకు రామ్ చందర్ రావుకు ఇది మంచి అవకాశమన్నారు. చెరువును ఆక్రమించి అక్బరుద్దీన్ కట్టిన ఫాతిమా కాలేజ్ పై లీగల్ టీమ్ ను ఏర్పాటు చేయాలని.. లీగల్ టీమ్ తో హై కోర్టులో పిటిషన్ దాఖలు చేసి ఫాతిమా కాలేజ్ కూల్చేందుకు కొట్లాడాలని తెలిపారు. హైడ్రా వల్ల అనేక పేద కుటుంబాలు రోడ్ల పాలయ్యాయని.. పేదలకు ఒక న్యాయం, ఫాతిమా కాలేజ్ కు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫాతిమా కాలేజ్ కూల్చడానికి ధైర్యం చాలడం లేదా అని నిలదీశారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ బీజేపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పార్టీ అధ్యక్షపదవికి నామినేషన్ వెయ్యనివ్వలేదని అందుకే రాజీనామా చేస్తున్నట్లు- వెల్లడిరచారు. తన రాజీనామా లేఖను పూర్వ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పంపించినట్లు- తెలిపారు. తెలంగాణలో బీజేపీ అధ్యక్షుడి నియామకంపై ఎమ్మెల్యే రాజాసింగ్ గతంలో సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర అధ్యక్షుడిగా ఒక వ్యక్తిని అధిష్ఠానం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోందని, అధ్యక్షుడిని బూత్ కార్యకర్త నుంచి ముఖ్య నేత వరకు ఓటేసి ఎన్నుకోవాలని ఆయన అన్నారు. నావాడు, నీవాడు అంటూ నియమించుకుంటూ పోతే పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఆయన రాజీనామా చేశారు.

## ఈవోలపై దాడి చేస్తే ఊరుకోం

హైదరాబాద్,జూలై8, (నినాదం)



భద్రాచలం ఈవో రమాదేవిపై జరిగిన దాడి ఘటనపై మంత్రి కొండా సురేఖ తీవ్రంగా స్పందించారు. ఈవోలపై దాడి చేస్తే ఊరుకునేది లేదన్నారు. దేవాలయ భూములను కబ్జా చేస్తే పీడీ యాక్ట్ పెడతామని హెచ్చరించారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఏపీ సీఎం చంద్రబాబును కొండా సురేఖ కోరారు. ఏపీలోని పురుషోత్తపట్నంలో భద్రాచలం రామాలయానికి చెందిన భూముల్లో ఆక్రమణలను అడ్డుకునేందుకు మంగళవారం ఈవోతో పాటు సిబ్బంది వెళ్లారు. ఈవోపై గ్రామస్థులు దాడి చేశారు. దీంతో ఆమె స్పృహ కోల్పోయారు. ప్రస్తుతం ఈవో రమాదేవి భద్రాచలం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ దాడిని తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. ఎపి ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

**భద్రాచలం ఇవో రమాదేవిపై ఎపిలో దాడి**

భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి ఇవోపై ఎపిలో దాడి జరిగింది. స్వామి వారి భూ ఆక్రమణలను అడ్డుకున్నందుకు దాడి చేశారు. దీంతో దాడిలో ఇవో రమాదేవి తీవ్రంగా గాయపడగా ఆమెను ముటాహుటిన భద్రాచలం ఆస్పత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే.. ఏపీలోని పురుషోత్తపట్నంలో ఉన్న ఆలయ భూముల్లో ఆక్రమణలను అడ్డుకునేందుకు ఆలయ ఈవో రమాదేవి వెళ్లారు. దీంతో ఆమెపై గ్రామస్థులు దాడి చేశారు. ఈవోతో పాటు- ఆలయ సిబ్బందిపైనా ఆక్రమణదారులు దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో స్పృహ తప్పి పడిపోయిన ఈవోను ఆలయ సిబ్బంది భద్రాచలంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆమెతో పాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వినీల్ అస్వస్థతకు గురికావడంతో అతడికి కూడా చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వాళ్లిద్దరూ కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నంలో భద్రాచలం రామాలయానికి చెందిన 889 ఎకరాల భూమి ఉంది. చాలా కాలంగా ఇది ఆక్రమణలకు గురి అయింది. ఈ వ్యవహారంలో ఏపీ హైకోర్టు దేవస్థానానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆలయ భూములకు సంబంధించి దేవస్థానానికి పట్టాదారు పాసు పుస్తకాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో నిర్మాణాలు చేపట్టవద్దని అడ్డుకునేందుకు వెళ్లిన ఈవోతో పాటు ఆలయ సిబ్బందిపై గ్రామస్థులు కర్రలతో దాడి చేశారు. ఆలయ ఈవోపై దాడిని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఖండిరచారు. దేవస్థాన భూముల ఆక్రమణలపై అడిగేందుకు వెళితే దాడి చేయడం సరి కాదన్నారు. దాడి చేసిన వారిపై పోలీసులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

## రాముడి జన్మస్థలం నేపాల్

**శివుడూ..విశ్వామిత్రుడు కూడా మావారే**

**నేపాల్ ప్రధాని ఓలి వివాదస్పద వ్యాఖ్యలు**

ఖాట్మండ్ : శ్రీ రాముడు నేపాల్ వాసి అని, ఇక్కడే పుట్టాడని ఆయన జన్మస్థలంపై నేపాల్ ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలి మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాముడు తమ దేశంలోనే జన్మించాడని ఆయన పేర్కొన్నారు. అలాగే భగవాన్ శంకర్, విశ్వామిత్ర మహర్షి కూడా ఇక్కడే పుట్టారని అన్నారు. అందుకు తగిన ఆధారాలు ఉన్నాయని అన్నారు. కాఠ్‌మాండులో జరిగిన పార్టీ కార్యక్రమంలో ఓలి పాల్గొని ఈ వ్యాఖ్యలు చేశారు. శ్రీరాముడు నేపాల్‌లోనే జన్మించాడని ఓలి పునరుద్ఘాటించారు. వాల్మీకి రాసిన అసలైన రామాయణం ఆధారంగానే తాను ఈ మాట చెబుతున్నానని తెలిపారు. ఈవిషయం ప్రచారం చేయడానికి దేశ ప్రజలు ఏమాత్రం సంకోచించవద్దని పిలుపునిచ్చారు. రామ జన్మస్థలంపై ఎవరైనా వేరే కథలను ఎలా సృష్టించగలరని ప్రశ్నించారు.

# లాప్రో స్కోపిక్ సర్జరీ విజయవంతం



**పెద్దపల్లి,జూలై08(నినాదం):** పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో విజయవంతంగా లాప్రో స్కోపిక్ సర్జరీ నిర్వహించినందుకు వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటన అభినందించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన 30 సంవత్సరాలా ఒక మహిళ గత కొంత కాలంగా గాల్ బ్లాడర్ నెక్ లో స్టోన్ ఉండడం వలన కరీంనగర్ లో ఒక ప్రైవేట ఆసుపత్రిలో అడ్మిట్ ఇ.ఆర్.సి.పి, స్టెంటింగ్ చేయించుకుంది.ఈమె తీవ్రమైన గాల్ బ్లాడర్ ఇన్ఫెక్షన్ ప్యాంక్రియాస్ ఇన్ఫెక్షన్ తో బాధ పడుతూ,మూడు రోజుల క్రితం డా.కె. శ్రీధర్ ని సంప్రదించగా,వెంటనే స్పందించి అవసరమైన రక్త పరీక్షలు, స్కానింగ్,2డి ఎకో లాంటి పరీక్షలు నిర్వహించి పేషెంట్ ను అడ్మిట్ చేసుకున్నారు.మంగళవారం మహిళకు జిల్లా ఆసుపత్రిలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో లాప్ సర్జన్ డా. శ్రీకాంత్,జనరల్ సర్జరీ డా.సాయి ప్రసాద్, మత్తు వైద్యులు డా.కృష్ణవేణి, డా.స్వాతి విజయవంతంగా లాప్రో స్కోపిక్ సర్జరీ నిర్వహించారు. అదేవిధంగా పెద్దపల్లి పట్టణానికి చెందిన 35 సంవత్సరాలా ఒక మహిళ ఉదయం ఓ.పి లో తీవ్రమైన కడుపు నొప్పితో రాగా వెంటనే స్కానింగ్ చేసే గర్భ సంచి పక్కకు వున్న అండాశయము మెలిక పడి గ్యాంగ్రిన్ గా మారడం జరిగింది.ఇదే మహిళకు కడుపులో ఒక్క లీటర్ వరకు రక్త స్రావము జరిగినది. వెంటనే స్పందించిన వైద్యులు డా.ప్రవంతి, గైనకాలజిస్ట్, డా. సౌరయ్య, మత్తు వైద్యులు మరియు డా.కె.శ్రీధర్, మెడికల్ సూపరింటెండెంట్ సర్జరీ నిర్వహించి దెబ్బపోయిన భాగాన్ని తొలగించడం జరిగింది.ఎమర్జెన్సీ లో స్పందించి ఈ సర్జరీ చేయడం వల్ల ఆ మహిళకు ప్రాణాపాయ ముప్పు తప్పించారు.జిల్లా ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు ప్రజలు ఉపయోగించుకోగలరని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యం

- గ్రామాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తున్నాం..
- గత పాలకులు ఇల్లు, రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదు...
- దళిత కాలనీలను చీకటిమయం చేసిన దౌర్భాగ్యపు పాలన బి.ఆర్.ఎస్ దే..
- 80% పై చిలుకు మందికి కరెంట్ బిల్లులు మాఫీ ఘనత మనదే...
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఫ్రీ ఇసుక అందిస్తున్నాం..
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు





**సుల్తానాబాద్, జూలై 08 (నినాదం న్యూస్):** నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. సుల్తానాబాద్ మండలం కందునూరుపల్లి,నారాయణ పూర్, కొదురుపాక, దేవునిపల్లి, చిన్న కాల్వల గ్రామాల్లో మంగళవారం సిసి రోడ్లు, డ్రైనేజీ లు, హెల్త్ సెంటర్, కమ్యూనిటీ హాల్ భూ కుస్థాపన లు ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేసి ముగ్గులు పోసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలను ఇందిరమ్మ ఇల్లు అందించి వారి కళ్లల్లో ఆనందం చూసేందుకు కృషి చేస్తున్నామని సంవత్సరం న్నర కాలంలోనే ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నామని ప్రతి గ్రామంలో లక్షలాది రూపాయలతో సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా నేడు కందునూరి పల్లి గ్రామంలో 56 లక్షల రూపాయలతో సిసి రోడ్లు డ్రైనేజీ నారాయణపూర్ గ్రామంలో 37 లక్షల 50 వేల సిసి రోడ్ డ్రైనేజీలు 25 ఇందిరమ్మ గృహాల మంజూరు కొదురుపాక గ్రామంలో 55 లక్షల రూపాయలతో హెల్త్ సెంటర్ దేవునిపల్లి గ్రామంలో 25 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు డ్రైనేజీలు కమ్యూనిటీ హాల్ బోర్ వెల్ నిర్మాణాలు చేపట్టామని అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందిస్తున్నామన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 31 కోట్ల రూపాయల బోనస్ ను అందించిన ఘనత దే నని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టినప్పటి నుండి చివరి ఆయకట్ట వరకు రైతులకు నీరందిస్తున్నామని 29 రాష్ట్రాలలో సన్న బియ్యం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. 80% పై చిలుకు మందికి కరెంట్ బిల్లు ఉచితంగా వస్తుందని అన్నారు.ఎంపీడీఓ దివ్యదర్శన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మండల అధ్యక్షులు చిలుక సతీష్,పన్నాల రాములు,కల్లేపల్లి జానీ,దామోదర్ రావు, శ్రీగిరి శ్రీనివాస్,పన్నాల తిరుపతి, మండల రమేష్,సాగర్ రావు, ఏరకొండ తిరుపతి గౌడ్, రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి

**-కళాశాలను సందర్శించిన ప్రత్యేక అధికారి రమణారావు**



**సుల్తానాబాద్, జులై,08 (నినాదం న్యూస్):** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ప్రత్యేక అధికారి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిశీలకుడు రమణారావు స్పష్టం చేశారు.సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన మంగళవారం సందర్శించారు. పెద్దపల్లి జిల్లాలోని వివిధ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లతో సమావేశాన్ని సుల్తానాబాద్ ఇంచార్జి ప్రిన్సిపాల్ జి శ్రీధర్ అధ్యక్ష తన నిర్వహించిన సమావేశం లో మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య పెంచటం, డ్రాప్ అవుట్లను తగ్గించేందుకు, అకడమిక్ మానిటరింగ్ చేయడానికి ఇంటర్మీడియట్ కమిషనర్ కృష్ణఆదిత్య పరిశీలకులను నియమించారన్నారు.కళాశాల మానేసిన విద్యార్థులను గుర్తించి కళాశాలకు హాజరయ్యేలా చొరవ చూపాలన్నారు. అధ్యాపకులు విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠ్యాంశాలను బోధించాలన్నారు. ఆయా కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య, వసతులు తదితర అంశాలను చర్చించి, సమీక్షించి తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్య పెంపు, డ్రాప్ అవుట్స్ తగ్గింపునకు, నాణ్యమైన విద్యను అందించాలని పలు సూచనలు చేశారు. పెద్దపల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారిణి దాసరి కల్పన మాట్లాడుతూ, అడ్మిషన్ల పెంపులో అధ్యాపకులు ప్రిన్సిపాళ్ళ కృషిని అభినందిస్తూ, గడువులోగా మరిన్ని అడ్మిషన్లకు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జీ.శ్రీధర్ , ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ క్వార్టర్లు నిర్మించాలి



**మంచిర్యాల ప్రతినిధి, జులై 8(నినాదం న్యూస్):** శ్రీరాంపూర్ ఏరియాలో ఉన్న క్వార్టర్లు శిథిలావస్థలో ఉన్నాయని, నూతనంగా డబుల్ బెడ్ రూమ్ క్వార్టర్లు నిర్మించాలని టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ ఏరియాలోని స్థానిక ఆర్కే న్యూటెక్ గని నందు డైరెక్టర్ గౌతం పొట్రు ని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, వారికి శ్రీరాంపూర్ ఏరియాలోని సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పలు సమస్యల మీద వినతి పత్రం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ సిలబస్ ను అందుబాటులో తీసుకురావాలని కోరారు. కార్మికులకు రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ద్వారా శుద్ధ జలాన్ని అందజేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్ గారు, కేంద్ర సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య గారు, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్ గారు, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి గారు, మాజీ శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి గడ్డం మైపాల్ రెడ్డి గారు, ఆర్ కె-7 అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ పాదం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు....

## వైఎస్ జయంతి వేడుకల్లో బొల్లి స్వామి



**ధర్మారం జులై 8 (నినాదం న్యూస్):** ఈరోజు గాంధీ భవన్ లో మాజీ ముఖ్యమంత్రి దివంగత్ నేత. క్రి శే, డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సభలో పెద్దపల్లి కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి పాల్గొని నివాళులు అర్పించారు.వైయస్ చేసిన సేవలు కార్యక్రమాలు ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివి నిరంతరం ప్రజల కొరకు ప్రజాభివృద్ధి కొరకు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పేదలు బిసి, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ అభివృద్ధి కి కాలేజీ ఫీజు రియాంబర్స్మెంట్ ఇంటర్ నుండి పై స్థాయి పీజీ పీహెచ్, డి ఇంజనీరింగ్ వైద్య తదితర అన్ని విద్యా విభాగాలు ఎనలేని కృషి చేశాడు ఈ కార్యక్రమం లో సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు. మిద్దల జితేందర్ జాతీయ సేవాదళ్ కార్యదర్శి మల్లేశం, రాష్ట్ర కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ రెడ్డి, వివిధ జిల్లాల అధ్యక్షులు ఇంజపురి కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతులు ధర్నా

**-వారం సంది కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఇవ్వడం లేదని ఆవేదన**
**-పంపిణీ చేయాలని డిమాండ్**



**ఆసిఫాబాద్, జూలై 8 (నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రైతులను యూరియా కష్టాలు వెంటాడుతు న్నాయి. జిల్లాలో యూరియా కొరత లేదని ఒకపక్క వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నా.. మరోపక్క రైతులు యూరియా కోసం రోజు ఎదో ఒకచోట ఆందోళనకు దిగుతున్నారు. తాజాగా మంగళవారం జైనూర్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు రోడ్ ఎక్కి ధర్నా చేపట్టారు. గత వారం రోజు సంది యూరియా కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతూ తమకు యూరియా ఇవ్వడం లేదని. సిబ్బందిని అడుగుతే యూరియా స్టాక్ లేదని చెబుతున్నారని వాపోయారు. సొసైటీ వచ్చిన సబ్సిడీ యూరియా రైతులకు ఇవ్వకుండా వ్యాపారులకు అమ్ముకుంటున్నారని రైతులు ఆరోపించారు. తమను ఈ విధంగా ఇబ్బందులకు గురి చేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి వేంటనే యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

## ఎంపీటీసీ స్థానాల డీలిమిటేషన్..

**-గ్రామపంచాయతీల పరిధి కూడా ఖరారు**
**-ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం**

**ఆసిఫాబాద్, జూలై 8 (నినాదం న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే ఉన్న మండల పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గాల డీ లిమిటేషన్ ప్రక్రియను వెంటనే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ శ్రీ జన ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖ రాశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గతంలో మండలాల సంఖ్య పెంపుదల తో పాటు గ్రామపంచాయతీల విభజన నేపథ్యంలో తాజాగా ఎంపీటీసీ స్థానాల డీలిమిటేషన్ ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని ఆదేశాలు జారీ అయ్యాయి ఈనెల 8వ తేదీన నోటిఫికేషన్ ఇచ్చి 9వ తేదీన అన్ని గ్రామ మండల జిల్లా స్థాయిలో సమాచారం ఉంచాలని ఆదేశాలు ఇచ్చింది 10వ తేదీ లోపు అభ్యంతరాలు స్వీకరించి 12వ తేదీన తుది డీ లిమిటేషన్ ప్రక్రియకు సంబంధించిన ఉత్తర్వులను దారి చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో కొత్తగా ఏర్పడిన మండలాల పరిధిలో గ్రామపంచాయతీలకు, ఎంపీటీసీ స్థానాలకు మండల పరిషత్ ల ఎన్నికల ప్రక్రియ మొదలయ్యే అవకాశం ఉంది.

## రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**హుజూర్ నగర్ జూలై 08 ( నినాదం న్యూస్):** ప్రజా సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చి, పేదవాడి జీవితానికి భరోసా ఇచ్చి,తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని సంతకం చేసిన లిడాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిలి సందర్భంగా నేడు హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,వారి సేవలు కొనియాడిన టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా, పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ ఈ సందర్భంగా ఎండి అజీజ్ పాషా మాట్లాడుతూ రైతుల అభ్యున్నతి, పేదల సంక్షేమం, మహిళా సాధికారత, విద్యార్థుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ చేపట్టిన కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి.

# డ్రంకెన్ డ్రైవ్ పై ఉక్కుపాదం



**కోదాడ, నినాదం న్యూస్ :** రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. రాత్రి వేళల్లో జాతీయ రహదారిపై పెట్రోలింగ్ నిర్వహించడంతోపాటు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటు న్నారు. మండలాల్లో వాహనాల తనిఖీలు నిత్యం చేస్తున్నారు. ఒకవైపు పోలీస్ విధులను నిర్వహిస్తూనే మరోవైపు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ డ్రగ్స్ నిర్మూలనకు అన్ని రకాల చర్యలను పోలీస్ శాఖ తీసుకుంటుంది. ప్రత్యేక తనిఖీల డ్రైవ్ నిర్వహిస్తున్నారు.ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు అద్భుతమని చెప్పక తప్పదు. ఈ క్రమంలోనే డ్రంకెన్ డ్రైవ్ తని ఖీలు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పోలీ సులు ముమ్మరం చేశారు. తాగి వాహనాలను నడిపే వారిని పట్టుకుని జరిమానా విధించడంతో పాటు జైలు శిక్ష అనుభవించేలా చర్యలు తీసుకుంటున్నారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు ఉన్నాయి. ఆయా మండలాల పరిధి లోని గ్రామాలలో తనిఖీలు నిర్వహిస్తూ డ్రంకెన్ డ్రైవ్ టెస్టులుచేస్తున్నారు. పట్టుబడిన వారికి జరిమానా తో పాటు జైలు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లకు ఇటీవల కాలంలో అత్యధిక బ్రీత్ ఎనలైజర్లు పంపిణీ చేశారు. ఈ ఎనలైజర్లు తో తనిఖీలు మరింత ముమ్మరమయ్యాయి. నల్లగొండ జిల్లాలోని 31 మండలాల పోలీస్ స్టేషన్ల పరిధిలో, యాదాద్రి భువనగిరి జిల్లాలోని 17 పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 2023 సంవత్సరంలో 22,875 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. పదిమందికి జైలు శిక్ష కూడా పడింది. 2024లో 12,940 కేసులు నమోదు కాగా 15 మందికి జైలు శిక్ష పడింది. 2025 లో జూన్ 22 వరకు 7500 కేసులు నమోదు కాగా 30 మందికి జైలు శిక్ష పడింది. విస్తృత తనిఖీల నేపథ్యంలో కేసుల నమోదు సంఖ్య తగ్గుతుంది.. బ్రీత్ ఎనలైజర్లతో టెస్టులు నిర్వహించి పాయింట్ల ఆధారంగా జరిమానాలు విధిస్తున్నారు. 200 పాయింట్లు దాటితే జైలు శిక్ష తప్పదు. 50 నుంచి 100 పాయింట్లు వరకు వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తారు. వంద నుంచి 200 పాయింట్లు వస్తే 2000 రూపాయలు జరిమానా విధిస్తారు. 200 దాటితే జైలు శిక్ష సైతం పడుతుంది. అందుకే మద్యం సేవించి వాహనాలు నడపవద్దని పోలీస్ శాఖ సూచిస్తుంది. నిఘా మరింత పెంచారు.డ్రంకెన్ డ్రైవ్ పై ఫోకస్ పెట్టారు. తాగి వాహనాలు నడిపితే ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు ఇతరులు కూడా ప్రమాదాల బారిన పడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఈ నేపథ్యంలో విద్యాసంస్థల్లో కూడా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సెమినార్లు, సమావేశాలు నిర్వహిస్తూ విద్యార్థులను చైతన్య పరుస్తున్నారు. అదేవిధంగా డ్రగ్స్ కు బానిస లు అయితే వచ్చే అనర్థాలను తెలియజేస్తు న్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్నందున మద్యానికి, డ్రగ్స్ కు బానిసలు కావద్దని పేర్కొంటున్నారు.

## ఆషాడ మాసం సందర్బంగా గోరింటాకు సంబరాలు



**హుజూర్ నగర్, నేరేడుచర్ల జూలై 08 ( నినాదం న్యూస్):** ఆషాడ మాసం సందర్భంగా మహిళలందరూ గోరింటాకు వేడుక జరుపుకుంటారని గోరింటాకు అనేది మన సాంప్రదాయానికి సంస్కృతి ప్రతీక అని ఇంపాక్ట్ క్లబ్ వీరవెల్లి శ్రీలత అన్నారు.స్థానిక నేరేడుచర్ల పట్టణంలో ఆషాడ మాసం గోరింటాకు కార్యక్రమం లో పాల్గొన్న సందర్భంగా ఆమె మాట్లాడుతూ....ఏ పండగ అయినా వేడుకైనా శుభకార్యాలలో ముందుగా గోరింటాకు పెట్టుకోవడం మన సంస్కృతి గోరింటాకు అంటే గౌరీ ఇంటి ఆకు గౌరీదేవి చిన్నతనంలో ఆడుకుంటూ రజస్వరాలు అవుతుంది ఆ సందర్భంగా భూమి మీద పడ్డ రక్తపు బిందువు ద్వారా మొలచిన గోరింటాకు మొక్క కాబట్టి ప్రతి శుభకార్యంలో గౌరీ దేవికి ప్రత్యేకత గోరింటాకు.మగువలందరూ ఎంతో ఇష్టంగా పెట్టుకుంటారు అంత విశిష్టత కలిగిన గోరింటాకు ఎన్నో ఔషధ గుణాలు కూడా ఉన్నాయి అలాంటి వేడుకను ఎంతో ఆనందంగా మగువలందరూ ఆషాడమాసం రాగానే గోరింటాకు వేడుక జరుపుకుంటారు.ఇది శుభానికి ఆరోగ్యానికి సంబంధించిన మన భారతీయ సంస్కృతి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీరవెల్లి శ్రీలత,గెల్లి లక్ష్మి,అనురాధ,రాచకొండ స్వాతి,యాద సంతోషి,పోలిశెట్టి ధనలక్ష్మి,గెల్లి అనుష యాదవ్,స్వాతి,గెల్లీ లత,శ్రీలక్ష్మి దేవరశెట్టి చీదర్ల,గోపిక వేడుక జరుపుకున్నారు.

## యువగళం సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

**-టిడిపి నేత మండవ వెంకటేశ్వర్లు గౌడ్**



**హుజూర్ నగర్ జూలై 08 ( నినాదం న్యూస్):** ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని కోరుతూ ఈనెల 17న గురువారం హుజూర్ నగర్ నియోజకవర్గంలో యువ గళం సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు. మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలోని స్థానిక టౌన్ హాల్లో ఎన్టీఆర్ విగ్రహం ముందు యువ గళం సైకిల్ యాత్రకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. గరిడేపల్లి మండలం తాళ్ల మల్కాపురం గ్రామంలో ఉదయం 9.45 నిమిషములకు యాత్ర ప్రారంభమవుతుందని కీతవారిగూడెం , రాయిని గూడెం , గోపాలపురం హుజూర్ నగర్ అడ్డరోడ్డు సెంటర్, పాత బస్టాండ్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు యాత్ర కొనసాగుతుందని అనంతరం ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీఓ అందించి సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందేలా కృషి చేయుటకు కోరడం జరుగుతుందని తెలిపారు. ఈ యువగళం సైకిల్ యాత్రను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు ప్రారంభిస్తారని అతిథులుగా జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొంటున్నట్లు తెలిపారు.

## ధర్మారం కళాశాలలో ఇంటర్ బోర్డు పరిశీలకులు



**ధర్మారం జులై 8 (నినాదం న్యూస్):** స్థానిక మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఈ రోజు ఇంటర్మీడియట్ బోర్డు పరిశీలికులు ఉడిత్యాల రమణారావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మమేకమై, విద్య పట్ల ఆసక్తి పెంచుకోవాలని తద్వారా ఉన్నతమైన స్థితికి చేరుకోవచ్చని సూచించారు. గౌరవ ఇంటర్ బోర్డ్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య ఐఏఎస్ విద్యార్థులలో గల ప్రతిభను వెలికితీయడానికి వారిని రాబోయే ఐఐటీ, జే ఈఈ , ఈ పీ సెట్, క్లాట్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ వంటి ప్రసిద్ధ సంస్థలతో ఒప్పందం చేసుకొని ఈనెల 15వ తేదీ నుండి ఆన్లైన్ తరగతులు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్యార్థులను ఆకర్షించే విధంగా పాఠ్యాంశాలు బోధించాలని అడ్మిషన్ల పెరుగుదలకు కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ . డి. అనంతరామకృష్ణ, అధ్యాపక బృందం, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సేవలు మరువలేనివి



**మంచిర్యాల ప్రతినిధి, జులై 8 (నినాదం న్యూస్):** దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు మరువలేనివని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. మంగళవారం మంచిర్యాల పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో జయంతి సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు సురేఖతో కలిసి ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి వైయస్ రాజశేఖర్ రెడ్డి అనేక సంక్షేమ పథకాల అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు.

## వైఎస్ఆర్ సేవలు మరువలేనివి



**మంచిర్యాల ప్రతి నిధి, జులై 8(నినాదం న్యూస్):** దివంగత మహా నేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖ రరెడ్డి సేవలు మరువ లేనివని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొ న్నారు. మంగళవారం మంచిర్యాల పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో జయంతి సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు సురేఖతో కలిసి ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి వైయస్ రాజశేఖర్ రెడ్డి అనేక సంక్షేమ పథకాల అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. రాజశేఖరరెడ్డి నాకు అత్యంత సన్నిహితులు, ఈరోజు వారు లేక పోవడం చాలా బాధాకరం అన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ



**హుజూర్ నగర్, గరిడేపల్లి, జూలై 08(నినాదం న్యూస్):** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించారు. సోమ వారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పోను గోడు గ్రామంలో జిల్లా ఇంచార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ,జిల్లా అధ్యక్షుడు మండల ఇంచార్జి బచ్చలకూరి ప్రసాద్ సూచనలతో గ్రామ శాఖ అధ్యక్షుడు కుర్రి శివ మాదిగ ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేయటం జరిగింది ఎమ్మార్పీఎస్,ఎమ్ఎస్పీ మండల కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న హాజరై మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ 30 దశాబ్దాల పోరాట ఫలితమే ఉప కులాలకు ఏబిసి వర్గీకరణ ఫలాలు అందినాయని, యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవం అన్నారు.కుల పెద్దలకు మహిళలకు గౌరవ పురస్కార సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లంకపల్లి రమేష్,కిరణ్,రాజేష్ కుల పెద్దలు, యువకులు,విద్యార్థులు, మేధావులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కుల మతాలకు అతీతంగా పీర్ల పండుగ



**హుజూర్ నగర్ జూలై 08(నినాదం న్యూస్):** కుల మతాలకు అతీ తంగా మండల కేంద్రం లోని సర్వారం గ్రామం లో పీర్ల పండుగ వేడుక లను ఘనంగా నిర్వహించారు.మౌలాలి పీర్ల స్వామికి ప్రత్యేక ఫాతి హాలు నిర్వహించి మొ క్కుబడులు చెల్లించారు. గ్రామంలో ప్రతి ఒక్కరు మొహరం పండుగ వేడు కలను ఘనంగా ప్రత్యేక పాతహాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

# సమీకృత కలెక్టరేట్‌లో ప్రతిరోజు ప్రజావాణి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 08 (నినాదం న్యూస్):** ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజల సౌకర్యార్థం ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనం గ్రౌండ్ ఫ్లోర్ లో గల జి- 3లో ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ కంట్రోల్ రూమ్ ను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించడం కాకుండా నూతనంగా ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ లో ప్రతిరోజు వివిధ సమస్యలపై ప్రజలు దరఖాస్తులు అందజేయవచ్చన్నారు. సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దరఖాస్తులు సమర్పించిన వారికి రసీదులు అందజేయడం జరుగుతుందని, సమీకృత కలెక్టరేట్ భవనంలో ప్రతి రోజు గ్రీవెన్స్ సెల్ ఉంటుందని, ఈ గ్రీవెన్స్ సెల్ లో సిబ్బందిని నియమించి ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం గ్రీవెన్స్ సెల్ లో 2 దరఖాస్తులు రాగా వాటి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసి సంబంధిత మండలాలకు పరిష్కారం కొరకు పంపించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గవర్నర్ శ్రీమాన్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్

**- వోడ్నాల శివలింగం**




**పెద్దపల్లి రూరల్ జూలై 08(నినాదం):** పేదరికం మ ధ్య పుట్టినా, పట్టుదలతో విద్యా రంగంలో గొప్ప విజయాన్ని అందుకున్నారు పెద్దపల్లి యువకుడు. పెద్దపల్లి జిల్లాకు చెందిన యువకుడు వోడ్నాల శివలింగం కాకతీయ విశ్వ విద్యాలయం నిర్వహించిన 23వ స్నాతకోత్సవంలో గోల్డ్ మెడల్ గెలుచుకుని అద్వితీయ ఘనత సాధించారు. 2015-2017 బ్యాచ్ ఎంకామ్ (ఫైనాన్షియల్ అకౌంటింగ్ )లో యునివర్సిటీ టాపర్ గా బంగారు పథకంను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ,కాకతీ య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రతా ప్ రెడ్డి సమ క్షంలో స్వయంగా అందజేయడం విశేష ఆకర్షణగా నిలిచింది. యూనివర్సిటీ టాప ర్‌గా నిలిచిన శివను విద్యార్థులు అభినందించారు.



# నాడు అడవిలో.. అక్కగా...

## నేడు రాష్ట్ర.. మంత్రిగా...

అభిమాన ఆడబిడ్డ.. సీతక్క..
ప్రశ్నించే జన గొంతుక
ఉద్యమమైనా... రాజకీయమైనా..
ప్రజా సమస్యలే తన ఎజెండా

## నేడు సీతక్క బర్త్ డే

- (నల్లూరి మాధవ్, నినాదం మంగపేట)

అన్నగారు అంటే తెలుగు ప్రజలకు గుర్తుకు వచ్చేది మహానుభావుడు ఎన్టీఆర్...అట్లానే అక్క అంటే ములుగు ప్రజలకు గుర్తుకు వచ్చేది సీతక్కే ఇందులో ఎలాంటి సందేహం లేదు. నాడు ఉద్యమ సమయంలోనైనా.., నేడు రాజకీయ జీవితంలోనైనా ప్రజా సమస్యల పరిష్కారమే తన ఎజెండా. ములుగు నియోజకవర్గంలో ఎక్కడ సమస్య ఉన్నా, ఎక్కడ ఆపద ఉన్నా ముందుండేది సీతక్కే. వాగులు, వంకలు, వానలు ఇవేమి సీతక్కకు కనపడవు. ఆమెకు కనపడేవి అక్కడ ఉండే బీద, పేద ప్రజల సమస్యలు మాత్రమే. జన నేతగా జనం గుండెల్లో గూడు కట్టుకున్న సీతక్క ములుగు ప్రజలకు ఆడబిడ్డ. నేడు (బుధవారం) రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క) పుట్టినరోజు. ఈ సందర్భంగా నినాదం దినపత్రిక ప్రత్యేక కథనం.

### రేవంత్‌కు తోడబుట్టిన చెల్లిగా..



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తోడబుట్టిన చెల్లిగా సీతక్క ఉంటుంది. రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో ఉన్నా, కాంగ్రెస్ పార్టీలో ఉన్నా రేవంత్ రెడ్డి వెంటే సీతక్క ఉన్నది. ఒక్క కుర్చీ ఉంటే తాను నిల్చుని సీతక్కను కూర్చోబెడతానని, అవకాశం వస్తే సీతక్కే సీయం కావచ్చని రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్ వారిద్దరి మధ్య ఉన్న అన్నచెల్లెల అనుబంధం తెలుపుతుంది.

### అధినాయకత్వం దగ్గర ప్రత్యేక గుర్తింపు...

కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం దగ్గర సీతక్కకు ప్రత్యేక గుర్తింపు ఉంది. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తదితరులు సీతక్కను పలకరిస్తూ ప్రాధానత్య ఇచ్చిన సందర్భాలు సైతం ఉన్నాయి.



### కరోనాకు భయపడలే..

దేశ వ్యాప్తంగా కరోనా దెబ్బకి ప్రజలు, రాజకీయ నాయకులు ఇండ్లలో నుండి బయటకు రావడానికి జంకినా సీతక్క ఏ మాత్రం భయపడ లేదు. ఆపదలో ఉన్న ప్రజం కోసం ప్రాణాలకు తెగించి ప్రజా సేవ కోసం ముందుకు వచ్చింది. దాతల సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా పేద ప్రజలకు బియ్యం, కూరగాయలు పంపిణీ చేస్తూ మీకు నేనున్నా అంటూ సీతక్క అభయమిచ్చింది.

### అభివృద్ధి కోసం నిరంతరం కృషి

నియోజకవర్గ అభివృద్ధి కోసం సీతక్క నిరంతరం కృషి చేస్తుంటుంది. ములుగు జిల్లా ఏర్పాటు, ములుగు జిల్లాలో గిరిజన యూనివర్సిటీ, మల్లంపల్లి ప్రత్యేక మండలం, ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్, ఏటూరునాగారంలో ఫైర్ స్టేషన్, మేడారం జాతరను జాతీయ పండగగా గుర్తించాలని, మంగపేటలో గోదావరి కరకట్ట నిర్మాణం ఇలా పలు విషయాలను సీతక్క ప్రతిపక్ష ఎమ్మెల్యేగా అసెంబ్లీలో పలు మార్లు లేవనెత్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సందర్భం వచ్చిన ప్రతీసారి నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించాలని అసెంబ్లీలో సీతక్క ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తన గళం వినిపించారు.

### తెలుగు రాష్ట్రాలలో అభిమానులు

మంత్రి సీతక్కకు కేవలం ములుగు నియోజకవర్గంలో కాకుండా రెండు తెలుగు రాష్ట్రాలలో పెద్ద ఎత్తున అభిమానులు, అనుచరులు ఉన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలోనూ సీతక్క అంటే ఓ బ్రాండ్. ప్రజలే ఆమె బలం. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే మంత్రి సీతక్క ధ్యేయం.



### రాష్ట్ర మంత్రి హోదాలో..

ప్రస్తుతం రాష్ట్ర మంత్రి హెూదాలో నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా మంత్రి సీతక్క పనిచేస్తున్నారు. మంత్రి సీతక్క చొరవతో మంగపేట గోదావరి కరకట్ట నిర్మాణం, కమలాపురం లోని బిల్ట్ ఫ్యాక్టరీ రీ ఓపెనింగ్, మంగపేటలో బస్టాండ్ తదితరుల విషయాలలో వడివడిగా అడుగులు పడుతున్నాయి. ములుగు నియోజకవర్గ వ్యాప్తంగా సిసి రోడ్లు ఇతర అభివృద్ధి పనులు దూసుకుపోతున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కూడా ములుగు నియోజకవర్గం ప్రత్యేకత సంతరించుకుంది. మంత్రి హెూదాలో సీతక్క చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



**ప్రైవేటు నుండి ప్రభుత్వ పాఠశాలకు 35 మంది విద్యార్థులు**

**లింగాపూర్ ఎంపీపీఎస్ ఆదర్శనీయం**

**తల్లిదండ్రుల సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, జులై 8 (నినాదం న్యూస్) :** అన్ని సౌకర్యాలతో కూడిన ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతోందని, ప్రైవేట్ పాఠశాలల నుండి 35 మంది విద్యార్థులు లింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చేరడం ఇందుకు నిదర్శనమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మానకొండూరు మండలం లింగాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల ల్లో నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి పేరెంట్స్ కచ్చితంగా హాజరు కావాలని అన్నారు. అప్పుడే పిల్లల చదువు తీరును తెలుసుకోవచ్చని, ఉపాధ్యాయులతో మాట్లాడి మరింత మెరుగుపరచవచ్చని అన్నారు. ఐదవ తరగతి లోపు విద్యార్థుల పట్ల అత్యంత శ్రద్ధ అవసరమని, ప్రభుత్వ పాఠశాలలో ఆ దిశగా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. లింగాపూర్ ప్రాథమి కోన్నత పాఠశాలకు వివిధ ప్రైవేటు పాఠశాలల నుండి 35 మంది విద్యార్థు లు ఈ విద్యా సంవత్సరంలో చేరడం గొప్ప విషయం అన్నారు. ఇందుకు కృషి చేసిన ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రు లను అభినందించారు. ఈ గ్రామంలో ఐదేళ్లు నిండిన అంగన్వాడి చిన్నారులు మొత్తం మంది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరడం, ఏడవ తరగతి పూర్తి చేసిన నూరు శాతం విద్యార్థులు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చేరడం పట్ల కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేసే వాట్సాప్ గ్రూపులు, యూట్యూబ్ ఛానల్ ద్వారా తల్లిదండ్రులు ప్రభుత్వ విద్యా విధానాన్ని తెలుసుకోవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు. రెండవ తరగతి విద్యార్థినిని ఒడిలో కూర్చుండబెట్టుకొని న్యూస్ పేపర్ చదివించారు. పలువురు విద్యార్థులు ప్రయోగాత్మకంగా నేర్చుకున్న అంశాలను కలెక్టర్ కు వివరించారు. అనంతరం తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో తీసుకున్న చర్యల పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఎంఈఓ మధుసూదన్, తహసిల్దార్ విజ యేకుమార్, ఎంపీడీవో వరలక్ష్మి, ప్రధానోపాధ్యా యులు శ్రీనివాస్ జియ్యంగార్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలో మౌలిక వసతులు కల్పించాలి

**విద్య హక్కు చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి వినయ్**

**ఆళ్లపల్లి జూలై 8 (నినాదం న్యూస్) :** మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు మౌలికవసతులు కల్పించాలని,ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి. ఫీజు దోపిడీని అరికట్టాలనీ, విద్యాసంస్థల్లో స్టేషనరీ అమ్మకాలపై చర్యలు తీసుకోవాలినీ డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎంఈఓ కొమరం శాంతరావు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆళ్లపల్లి ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి వినయ్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం పున ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న కనిపించడం బాధాకరం అని అన్నారు తక్షణమే పాఠ్యపుస్తకా లు యూనిఫాంలో విద్యార్థులకు అందజేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కొన్నిచోట్ల అరకొర వసతులు మాత్రమే ఉన్నాయని సరిపడ గదులు లేక విద్యార్థుల అవస్థలు పడుతున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు పిలుపునిస్తామని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో ఆకాష్, ప్రభాస్ పాల్గొన్నారు.

NINADAM CINEMA



## బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న సాయిపల్లవి

బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్‌ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఏక్ దిన్. ఈ సినిమాతో స్టార్ నటి సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండగా.. సునీల్ పాండే దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. అయితే ఈ సినిమాను నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.ఈ సినిమాను ఆమిర్‌ఖాన్‌తో పాటు బాలీవుడ్ అగ్ర నిర్మాత మన్సూర్ ఖాన్ నిర్మిస్తున్నాడు. ఆమిర్‌ఖాన్ మన్సూర్ ఖాన్ దాదాపు 17 ఏండ్ల తర్వాత ఈ సినిమాతో మళ్లీ కలుస్తున్నారు. వీరిద్దరి కలయికలో 2008లో వచ్చిన 'జానే తూ... యా జానే నా' చిత్రం సూపర్ హిట్‌ను అందుకుంది.

## కీరవాణికి పితృ వియోగం

**తండ్రి శివశక్తి దత్తా కన్నుమూత**



ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి ఇంట విషాదం చోటుచేసుకుంది. ఆయన తండ్రి కోడూరి శివశక్తి దత్త మణికొండలోని తన నివాసంలో సోమవారం రాత్రి కన్నుమూశారు. గేయ రచయిత, స్క్రీన్ రైటర్‌గా టాలీవుడ్‌లో మంచి గుర్తింపు పొందారు. శివశక్తి దత్త అసలు పేరు కోడూరి సుబ్బారావు, అక్టోబర్ 8 1932లో కొవ్వూరులో జన్మించారు. టాలీవుడ్ టాప్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళికి శివశక్తి దత్త పెదనాన్న అవుతారు. కళలపై ఆసక్తి ఉన్న ఆయన.. ఇంటి నుంచి వెళ్లిపోయి ముంబయిలోని ఓ ఆర్ట్స్ కాలేజీలో చేరారు. రెండేళ్ల తర్వాత కొవ్వూరుకు తిరిగొచ్చారు. కమలేశ్ అనే కలం పేరుతో చిత్రకారుడిగా పనిచేశారు. ఆ తర్వాత సంగీతంపై ఇష్టంతో గిటార్, సితార్, హార్మోనియం నేర్చుకున్నారు. నాగార్జున నటించిన జానికి రాముడు చిత్రానికి పనిచేశారు. నల్లా నల్లాని కళ్ల' పాట నుంచి ఛత్రపతి మన్నేల తింటివిరా, రాజన్న అమ్మా అవని గతేడాది వచ్చిన హనుమాన్ థీమ్ సాంగ్ వరకూ ఎన్నో హిట్ పాటలకు సాహిత్యం అందించారు. బాహుబలి 1 మమతల తల్లి, ధీవర, బాహుబలి 2 సాహోరే బాహుబలి, ఎన్టీఆర్: కథానాయకుడు కథానాయక, ఆర్ఆర్ఆర్ రామం రాఘవమ్, హనుమాన్ అంజనాద్రి థీమ్, పాటలను ఆయనే రాశారు. శివశక్తి దత్తాకు ముగ్గురు సంతానం. కీరవాణి, కల్యాణి మాలిక్, శివశ్రీ కంచి. ఆయనకు ఒక అన్న, అక్క, నలుగురు తమ్ముళ్లు ఉన్నారు. సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్ ఆయన తమ్ముడు. శివశక్తి దత్త మరణంతో చిత్ర పరిశ్రమ తీవ్ర దిగ్భాంతికి లోనైంది. చిరంజీవి సహా సినీ ప్రముఖులు ఆయనకు సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు. ఆయన అంత్యక్రియలు మంగళవారం మధ్యాహ్నం మహా ప్రస్తానంలో నిర్వహించారు.

## రాజమౌళి.. మహేశ్‌బాబు సినిమాపై కనిపించని ప్రచారం

రాజమౌళితో సినిమా చేస్తున్న హీరోలు మధ్యలో మరో ప్రాజెక్ట్ చేయకూడదు. ఇది జక్కన్న మొదటి రూల్. బాహుబలి సమయంలో ప్రభాస్, ఆర్ఆర్ఆర్ సినిమా చేస్తున్నప్పుడు ఎన్టీఆర్, రామ్ చరణ్ మరో సినిమా చేయలేదు. కాకపోతే గెస్ట్ రోల్ అని చెప్పి జక్కన్న దగ్గర స్పెషల్ పర్మిషన్ తీసుకొని ఆచార్య చేశాడు చరణ్. ఇప్పుడు ఎస్ఎస్ఎంబి29 కోసం మహేశ్ బాబు బల్క్ డేట్స్ ఇచ్చేశాడు. ఈ సినిమా తప్పితే మరో సినిమా చేయడం లేదు. అంతే కాకుండా ఈ సినిమాకు సంబంధించి బయట ఒక్క మాట కూడా మాట్లాడడం లేదు మహేశ్ బాబు. కానీ మిగతా స్టార్స్ మాత్రం రాజమౌళి రూల్స్ బ్రేక్ చేస్తున్నట్టే కనిపిస్తోంది. మహేశ్‌బాబు తప్ప ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ సమయం వచ్చినప్పుడల్లా మూవీ మాట్లాడుతునే ఉన్నారు. తాజాగా ప్రియాంక చోప్రా మహేశ్‌బాబు సినిమా గురించి ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. 'ప్రస్తుతం హాలీవుడ్ సినిమాలతో తీరిక లేకుండా గడుపుతున్నా. కానీ ఇండియాను, హిందీ సినిమాలను చాలా మిస్ అవుతున్నాను. అప్పుడప్పుడు నా సొంత ఇంటికి దూరమయ్యాననే భావన కలుగుతుంటుంది. కానీ ఇప్పుడు ఓ ఇండియన్ ప్రాజెక్ట్ చేస్తున్నాను. ఆ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను' అంటూ చెప్పుకొచ్చారు. గతంలో పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా పలు సందర్భాల్లో ఎస్ఎస్ఎంబీ 29 గురించి మాట్లాడారు. రాజమౌళి సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. దాని గురించి ఇప్పుడేం మాట్లాడలేనని అన్నారు. కానీ తాను ఈ సినిమాలో ఏడాది క్రితమే భాగమయ్యాను. అప్పటినుంచి ఈ ప్రాజెక్ట్ కోసం వర్క్ చేస్తున్నానని తెలిపారు. కానీ మహేశ్ బాబు మాత్రం జక్కన్న గీసిన గీత దాటడం లేదు. ఎస్ఎస్ఎంబీ 29 గురించి బాబు మాట్లాడిన సందర్భాలు లేవు. లుక్ విషయంలోను లీక్ కాకుండా చాలా జాగ్రత్తగా వ్యవహరించాడు. విదేశాల్లో ట్రైనింగ్‌కు వెళ్లినా కూడా ఎలాంటి లీకేజీ బయటికి రానివ్వలేదు. పూజా కార్యక్ర మాలు జరుపుకున్నా, షూటింగ్ మొదలైనా కూడా ఎక్కడా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఈ ప్రాజెక్ట్ గురించి ఏం చెప్పిన రాజమౌళినే చెప్పాలి అన్నట్టుగా.. ఫుల్ స్ట్రిక్ట్‌గా ఉంటున్నాడు మహేష్. కానీ ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమా షూటింగ్ మొదలైనప్పటి నుంచి.. ఏదో ఓ రకంగా ఇండైరెక్ట్‌గా పోస్ట్‌లు పెడుతునే ఉన్నారు, మాట్లాడుతునే ఉన్నారు. దానికి తోడు లీకేజీలు వదలడం లేదు. ఇప్పటి వరకు రాజమౌళి ఈ ప్రాజెక్ట్ గురించి చెప్పింది ఏమైనా ఉందా అంటే? ఆ మధ్య సింహాన్ని బోనులో బంధించానని, మహే ష్‌బాబు పాస్‌పోర్ట్ లాక్కున్నాను అంటూ పోస్ట్‌లు చేశాడు.



## గుమ్మడి నటనకు ఎవరైనా ఫిదా కావాల్సిందే

**నేడు జయంతి సందర్భంగా సంస్మరణ**



చిన్న వయసులోనే బరువైన పాత్రలు పోషించారు. పాజిటివ్, నెగిటివ్ క్యారెక్టర్ ఏదైనా అందులో జీవించాల్సిందే. లీడ్ రోల్ అయినా అతిథి పాత్రైనా.. ఆ సినిమాపై తనదైన ముద్ర వేయాల్సిందే. అతను ఎవరో కాదు గుమ్మడి వెంకటేశ్వర్ రావు. ఏ పాత్ర అయినా అలవోకగా చేసే గుమ్మడి నటన అందరికీ గుర్తుండిపోయింది. ఇవాళ గుమ్మడి జయంతి సందర్భంగా ఆయనను ఓసారి గుర్తు చేసుకుందాం.గుమ్మడి వెంకటేశ్వరరావు 1927 జులై 9న గుంటూరు జిల్లా తెనాలి తాలూకా రావికంపాడు గ్రామంలో ఓ సాధారణ రైతు కుటుంబంలో జన్మించారు. గుమ్మడి వెంకటేశ్వరరావుకు బాల్యం నుంచీ ఏదో ఒక వైవిధ్యం ప్రదర్శించాలనే తపన ఉండేది.యన్టీఆర్ తమ ఎన్.ఏ.టి. సంస్థ నిర్మించిన చిత్రాలలో మంచి పాత్రలు ఇచ్చి ప్రోత్సహించారు. అలా రామారావు సొంత చిత్రాలు పిచ్చి పుల్లయ్య, తోడుదొంగలు, జయసింహ లో గుమ్మడి కీలక పాత్రలు పోషించారు. ఆ తరువాత గుమ్మడి మరి వెనుదిరిగి చూసుకోలేదు. 'తోడుదొంగలు'లో గుమ్మడి వయసు మీరిన పాత్ర ధరించడం చూసిన పి.పుల్లయ్య తన 'అర్ధాంగి' చిత్రంలో ఏయన్నార్, జగ్గయ్యకు తండ్రిగా నటించే పాత్రను ఇచ్చారు. తన కన్నా వయసులో పెద్దవారయిన నటులకు తండ్రిగా నటించడంతో అప్పటి నుంచీ గుమ్మడికి అధికంగా తండ్రి పాత్రలే పలకరించసాగాయి. ఒకే రకం పాత్రలు ధరించినా, వాటిలో తనదైన బాణీ ప్రదర్శించడానికి గుమ్మడి ప్రయత్నించేవారు. అనేక విలక్షణమైన పాత్రల్లో సలక్షణంగా నటించిన గుమ్మడికి 'మహామంత్రి తిమ్మరుసు' చిత్రం ఎనలేని పేరు సంపాదించి పెట్టింది. ఈ చిత్రం ద్వారా ఆయనకు రాష్ట్రపతి బహుమతి కూడా లభించింది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆయనను 'కళాప్రపూర్ణ' గౌరవ డాక్టరేట్ తో సత్కరించింది. రాష్ట్రప్రభుత్వం 'రఘుపతి వెంకయ్య అవార్డు'తో గౌరవించింది. సాత్వికాభినయంలో తనకు తానే సాటి అనిపించుకున్న గుమ్మడి పేరు తలచుకోగానే ఆయన ధరించిన అనేక వైవిధ్యమైన పాత్రలు మన కళ్ళ ముందు కదలాడుతూ ఉంటాయి. గుమ్మడి తన చివరి రోజుల్లో చిత్రసీమలో తన అనుభవాలను తీపి జ్ఞాపకాలు- చేదు గుర్తులు' పేరుతో రాసుకున్నారు. 2010 జనవరి 26న గుమ్మడి తుదిశ్వాస విడిచారు. తెలుగు చిత్రసీమ చూసిన మహానటుల్లో గుమ్మడి పేరు శాశ్వతంగా నిలచిపోతుంది. నవతరం ప్రేక్షకులు సైతం గుమ్మడి మెథడ్ యాక్టింగ్ చూసి ముగ్ధులవుతున్నారు.



## నటి విద్యాబాలన్ ఆరోగ్య సీక్రెట్

**డైట్ ప్లాన్ అనుసరించి బరువు తగ్గా..**

ప్రతి ఒక్క హీరోయిన్ శరీర ఆకృతి విషయంలో చాలా అంటే చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. అందంగా కనిపించడం కోసం జిమ్‌లో గంటల తరబడి వర్కౌంట్‌లు చేస్తారు. అయితే బరువు తగ్గాలంటే జిమ్, వ్యాయామం, కఠినమైన డైట్‌లు తప్పనిసరి అన్న భావనకు బాలీవుడ్ నటి విద్యా బాలన్ ఓ కొత్త కోణాన్ని చూపించారు. 46 ఏళ్ల విద్యా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశ మవుతున్నాయి. కెరీర్ ఆరంభం నుంచి తన శరీర తీరుపై విమర్శలు ఎదుర్కొన్న విద్యా, ఎన్నో డైట్‌లు, జిమ్ సెషన్లు ట్రై చేసినా అవి తాత్కాలిక ఫలితాలే ఇచ్చాయని గుర్తుచేశారు. కానీ ఆమె అసలు మార్పు మాత్రం జిమ్ మానేశాకే వచ్చిందని వెల్లడించారు. 'నాకు బరువు పెరగడానికి అసలు కారణం కొవ్వు కాదు. అది ఇన్‌ఫ్లమేషన్ (శరీరంలోని వాపు) అని చెన్నైకి చెందిన 'అముర' అనే న్యూట్రిషన్ గ్రూప్ చెప్పారు. ఆ సంస్థ సూచించిన విశిష్టమైన డైట్ ప్లాన్ అనుసరించడంతో, బరువు క్రమంగా తగ్గిపోయింది. అంతేకాదు, ఈ డైట్‌తోపాటు నన్ను ఏడాది పాటు వ్యాయామం చేయొద్దని సూచించారు. నేను వర్కౌట్ చేయకుండా, జిమ్‌కి కూడా వెళ్లకుండా బరువు తగ్గాను. ఇప్పుడు ఎవరైనా నన్ను చూస్తే.. ఎంత స్లిమ్ అయిపోయావ్ అంటున్నారు. నేను పాటించిన డైట్ విధానం అందరికీ సరిపోదు. ఒక్కొక్కరి శరీరం ఒక్కోలా ఉంటుంది. అందుకే శరీర అవసరాలు గౌరవించాలి' అంటూ తన అనుభవాన్ని పంచుకుంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741